WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, మార్చి 24, 2024 | సంపుటి - 20 | సంచిక 193 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.




చదువు మానేసి

## గంజాయి వ్యాపారం

ముఠాగా ఏర్పడ్డ ఐదుగురు యువకులు

జగిత్యాల ఘటనలో వివరాలు వెల్లడించిన ఎస్పీ

వివరాలు 2లో..

మహబూబ్ నగర్ కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న భూత్పూర్ మండలంలో క్రషర్ మిషన్ల యాజమాన్యాలు ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీలను చెల్లించకుండా జోరుగా జీరో దందా సాగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నరనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. అటు క్వారీల తవ్వకాల్లో సైతం అక్రమాలకు పాల్పడుతూనే కంకర తరలింపుల్లో కూడా భారీ ఆక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఏళ్లుగా కంకర తరలింపుల్లో ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీని చెల్లించకుండా కోట్లల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టినట్లు అధికారుల తనిఖీల్లో బయటపడినట్లు సమాచారం.

02

## కంకర వ్యాపారం వంకర వ్యవహారం

### భూత్పూర్ లో జీరో దందా,కోట్ల రాయల్టీ గోవింద

### నకిలీ డీసీలపై నిత్యం కంకర అక్రమ తరలింపు

### ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి.

ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి23( నినాదం న్యూస్):

భూత్పూర్ మండలంలో మూడు క్రషర్లకు అనుమతులు ఉండగా, పోల్కంపల్లికి చెందిన మరో వ్యాపారి అమిస్తాపూర్ వద్ద కంకర స్టాప్పాయింట్‌ను ఏర్పాటు చేసి ఇక్కడి నుంచి కంకర ను తరలిస్తున్నారు. కాగా ఈ క్రషర్ మిషన్ల వద్ద నుంచి టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా కంకరను తరలిస్తూ ఉంటారు. ఇదిలా ఉండగా ఒక్కో క్రషర్ మిషన్ వద్ద రోజుకూ రూ. 10 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు విలువ చేసే కంకర మెటిరియల్ తరలిస్తూ ఉంటారని, వాటిలో రోజుకు రూ.10వేల నుంచి రూ. 20వేల వరకు మాత్రమే రాయల్టీ చెల్లించినట్లు చూపి మిగితా సొమ్ముకు రాయల్టీ చెల్లించకుండా జీరో దందా సాగిస్తున్నరని ప్రధాన ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## కవితకు మరో మూడ్రోజుల

# కస్టడీ పొడిగింపు

కస్టడీ ముగియడంతో కోర్టులో హాజరుపర్చిన ఇడి

## విచారణకు సహకరించలేదు..

- రౌస్ అవెన్యూ కోర్టుకు వివరించిన ఇడి
- మరో ఐదు రోజుల కస్టడీ కోరగా మూడ్రోజులకు అనుమతి
- ఆమె ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుంటున్నామన్న అధికారులు
- రక్తపోటు పెరిగిందని కోర్టుకు వివరించిన కవిత లాయర్లు

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కస్టడీని కోర్టు మరో మూడ్రోజులు పొడడగించింది. అలాగే ఆమెకు మెడికల్ చెకప్ చేయిస్తున్నామని ఇడి కోర్టుకు వివరించింది. కస్టడీ ముగియడంతో శనివారం కోర్టులో కవితను మాజరు పర్చిన ఇడి, మరో ఐదు రోజుల కస్టడీ కోరింది. అయితే కోర్టు కేవలం మూడ్రోజులు మాత్రమే అనుమతించింది.



న్యూఢిల్లీ,మార్చి23 (నినాదం న్యూస్):

అంతకుముందు తమ విచారణకు కవిత సహకరించడం లేదని ఈడీ ఆరోపించింది. సమీర్ మహేంద్రతో కలిపి కవితను ప్రశ్నించాలని తెలిపింది. లిక్కర్ స్కామ్ లో రూ.కోట్లలో కిక్ బ్యాక్‌లు అందాయని ఈడీ పేర్కొంది. సౌత్‌గ్రూప్‌కు రూ.100కోట్లు చేరాయని ఆరోపించింది. కవిత ఫోన్ డేటాను తొలిగించినట్లు తమ దర్యాప్తులో తేలిందని ఈడీ కోర్టుకు తెలియజేసింది. అలాగే ఆమె కుటుంబ సభ్యుల వివరాలను ఇవ్వడం లేదని ఈడీ తరఫు లాయర్ ఆరోపించారు. కవిత మేనల్లుడి వ్యాపారానికి సంబంధించిన వివరాలు అడినట్లు ఈడీ తెలిపింది. ప్రస్తుతం కవిత మేనల్లుడి ఇంట్లో సోదాలు జరుగుతున్నాయని ఈడీ పేర్కొంది. కవితను ఆమె మొబైల్ ఫోన్‌కు సంబంధించిన ఫోరెన్సిక్ సైన్స్ నివేదికతో విచారిస్తున్నామని ఈడీ తరఫు లాయర్ తెలియజేశారు. సోదాల్లో మేనల్లుడి ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.








## జగిత్యాల ఎస్ఐ అండ..

# ఆర్మూర్‌లో అల్లుడి దందా..

### అనుమతి లేకుండానే భారీ బిల్డింగ్

### నోటీసులు జారీ చేస్తామన్న కమిషనర్

ఆర్మూర్, మార్చి 23 (నినాదం న్యూస్):

జగిత్యాల జిల్లా కు చెందిన ఎస్ఐ జక్క రవీందర్ శెట్టి అండ దండలతో ఆర్మూరులో ఆయన అల్లుడు ఓ ఐదంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నారు. ఇది ఏమని ప్రశ్నించినందుకు విలేకరులపై సదరు మామా అల్లుళ్లు దౌర్జన్యం చేస్తున్నారు. అక్రమ నిర్మాణ వ్యవహారంపై మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే నోటీసులు జారీ చేస్తామన్నారు. సెట్ బ్యాక్ వదలకుండా నిర్మాణం చేస్తున్నారని, జి ప్లస్ త్రీ కి మాత్రమే అనుమతి ఉందని జి ప్లస్ ఫైవ్ ఎలా కడుతున్నారంటూ వారు ఆరాతీస్తున్నారు. పెర్కిట్ లోని ఎమ్మార్ గార్డెన్ వెనుక నిర్మిస్తున్న పూర్తి అనుమతులు లేని భవనాన్ని మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు.

02

## ల.. కొడకల్లారా.. చంపుతా.. నరుకుతా..



(నినాదం ప్రత్యేక ప్రతినిధి):

ఏం విలేకరులురా మీరు.. మాకు పుట్టినరారా.. ఏం రాస్తార్రా మీరు.. బిడ్డా.. లం-- కొడుకుల్లారా.. కాల్చిపడేస్తా.. మీ ఊరి సెంటర్‌కి వచ్చి నడిబజార్లో చంపేస్తా.. ఏమనుకుంటున్నార్రా నన్ను.. మా అల్లుడినే బెదిరిస్తార్రా.. ఔ.. బిల్డింగు కడుతం ఏంది.. మా ఇష్టం.. బిడ్డా.. మీరు విలేకరులైతే మాకేంది.. నడి బజార్లో బట్టలిప్పి కొడతం సాలే, బామ్మర్దీ.. నీ యమ్-- .. నేను ఎస్సైని రా.. అంటూ ఓసిసిఎస్ ఎస్ఐ విలేకరులపై రెచ్చిపోయారు.

### విలేకరులపై పక్క జిల్లా ఎస్సై బండబూతులు

- అక్రమ నిర్మాణంపై ప్రశ్నించినందుకు కలంపై దౌర్జన్యం
- ఆర్మూరు పోలీసులపై కూడా దుర్భాషలు
- రెండు రోజులుగా తీవ్ర బెదిరింపులు

## ఆధార్ అడ్రస్ మారితే
# అన్నింట్లోనూ మార్పు

**న్యూఢిల్లీ, నినాదం న్యూస్ :**
ఆధార్‌లో చిరునామాను మారిస్తే అన్ని పత్రాల్లోనూ ఆటోమేటిక్‌గా మారిపోయే వెసులుబాటును కేంద్రం అందుబాటులోకి తీసుకువచ్చే ఆలోచనలో ఉంది. ఇందుకు అనుగుణంగా డిజిలాకర్‌లో మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. ఇది అందుబాటులోకి వస్తే ఒక్క ఆధార్‌లో మార్చుకుంటే సరిపోతుందని చెబుతున్నారు. మారిన చిరునామాను ఆధార్‌లో అప్‌డేట్ చేస్తే సరిపోతుంది. దీంతో పాన్‌కార్డు, ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్, బీమా పత్రాలు, ధ్రువీకరణ పత్రాలు వంటి అన్ని పత్రాల్లోనూ చిరునామా దానంతట అదే మారేలా డిజిలాకర్‌ను సులభతరం చేసేందుకు యుఐడిఎఐ యత్నిస్తోంది. ఆయా ప్రభుత్వ విభాగాల సహకారంతో దీన్ని సాకారం చేయనుంది. ఆధార్ కార్డులో చిరునామా మారితే డిజిలాకర్‌లో స్టోర్ అయిన డ్రైవింగ్ లైసెన్స్‌లోనూ చిరునామా మారేలా ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖతో చర్చలు ఆరంభించింది. ఆదాయ పన్ను శాఖ సహకారంతో పాన్ కార్డులోనూ ఇలాంటి మార్పులకు వీలు కల్పించటంపై దృష్టి సారించింది. ప్రస్తుతం ఆధార్‌కార్డులో చిరునామా మారితే మిగతా పత్రాల్లో వివరాలను విడివిడిగా అప్‌డేట్ చేసుకోవాల్సి వస్తోంది. ఉదాహరణకు` డ్రైవింగ్ లైసెన్స్‌లో చిరునామాను మార్చుకోవాలంటే కేంద్రీకఅత పోర్టల్‌లో విడిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తును నింపి, రవాణా శాఖ కార్యాలయ అధికారులకు సమర్పించాల్సి వుంటుంది. అయితే ఈ కొత్త విధానం అందుబాటులోకి వస్తే ఇటువంటి ఇబ్బందులు వుండవని యుఐడిఎఐ వెల్లడిస్తోంది. దీంతో అన్ని పత్రాల్లోనూ మార్చేందుకు వేర్వేరు కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది.

## స్థాయిని దిగజార్చుకుంటున్న రేవంత్

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ సీనియర్ నేత వీ హనుమంతరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి తనకు అపాయింట్‌మెంట్ ఇవ్వట్లేదని వీహెచ్ ఆరోపించారు. రేవంత్ కొంత మంది నాయకుల వద్దకు వెళ్లి.. తన స్థాయిని దిగజార్చుకుంటున్నారని పేర్కొన్నారు. రేవంత్‌తో చాలా విషయాలు మాట్లాడాలి. అపాయింట్‌మెంట్ అడిగితే ఇవ్వడం లేదు. తక్కువ టైమ్‌లో సీఎం అయింది రేవంత్ రెడ్డి ఒక్కరే. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించింది కూడా ఆయనే అని స్పష్టం చేశారు. కానీ తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలను చూసి కాంగ్రెస్ కార్యకర్తలు బాధపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ క్యాడర్‌కు న్యాయం చేయకుండా.. పార్టీలు మారి వస్తున్నవారికి రేవంత్ ప్రాధాన్యత ఇస్తున్నారు. రేవంత్ రెడ్డి ఒక్క సైడ్ వినకుండా రెండు సైడ్స్ వినాలని కోరుతున్నా. పార్టీ కార్యకర్తలలకు అన్యాయనీ చేయకండి. తాను రేవంత్ రెడ్డికి వ్యతిరేకం కాదు ఎవ్వరికి అన్యాయం జరగొద్దనేది తన ఆవేదన అని వీ హనుమంతరావు స్పష్టం చేశారు.

## చదువు మానేసి గంజాయి వ్యాపారం

జగిత్యాల: చదువు మానేసి గంజాయి వ్యాపారం చేసేందుకు ముఠాగా ఏర్పడ్డ ఐదుగురు యువకులు వ్యవహారంపై జగిత్యాల ఘటనలో వివరాలు వెల్లడిరచారు. జగిత్యాలలో తీవ్ర కలకలం సృష్టించిన డ్రగ్స్ కేసులో తాజాగా మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 10వ తరగతి విద్యార్థినులు గంజాయికి బానిసవ్వడం చూసి నివ్వెరపోయిన పోలీసులు.. వెంటనే విచారణ చేపట్టి, నిందితులను పట్టుకున్నారు. ఐదుగురు సభ్యులతో కూడిన ముఠాని అరెస్టు చేశారు. వీళ్లందరు చదువు మానేసి.. గంజాయి విక్రయిస్తున్నారని తెలిసింది. విశాఖపట్నం నుంచి గంజాయి తీసుకొచ్చి.. జగిత్యాలలో చిన్న ప్యాకెట్స్ రూపంలో అమ్ముతున్నట్టు వెల్లడైంది. ఈ విషయాలను ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ మీడియాకు వెల్లడిరచారు. జగిత్యాలలో ఈ గంజాయి ముఠాని అరెస్టు చేశామని తెలిపారు. ఇదిలావుండగా.. ఓ విద్యార్థిని తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో జగిత్యాలలో డ్రగ్స్ బాగోతం బయటపడిరది. తన కూతురి ప్రవర్తనలో తేడా రావడంతో.. గంజాయికి బానిసైందన్న విషయం తెలుసుకొని, ఆయన పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టగా.. షాకింగ్ నిజాలు వెలుగులోకి వచ్చాయి. మొత్తం 10 మంది విద్యార్థినులు గంజాయికి బానిసైనట్లు తేలింది. దీని వెనుక ఓ సెక్స్ రాకెట్ ముఠా ఉందని.. ఆ బాలికల్ని రేవ్ పార్టీలకు కూడా పంపేవారని తెలిసింది. ఈ నేపథ్యంలోనే.. మరింత లోతుగా దర్యాప్తు చేపట్టి, ఎట్టకేలకు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

# పొన్నంను బర్తరఫ్ చేయాలి

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌషిక్ రెడ్డి డిమాండ్

హుజూరాబాద్:
మంత్రి పొన్నం ప్రభాకర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఫైరయ్యారు. సమస్యలపై ప్రజలు ఫోన్ చేస్తే కూడా ఇష్టానుసారం మాట్లాడుతున్నాడని.. ఆరు గ్యారెంటీలకు తోడుగా ఆయన బూతులను ఏడో గ్యారెంటీగా ఇస్తున్నాడని కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ పిచ్చి పిచ్చిగా వ్యవహరిస్తున్నారని.. ఆయనను అవేశం స్టార్ గా మారరని ఎద్దేవా చేశారు. కల్యాణలక్ష్మి చెక్కులు తనతో పంపిణీ చేయవద్దని పొన్నం ఎమ్మార్వోలతో మాట్లాడిన ఆడియోలు బయటకు వచ్చాయని.. అలాంటి మాటలు సిగ్గు చేటని విమర్శించారు. ఆర్డీవోపై చర్యలు తీసుకుంటే మంత్రి పొన్నంపై కూడా చర్యలు తీసుకుని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్డీవో, ఎమ్మార్వోలకు తన నుండి ఒక్క ఫోన్ కాల్ వచ్చినట్లు ఉన్నా.. తాను ఎలాంటి ఛాలెంజ్ కైనా సిద్ధమని కౌశిక్ సవాల్ విసిరారు. ఈ ఆవేశం స్టార్ కు మంత్రి పదవి కుక్కకి బొక్క దొరికినట్టుగా ఉందన్నారు. దానం నాగేందర్ పార్టీ మారడంపై స్పీకర్ ఫిర్యాదు చేశామని.. అయినా, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా దానం నాగేందర్ ని ప్రకటించారని అన్నారు. ఇప్పటికైనా దానం నాగేందర్ పై చర్యలు తీసుకోవాలని స్పీకర్ ను కోరుతున్నట్లు పాడి కౌశిక్ రెడ్డి చెప్పారు.

## కవితకు మరో మూడ్రోజుల
# కస్టడీ పొడిగింపు
## విచారణకు సహకరించలేదని..



**మొదటిపేజీ తరువాయి**

అంతకుముందు మీడియాతో మాట్లాడిన కవిత ఈ కేసుల రాజకీయ కోణంలో కుట్ర కేసుగా అభివర్ణించారు. ప్రస్తుతం కవిత ఈడీ విచారణను ఎదుర్కుంటున్నారు. అయితే విచారణ సమయంలో కవిత తీవ్రమైన రక్తపోటును ఎదుర్కుం టున్నారు. ఈ క్రమంలో ఆరోగ్య పరిస్థితికి సంబంధించి పీఎంఎల్ఏ కోర్టులో కవిత పిటిషన్ దాఖలు చేశారు. మందులు వాడుతున్నప్పటికీ రక్తపోటు నియంత్రణలోకి రావడం లేదని, ఈడీ అధికారులు వైద్య పరీక్షలు నివేదికలు అందించడం లేదని పిటిషన్‌లో తెలిపారు. వైద్య పరీక్షలు నివేదికలిచ్చేలా ఈడీకి ఆదేశాలు ఇవ్వాలని న్యాయస్థానంలో కవిత పిటిషన్ దాఖలు చేశారు. మెడికల్ రికార్డ్స్ రిపోర్ట్స్ అందించాలంటూ ఎమ్మెల్సీ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఢల్లీలిక్కర్ స్కామ్‌కు సంబంధించి ఈనెల 15 నుంచి కవిత ఈడీ కస్టడీలో ఉన్నారు. కస్టడీలో తనకు నిర్వహించిన మెడికల్ రిపోర్ట్స్ అందించాలని పిటిషన్‌లో కోరారు. అరెస్ట్ అయిన 15వ తేదీ నుంచి హైపర్ టెన్షన్‌తో కవిత ఇబ్బంది పడుతున్నారు. 15న న్యాయమూర్తి ముందు హాజరుపరిచిన సమయంలోనే హైపర్ టెన్షన్ విషయాన్ని తన న్యాయవాదికి కవిత చెప్పారు. ఆ విషయాన్ని కవిత తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లడంతో కవిత తరపు న్యాయవాదు లకు మెడికో లీగల్ రిపోర్ట్ అందించాలని ఈడీని న్యాయమూర్తి ఆదేశించారు. అయితే కోర్టు ఆదేశించిన తర్వాత కూడా కేవలం 15 ,16వ తేదీల మెడికల్ రిపోర్ట్ మాత్రమే అందించారని కవిత పిటిషన్‌లో వెల్లడిరచారు. తన తరపు న్యాయవాదులు కోరినప్పటికీ కస్టడీలోకి తీసుకున్నప్పటి నుంచి మెడికో లీగల్ రిపోర్టులు అందించలేదని తెలిపారు. 15, 16వ తేదీల్లో అందించిన మెడికల్ రిపోర్ట్స్‌లో రక్తపోటు 186/103 గా ఉందని, రక్తపోటు నియంత్రణ కోసం చిన్నపాటి ఇంజక్షన్ ఇచ్చినప్పటికిని రక్తపోటు 146/96 గా ఉందని ఎమ్మెల్సీ పిటిషన్‌లో పేర్కొన్నారు. హైపర్ టెన్షన్ తగ్గించేందుకు మెడిటేషన్ చేస్తున్నప్పటికీ తగిన ఫలితాలు కనిపించడం లేదని తెలిపారు.

కస్టడీలో హైపర్ టెన్షన్ నియంత్రణలోకి రావడం లేదని.. 15వ తేదీ నుంచి అన్ని వైద్య పరీక్ష నివేదికను అందించాలని కవిత తన పిటిషన్ కోరారు. మరోవైపు ఢల్లీలిక్కర్ స్కామ్‌లో కవిత ఈడీ కస్టడీ విచారణ శనివారంతో ముగియనుండగా ఇడి కస్టడీని కోర్టు మరో మూడ్రోజులు పెంచింది. ఢల్లీలిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఈడీ కస్టడీ మరో మూడ్రోజులు పొడిగించడం జరిగింది. అరెస్ట్ తర్వాత ఏడు రోజులపాటు ఈడీ కస్టడీకి తీసుకున్న సంగతి తెలిసిందే. కస్టడీ ముగియడంతో ఢల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో కవితను ఈడీ అధికారులు హాజరు పరిచారు. విచారించాల్సింది ఇంకా చాలా ఉందని.. ఈ కస్టడీలో కవిత నుంచి ఎలాంటి సమాచారం రాలేదని కోర్టుకు తెలపడంతో మూడ్రోజులపాటు కస్టడీకి న్యాయస్థానం ఒప్పుకుంది. కాగా.. ఐదు రోజుల కస్టడీ కావాలని కోరగా కోర్టు మాత్రం మూడ్రోజులకే అనుమతిచ్చింది. ఇదే కేసులో ఢల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను కూడా ఆరు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టును కోరారు. దీని బట్టి చూస్తే కేజ్రీవాల్, కవితను కలిపి విచారించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ నెల 15న ఎమ్మెల్సీ కవితను ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. గత శనివారం ఆమెకురు వారం రోజులపాటు రౌస్ అవెన్యూ కోర్టు కస్టడీ విధించింది. నేటితో కస్టడీ ముగియడంతో మధ్యాహ్నం 12.30 గంటలకు మళ్లి కోర్టులో ప్రవేశపెట్టనుంది. కాగా, హైదరాబాద్‌లోని కవిత బంధువుల ఇండ్లపై ఈడీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే తనపై తప్పుడు కేసులు పెట్టారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఢల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అదుపులో ఉన్న కవిత.. కోర్టుకు వెళ్లే ముందు మీడియాతో మాట్లాడారు. తనపై కావాలని తప్పుడు కేసులు పెట్టారన్నారు. ఇది నకిలీ కేసు అని, పొలిటికల్ కుట్ర అని ఆరోపించారు. విచారణ సమయంలో అడిగిందే మళ్లీమళ్లీ అడుగుతున్నారని అన్నారు. ఈ కేసుపై చట్టపరంగా పోరాడుతామని అన్నారు. కవితను మరో ఐదు రోజుల పాటు ఈడీ కస్టడీకి ఇవ్వాలని ఈడీ కోరింది. మెడికల్ టెస్టులు నిర్వహిస్తున్నామని కోర్టుకు ఈడీ వివరించింది. ఈడీ కస్టడీలో ఉన్న కవితను చూసేందుకు ఆమె భర్త అనిల్, ఇద్దరు కుమారులు రౌస్ అవెన్యూ కోర్టుకు వచ్చారు. బీఆర్ఎస్ నేతలు కూడా కోర్టు వద్దకు వచ్చారు. ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, సురేష్ రెడ్డి, మాలోత్ కవిత, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, పలువురు జాగృతి,

# కంకర వ్యాపారం.. వంకర వ్యవహారం..

**మొదటిపేజీ తరువాయి**



ఇలా అత్యధికంగా జీరో!. దందా చేయడంతో ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీ రాకపోవడంతో రోజుకూ లక్షల్లో రాయల్టీ ప్రభుత్వం కోల్పోయే ప్రమాదం ఏర్పాడింది. ఇకనైనా మైనింగ్ అధికారులు, విజిలెన్స్ అధికారులు మేల్కోని అక్రమాలను కట్టడి చేయడంతోపాటు ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీని సక్రమంగా వసుళ్లు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### హైవే పనుల్లో భారీగా జీరో దందా ?

కేంద్ర ప్రభుత్వం భూత్పూర్ నుంచి చించోళి వరకు జాతీయ రహదారిని ఏర్పాటు చేసేందుకు రూ.700 కోట్లలను మంజూరి చేయడంతో ఈ పనుల వేగం ఊపందుకుంది. కాగా ఇదే అదునుగా భావించిన క్రషర్ల యాజమానులు జాతీయ రహదారి పనులకు కావాల్సిన కంకర, ఇతర మెటిరియల్స్ ను ఎలాంటి రాయల్టీ చెల్లించకుండా జీరో దందా కింద తరలిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కొత్త మొల్లర శివారులో ఉన్న ఓ క్రషర్ మిషన్ కు సమీపంలో ఏకంగా హైవే పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ డాంబర్ ప్లాంట్ కాంక్రీట్ మిక్సింగ్ మిష ఏర్పాటు చేయడంతో పక్కనే ఉన్న క్రషర్ మిషన్ ద్వారా వందల టిప్పర్లు ఎలాంటి రాయల్టీ చెల్లించకుండా తరలిస్తున్నరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాటితోపాటు భూత్పూర్ నుంచి మహబూబ్నగర్ మధ్యలో ప్రారంభమైన రోడ్డు పనుల్లో కంకరతోపాటు చిప్స్,డస్టు వంటి వాటిని ఎలాంటి బిల్లులు లేకుండా, రాయల్టీ చెల్లించకుండా తరలిస్తున్నరనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఇకనైనా అధికారులు అక్రమాలను కట్టడి చేయ్యకపోతే మరింత నష్టం చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పాడింది.

### కారీ తవ్వకాలకు... వచ్చిన రాయల్టీకి సొంతన కరువు ?

భూత్పూర్ మండల పరిధిలోని కొత్తమొల్గర శివారులోగల భూత్పూర్ నుంచి కరివెనకు వెళ్లే మార్గంలో ఓ వ్యాపారి నిర్వహిస్తున్న క్వారీ తవ్వకాల్లో ప్రభుత్వ నిబంధనాలకు తూట్లు పొడుస్తూ తవ్వకాలు జరుపుతున్నట్లు ఆరోమణలు వినిపిస్తున్నాయి. సదరు వ్యాపారి ప్రభుత్వం సూచించిన కొలతల కంటే అత్యధికంగా తవ్వకాలు జరుపుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన మంజూరి కంటే అత్యధికంగా కారీల్లో తవ్వకాలు పాల్పడుతూ తన క్రషర కు తరలించడంతో ఇక్కడ కూడా రాయల్టీ రాబడికి గండి కొట్టినట్లు తెలుస్తోంది. సదరు వ్యాపారి క్వారీలో తవ్విన తవ్వకాలకు చెల్లించిన రాయల్టీకి ఎక్కడ పొంతన కుదరడం లేదని అధికారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సరియైనా విచారణ జరిపించి భాద్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# జగిత్యాల ఎస్ఐ అండ..
# ఆర్మూర్ లో అల్లుడి దందా..



**(మొదటిపేజీ తరువాయి)**

### అనుమతుల్ని అతిక్రమించారు
**: కమిషనర్ రాజు**

మున్సిపల్ నుంచి తీసుకున్న అనుమతి ప్రకారం భవనాన్ని నిర్మించలేదని కమిషనర్ అన్నారు. పెర్కిట్ లోని ఎమ్మార్ గార్డెన్ వెనుక చందూరి పద్మావతి మూడు అంతస్తుల భవన నిర్మాణానికి మున్సిపల్ నుంచి అనుమతి పొందారని, గ్రౌండ్ ఫ్లోర్ లో ఏలాంటి కట్టడాలు చేయకుండా పార్కింగ్ కోసం వదలవలిసి ఉంటందనీ ఆయన వివరించారు. మున్సిపల్ ద్వారా తీసుకున్న అనుమతి ప్రకారం కాకుండా దానికి విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయని ఫిర్యాదులు రావడంతో కమిషనర్ ఎమ్మార్ గార్డెన్ వెనుక నిర్మిస్తున్న కట్టడాన్ని టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనుమతి ప్రకారం మూడంతస్తుల భవనాన్ని నిర్మించాల్సి ఉండగా నాల్గవ అంతస్తు లో అక్రమంగా పెంట హౌస్ ను నిర్మించారని మున్సిపల్ అధికారులు గుర్తించారు. మున్సిపల్ అనుమతి ప్రకారం సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణం చేశారన్నారు. నిర్మాణంలో డివేషన్స్ ఉన్నందున సెట్ బ్యాక్ కావాలని కమిషనర్ చెప్పారు. రోడ్డు వైపు ఎలివేషన్ ముందుకు వచ్చిందని గుర్తించారు. రోడ్డుకు ఇరువైపులా రెండు మీటర్లు ముందుకు వచ్చి నిర్మాణం చేశారని చెప్పారు. వెనుక భాగంలో ఒకటిన్నర మీటర్లు సెట్ బ్యాక్ కావాలని చెప్పారు. మున్సిపల్ అనుమతి ప్రకారం భవనాన్ని నిర్మించనందున రెండు రోజులలో టౌన్ ప్లానింగ్ అధికారులు వచ్చి కొలతలు చేసి ఎక్కడి వరకు సెట్ బ్యాక్ కావాలో మార్కింగ్ ఇస్తారన్నారు. భవన నిర్మాణంలో డివేషన్స్ ఉన్నందున మున్సిపల్ ద్వారా నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు.

### ల.. కొడకల్లారా.. చంపుతా.. నరుకుతా..



తన అల్లుడు కడుతున్న బిల్డింగ్ కు సరైన పర్మిషన్ లేదని అడిగిన విలేకరులపై నోటి దూల ప్రదర్శించారు. పూర్తిస్థాయిలో రాయలేని విధంగా దుర్భాషలాడారు. తప్పనిసరి పరిస్థితుల్లో కాల్ రికార్డింగ్ చేసుకున్న సదర్ విలేకరులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒక దశలో స్థానిక పోలీసులు ఏం పీకుతున్నారా అంటూ లోకల్ పోలీసులను కూడా నానా బూతులు తిట్టాడు. మా ఇష్టం వచ్చినట్టు కట్టుకుంటాం అడగడానికి మీరేవర్రా, మీకెందుకు యాడ్స్ ఇవ్వాలి రా అంటూ, పేర్లడుగుతూ కాల్చి చంపేస్తా అంటూ బెదిరిస్తున్నాడు. నిజామాబాద్ జిల్లా ఆర్మూరు పట్టణంలోని విలేకరులు ప్రస్తుతం సదరు పోలీస్ ఆఫీసర్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. జగిత్యాలకు చెందిన ఎస్సై రవీందర్ శెట్టిగా రికార్డింగ్ లో ఉంది. బాధితులైన విలేకరులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పత్రికలలో యాడ్స్ కు సంబంధించి షాపు యజమానులను సంప్రదిస్తే బెదిరించామంటూ ఇలా ఎస్సైతో ఫోన్ చేపించారని వాపోతున్నారు. బాధ్యతయుతమైన ఎస్సై హోదాలో ఉండి ఇలా మాట్లాడడం పై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. అలాగే ఆయన మానసిక స్థితిపై కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## మరో ముగ్గురు అభ్యర్థులను
# ప్రకటించిన కెసిఆర్

### హైదరాబాద్ మినహా 16 స్థానాలకు అభ్యర్థుల ఖరారు
### సికింద్రాబాద్‌కు పద్మారావు..భువనగిరికి క్యామ మల్లేశం
### నల్లగొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి పేరు ప్రకటన

**హైదరాబాద్:**
లోక్‌సభ ఎన్నికలకు బిఆర్ఎస్ అభ్యర్థుల ఎంపిక పూర్తయ్యింది. హైదరాబాద్ మినహా అన్ని స్థానాలను ప్రకటించారు. దీంతో 16 స్థానాలకు అభ్యర్థుల ఖరారు పూర్తయ్యింది. తాజాగా ముగ్గురు అభ్యర్థులను కెసిఆర్ ప్రకటించారు. తొలుత సికింద్రాబాద్‌కు పద్మారావును తరవాత ఇద్దరు అభ్యర్థులను భారాస ప్రకటించింది. భువనగిరి నుంచి క్యామ మల్లేశ్, నల్గొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి పోటీ చేస్తారని అధినేత కేసీఆర్ ప్రకటించారు. ఇప్పటి వరకు హైదరాబాద్ మినహా అన్ని లోక్‌సభ స్థానాలకు భారాస అభ్యర్థులను ప్రకటించింది. అంతకుముందు సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఖరారు చేసింది. పార్టీ సీనియర్ నేత పద్మారావు గౌడ్‌ను బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎంపి అభ్యర్థిగా ఎంపిక చేశారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో శనివారం ఆయన పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయం మేరకు సికింద్రాబాద్ అభ్యర్థిగా పద్మారావు పేరును ఖరారు చేశారు. ఇప్పటి వరకు 14 స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించింది. భువనగిరి, నల్గొండ, హైదరాబాద్ పార్లమెంట్ స్థానాలకు ఇంకా అభ్యర్థులను ప్రకటించాల్సి ఉన్నది. మొన్నటి ఎన్నికల్లో పద్మారావు గౌడ్ ఎమ్మెల్యేగా గెలిచారు. గతంలో డిప్యూటి స్పీకర్‌గా కూడ ఆపనిచేశారు. వివాద రహితుడిగా పేరుంది. తలసాని కుటుంబం నుంచి ఎవరు కూడా ముందుకు రాకపోవడంతో పద్మారావును ఎంపిక చేయాల్సి వచ్చింది. ఇకపోతే ఇప్పటికే నాగర్‌కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మెదక్ నుంచి వెంకట్రామిరెడ్డి, మహబూబ్‌నగర్ నుంచి మన్నె శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ నుంచి వినోద్ కుమార్, పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్ కుమార్, ఖమ్మం నుంచి నామా నాగేశ్వర్ రావు, చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత, మల్కాజ్‌గిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ నుంచి ఆత్రం సక్కు, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్, వరంగల్ నుంచి కడియం కావ్య పోటీ చేయనున్నారు. పలువురు ఎంపిలు ఇప్పటికే పార్టీలు మారారు. దీంతో బిఆర్ఎస్ నుంచి పోటీ చేయడానికి ఎవరు కూడా ముందుకు రాలేదు.

## హుక్కా సెంటర్‌పై దాడి..ఒకరి అరెస్ట్

**హైదరాబాద్:**
తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల హుక్కా నిషేధించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో పోలీసులు హుక్కా సెంటర్లు నిర్వహించినా, హుక్కా పరికరాలు అమ్మినా సమాచారం వచ్చినా దాడులు చేస్తున్నారు. ఫర్గెట్ మీ నాట్ కేఫ్ అనే పేరుతో హుక్కా సెంటర్ నడుపుతున్న ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగిని అరెస్ట్ చేశారు. మాదాపూర్ లోని దుర్గంచెరువు ప్రాంతంలో సైబరాబాద్ స్పెషల్ ఆపరేషన్ టీం పోలీసులు పలు హౌటళ్లో, బారుల్లో రైడ్స్ చేశారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ నడుపుతున్న ఫర్గెట్ మీ నాట్ కేఫ్ పేరుతో హుక్కా సెంటర్ నిర్వహిస్తున్న యజమాని అభినవ్ రెడ్డితో పాటు మరో నలుగురిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. ఓనర్ పాట్నర్ తొట్టి ఆజం పరారీలో ఉన్నాడు. హుక్కా ఫ్లేవర్డ్` పెట్టెలు, 10 హుక్కా పార్ట్స్, మూడు సెల్ ఫోన్స్ నిందితులను దగ్గర నుంచి స్వాధీనం చేసుకున్నారు.

# పెద్దపల్లిలో కాకా కుటుంబానిదే పైచేయి

- పార్టీలు మారినా కాంగ్రెస్‌లో తగ్గని ప్రాధాన్యత
- గడ్డం వంశీకృష్ణ టిక్కెట్ ఇవ్వడంపై సొంత పార్టీలోనే అసంతృప్తి
- కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచించాలంటున్న దళిత ఐక్యవేదిక నాయకులు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 23(నినాదం న్యూస్):** పెద్దపల్లి పార్లమెంట్ నియోజ కవర్గంలో మాజీ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకట స్వామి (కాకా) కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ పెద్ద పీట వేస్తూ వస్తోంది. అవసరా నికి తగ్గట్లు కాకా తనయులు పార్టీలు మారి మళ్లీ సొంతగూటికి చేరి అధిష్టానం వద్ద తమ పంతం నెగ్గించుకోవడం చర్చనీయాం శమయింది. పెద్దపల్లి పార్ల మెంట్ నియోజకవర్గం నుంచి కాకా కుటుంబానికి తప్ప ఇతరు లకు అవకాశం దక్కేదెప్పుడనే అసంతృప్తి సొంత పార్టీలోనే వినిపి స్తోంది. కార్మిక నాయకునిగా గుర్తింపు పొందిన వెంకటస్వామి రాజకీయంగా అంచలంచెలుగా ఎదిగారు. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం నుంచి ఆరుసార్లు బరిలో నిలిచిన వెంకటస్వామి 1989, 1991, 1996, 2004 ఎన్నికల్లో నాలుగు సార్లు గెలు పొందారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. కాంగ్రెస్ పార్టీలో ముఖ్య నేతగా, కార్మిక పక్షపాతిగా గుర్తింపు పొందారు. తన రాజకీయ ప్రయాణంలో 1998, 1999 ఎన్నికల్లో పెద్దపల్లిలో రెండుసార్లు ఓటమి కూడా చవి చూశారు. వెంకటస్వామి వారసు లుగా ఆయన తనయులు వినోద్, వివేకానంద కూడా రాజకీ యాల్లోకి వచ్చారు. గడ్డం వినోద్ 1999లో చెన్నూర్ లో పోటీ చేసే ఓడిపోయారు. 2004లో మళ్ళీ గెలిచి వైయస్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో కార్మిక, ఉపాధి కల్పనశాఖ మంత్రిగా పనిచేశారు. తర్వాత రెండు సార్లు ఓటమి పాలయ్యారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టీఆర్ఎస్ లో చేరారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరారు. 2014లో చెన్నూర్ నుంచి పోటీ చేసి ఓటమి చవిచూశారు. 2016లో మళ్లీ టీఆర్ఎస్ లో చేరి 2018 లో టికెట్ ఇవ్వకపోవడంతో బెల్లంపల్లి నుంచి బిఎస్పి అభ్య ర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2020లో మళ్లీ కాంగ్రెస్ లో చేరా రు. మరోవైపు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో వెంకట స్వామి తర్వాత ఆయన తనయుడు వివేక్ 2009 ఎన్నికల్లో బరిలో నిలిచి విజయం సాధించారు. 2014లో మరోసారి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన ఓటమి చవి చూశారు. తర్వాత టిఆర్ఎస్‌లోకి వెళ్లి ప్రభుత్వ సలహాదారుగా పనిచేశారు. 2019లో పెద్దపల్లి టికెట్ ఇవ్వకపోవడంతో వివేక్ టీఆర్ఎస్ కు రాజీనామా చేశారు. తరువాత బీజేపీలో చేరి జాతీయ కార్యవర్గ సభ్యుడిగా నియమితులయ్యారు. తరువాత బీజేపీలో ఇమడలేక ఆ పార్టీని కూడా వీడి మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరారు. ఈసారి ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పలువురు టికెట్ ఆశిం చినప్పటికీ కాకా మనవడు గడ్డం వంశీకృష్ణ వైపే కాంగ్రెస్ అధి ష్టానం మొగ్గు చూపింది. దీనిపై సొంత పార్టీలోనే అసంతృప్తి నెలకొన్నది.

మరోవైపు దళిత ఐక్యవేదిక పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ మామిడిపల్లి బాపయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ లు కాంగ్రెస్ పార్టీ నిర్ణయాన్ని తప్పుబట్టారు. కుటుంబ పాలనకు వంత పాడుతూ వంశీకృష్ణకు టికెట్ కేటాయించడాన్ని వ్యతిరేకించారు. విషయంలో కాంగ్రెస్ పార్టీ పునరాలోచించాలని విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. మాదిగలను విస్మరించడం తగదన్నారు.

# సునీత రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**



**మల్కాజిగిరి, మార్చి 23 (నినాదం న్యూస్) :** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం లో కాంగ్రెస్ జెండా ఎగరాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పిలుపునిచ్చారు. మల్కా జిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంను శనివారం మల్కాజిగిరి లోని లక్ష్మీ సాయి గార్డెన్స్ లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమం తరావు ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశంను నిర్వహిం చారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ మల్కాజి గిరిలో నియోజకవర్గంలోని ప్రతి గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, కార్పొరేటర్ లు ప్రేమ్ కుమార్, జితేందర్ నాథ్, ఎ బ్లాక్ అధ్యక్షులు అశోక్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, జిడి సత్యనారాయణ గౌడ్, జీవన్ రెడ్డి, జి ఎన్ వి సతీష్ కుమార్, బికే శ్రీనివాస్, గుండా నిరంజన్, పిట్ల శ్రీనివాస్, జీడి సంపత్ గౌడ్, ఉమేష్ సింగ్, ప్రవీణ్, పంజా శ్రీనివాస్ యాదవ్, వినోద్ యాదవ్, రామచంద్ర, సత్యమూర్తి, ఎస్ ఆర్ ప్రసాద్, బాబు, ఆంటోని, సత్యనారాయణ, సంతోష్ రాందాస్, నహీంఖాన్, రఘు యాదవ్, కే చెన్నారెడ్డి, పిట్ల నాగరాజు, ఫరిద్, మదర్ బాయ్, రోజా రమణి, మనోజ్, ఆశ, సుమలత యాదవ్, పుష్పలత, కనకలక్ష్మి, లత, చంద్రకాంత్ పాల్గొన్నారు.



సెంట్రల్ గవర్నమెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, గురుగ్రామ్, హర్యానా
పరిమిత బాధ్యత భాగస్వామ్య చట్టం, 2008లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (3) విషయంలో మరియు పరిమిత బాధ్యత భాగస్వామ్య నియమాలు, 2009లోని 17వ నిబంధన
పరిమిత బాధ్యత భాగస్వామ్య చట్టం, 2008లోని సెక్షన్ 13(3) మరియు అల్టికస్ కన్సల్టెంట్స్ LLP, రిజిస్టర్డ్ ఆఫీస్: ఫ్లాట్ నెం. 301, నెం. 3-5-141/5/E/1/301, 3వ అంతస్తు, రుక్మిణీ అపార్ట్‌మెంట్స్, హైదరాబాద్ G.P.O., తెలంగాణ, ఇండియా-500001లో కలిగియున్నది.
...పిటీషనర్
పరిమిత బాధ్యత భాగస్వామ్య చట్టం, 2008లోని సెక్షన్ 13(3) ప్రకారం "హైదరాబాద్" రాష్ట్రం నుండి "గురుగ్రామ్, హర్యానా" రాష్ట్రానికి రిజిస్టర్డ్ కార్యాలయాన్ని మార్చడానికి అనుమతి కోరుతూ LLP కంపెనీల రిజిస్ట్రార్, హైదరాబాద్‌కు ఒక పిటిషన్‌ను దాఖలు చేయాలని ప్రతిపాదిస్తున్నట్లు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వబడింది.
LLP రిజిస్టర్డ్ కార్యాలయం యొక్క ప్రతిపాదిత మార్పు ద్వారా ప్రభావితం అయ్యే అవకాశం ఉన్న ఎవరైనా అతని/ఆమె అభ్యంతరం యొక్క స్వభావాన్ని తెలిపే అఫిడవిట్ ద్వారా అతని/ఆమె అభ్యంతరాలను నేరుగా తెలుపవచ్చును లేదా పంపిణీ చేయవచ్చును లేదా ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 21 (ఇరవై ఒక్కటి) రోజులలోపుగా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్‌కు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపుతూ, అట్టి కాపీని LLP యొక్క రిజిస్టర్డ్ కార్యాలయముకు పంపవచ్చును.
అల్టికస్ కన్సల్టెంట్స్ LLP
కోసం మరియు తరఫున
సం/- (దీపు కుమార్)
తేది: 22.03.2024 నియమించబడిన భాగస్వామి
ప్రదేశం: హైదరాబాద్ DIN: 10441458

## వెంకటేష్ మృతి పత్రికా రంగానికి తీరని లోటు

**ఎంపీపీ, భవాని పవన్ కుమార్**

**చింతపల్లి మార్చి 23 (నినాదం న్యూస్):** మండల కేంద్రానికి చెందిన ఆంధ్ర జ్యోతి. విలేఖరి పీఠం వెంక టేష్ అకాల మృతి పత్రికా రంగానికి తీరని లోటని ఎంపీపీ కొందూరు భవాని పవన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని స్వగృహంలో ఏర్పాటు చేసిన వెంకటేష్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయిదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, కీష్టరాయినిపల్లి ఎంపీటీసీ సభ్యులు దొంతం కమలమ్మ వెంకట నరసింహారెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, తలారి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
**(పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)**
SMFG Grihashakti
కార్పొరేట్ కార్యాలయం: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్‌స్పైర్ బికెసి, బికెసి మెయిన్ రోడ్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఇ), ముంబయి- 400051, మహారాష్ట్ర. రిజిస్టర్డ్ కార్యాలయం: మేఫ్ టవర్స్, 3వ అంతస్తు, ఓల్డ్ నెం. 307, న్యూ నెం. 165, పూనమల్లీ హై రోడ్, మదురవోయల్, చెన్నై-600095, తమిళనాడు.
స్థిరాస్తి కొరకు స్వాధీనతా నోటీసు [(అనుబంధం-IV) రూల్-8(1)]
ఇందుమూలముగా తెలియచేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్), ఒక హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ [నేషనల్ హౌసింగ్ బ్యాంక్ వద్ద రిజిస్టర్ చేయబడి (పూర్తిగా ఆర్‌బిఐ సొంతమైన)] (ఇకపై "SMHFC"గా అని రెఫర్ చేయబడుతుంది) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీతలకు (పేర్లు క్రింద తెలుపబడినవి) జారీచేసిన డిమాండ్ నోటీసు ప్రకారము సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ సదరు రుణగ్రహీతలు క్రింద తెలిపిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద తనకు సంక్రమించిన అధికారములు వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు లాంఛనము ప్రాయముగా స్వాధీనము చేసుకోవడమైనదని దిగువ తెలిపిన రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి దిగువ తెలిపిన రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదని ఒకవేళ జరిపినట్లయితే "SMHFC" వారికి చెందవలసిన క్రింద తెలియజేసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు, రుణ ఖాతా నం. | సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి) | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం | స్వాధీనతా తేదీ |
|---|---|---|---|---|
| 01 | రుణ ఖాతా నెం.: 607407510594131 1. వెంకటేశం అనుపురం, తండ్రి: వీరయ్య అనుపురం 2. వీరయ్య అనుపురం, తండ్రి: వెంకటనర్సయ్య 3. రేణుక ఎల్లమ్మ హోటెల్ | కరీంనగర్ జిల్లా, ఎస్ఆర్‌ఓ వేములవాడ అధికార పరిధిలో ఫజిల్‌నగర్ గ్రా॥ పంచాయతీ క్రింద & రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మం॥, ఫజిల్‌నగర్ వద్ద మొత్తం ఏరియా 242 చ॥గ॥లు లేదా 203.28 చ॥మీ॥లు మరియు ఆర్‌సిసి ప్లింత్ ఏరియా 756 చ॥అ॥లు విస్తీర్ణము కలిగిన ఆర్‌సిసి ఇంటి నెం. 2-25 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గడ్డం చంద్రయ్య యొక్క ఇంటి ఖాళీ ప్రదేశం, పడమర: ఆర్ & బి రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: దుర్గం నారాయణ యొక్క ఖాళీ ప్రదేశం. | తేది: 18-12-2023 రూ. 8,59,652/- (రూపాయలు ఎనిమిది లక్షల యాభై తొమ్మిది వేల ఆరు వందల యాభై రెండు మాత్రమే) వడ్డీతో సహా | 20-03-2024 (లాంఛనప్రాయ స్వాధీనత) |

సం/-
ప్రదేశం: కరీంనగర్, తెలంగాణ — అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
తేది: 20.03.2024 — (పూర్వపు ఫుల్లర్‌టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

# కౌశిక్ ఒళ్ళు దగ్గర పెట్టుకో లేదంటే నాలుక చీరేస్తాం

- కుటుంబ సభ్యులను ముందు పెట్టుకొని ఓట్లలో గెలిచిన నీకు పొన్నం గురించి మాట్లాడే అర్హత లేదు

నీ కన్నా రంగులు మార్చే ఊసరవెల్లి నయం - పులి ఆంజనేయులు గౌడ్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్



**కరీంనగర్, మార్చి 23(నినాదం న్యూస్):** హుజురాబాద్ బి.ఆర్. ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నేడు జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ హుస్నాబాద్ నియోజ కవర్గంలోని సైదాపూర్ మండలంలో స్థానిక మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొంత సుధాకర్, కాంగ్రెస్ నేతలు గుండారపు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య తదితర నాయకులతో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు తెలుగు ఆంజనేయులు గౌడ్ మాట్లా డుతూ, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం రాజకీయ వ్యభిచారి కౌశిక్ రెడ్డి, మొన్నటి ఎన్నికల్లో తనకు ఓటు వేయకపోతే శవ యాత్ర చేస్తా అని చెప్పి మహిళలను సెంటిమెంట్ తో ఆకట్టుకొని గెలిచిన వాడివి. జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలోకాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు నేను రాష్ట్ర వ్యాప్తంగా గడప గడపకు చేరినాయి. కౌశిక్ రెడ్డి దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రా ప్రజలు నిన్ను బొంద పెడ తారు. పొన్నం ప్రభాకర్ పై మరొకసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే నాలుక చేరేస్తాం అని హెచ్చరించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి నాడు నీకు కాంగ్రెస్ పార్టీ లో రాజకీయ భిక్ష పెడితే నేడు నువ్వు హుజు రాబాద్ లో రాజ్యమేలుతున్నావు. నువ్వు చేయని అరాచకం లేదు, పోలీసుల నుండి మొదలు అధికారులపై నువ్వు అసభ్య పదజా లంతో విరుచుకు పడింది నిజం కాదా తాడి చెట్టు అంత ఎత్తు ఎదిగిన నీకు దున్న పోతుకు ఉన్నంత దిమాక్ కూడా లేదుఅన్నారు.

## నమస్తే తెలంగాణ తెలంగాణ టుడే ఆధ్వర్యంలో ఆటో ఎక్స్ పో

**ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్యే గంగుల, మేయర్ సునీల్ రావు**



**కరీంనగర్, మార్చి 23(నినాదం న్యూస్):** మారుతున్న ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రజలకు టాప్ బ్రాండ్ల పై మంచి గుర్తింపు ఉందని మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వెల్లడించారు కరీంనగర్ జ్యోతిబా పూలే మైదానంలో నమస్తే తెలంగాణ తెలంగాణ టుడే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటో ఎక్స్ పో ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హజరైన గంగుల మేయర్ సునీల్ రావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం వాహనాల స్టాళ్ళను పరిశీలించి వాహనాల గురించి అడిగి తెలుసుకు న్నారు. మార్కెట్లోకి కొత్తగా వచ్చిన కియా ఈవి6 వాహనాన్ని పరశీలించిన గంగుల క్వాంటమ్ ఆధ్వర్యంలో మార్కెట్ లోకి వచ్చిన ఎలక్ట్రిక్ వాహనాన్ని టెస్ట్ డ్రైవ్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. మారుతున్న టేస్టులకు అనుగుణంగా ప్రజలు టాప్ బ్రాండ్ల వైపు చూస్తున్నారన్నారు గంగుల . టాప్ బ్రాండ్ వాహనాలను కరీంనగర్ వాసులకు అందుబాటులో ఉంచేందుకు యత్నించిన నమస్తే తెలంగాణ సిబ్బందిని అభినం దించారు. హైదరాబాద్ లాంటి మహనగరాల్లో లభ్యమయ్యే బెంజ్ వోల్వో లాంటి వాహనాలు ప్రదర్శన కోసం కరీంనగర్ రావడం శుభపరిణామమన్నారు. నేటి రోజుల్లో ప్రతి ఇంటికి వాహనం తప్పని సరి అని ప్రతి కుటుంబం కారు ఉండాలని కోరుకుంటుందన్నారు. అలాంటి వర్గాలకు అవసరమైన వాహనాలు ఈ షోలో అందుబాటులో ఉన్నాయన్నారు.

## మర్రి లక్ష్మారెడ్డి కాలేజీ లో లర్నింగ్ ఆల్గరిథమ్స్ ఇన్ కంట్రోల్ ఆఫ్ మిషన్స్ అంశంపై వర్క్ షాప్



**మల్కాజిగిరి, మార్చి 23(నినాదం న్యూస్)** ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్‌లోని ఎలక్ట్రికల్ %d% ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం అధ్వర్యంలో లర్నింగ్ ఆల్గరిథమ్స్ ఇన్ కంట్రోల్ ఆఫ్ మిషన్స్ అనే అంశం పై వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్ షాప్‌కు రిసోర్స్ పర్సన్‌లు వి జోషి మనోహార్ ఎచ్ఓడి ఈఈఈ డిపార్ట్‌మెంట్స్, రాహెల్ ఆన్ జాన్సన్, ప్రెసిడెన్సీ యూనివర్సిటీ, బెంగుళూరు నుండి రీసెర్చ్ అసోసియేట్ తెలంగాణలోని వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుండి ఈ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు. ఎలక్ట్రికల్ మెషీన్ల వేగాన్ని నియంత్రించడానికి పైథాన్ ద్వారా మెషిన్ లెర్నింగ్ అల్గారిథమ్‌లను ఎలా వర్తింపజేయాలో నేర్చుకున్నారు. కళాశాల ఛైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాసరావు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైనారు. వర్క్‌షాప్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం దిలీప్ కుమార్, ప్రొఫెసర్ ఎ.సుధాకర్, విభాగాధిపతి, ఇఇఇ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సుఖ్ దేవ్ భగత్ సింగ్ రాజ్ గురుల స్పూర్తితో నేటి యువత హక్కులకై ఉద్యమించాలి

**వార్డ్ కౌన్సిలర్, బిజెపి జిల్లా కార్యదర్శి కౌలుపుల శంకర్**



**తొర్రూరు మార్చి 23 (నినాదం న్యూస్):** సుఖ్ దేవ్ భగత్ సింగ్ రాజ్ గురు లా స్పూర్తితో నేటి యువత హక్కులకై ఉద్యమించాలని మున్సిపల్ వార్డు కౌన్సిలర్ బిజెపి జిల్లా కార్యదర్శి కౌలుపుల శంకర్ అన్నారు. శు క్రవారం భరతమాత ముద్దుబిడ్డలు స్వతంత్ర పోరాట యోధులు సుఖదేవ్ భగత్ సింగ్ రాజ్ గురుల వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు బిజెపి తొర్రూరు పట్టణ శాఖ అధ్యక్షులు అలసరి రవిబాబు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కౌలుపుల శంకర్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో అమరులైన సుఖ్ దేవ్, భగత్ సింగ్, రాజ్ గురు లను నేటి యువత స్పూర్తిగా తీసుకొని వారి అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూర్ రూరల్ మండల అధ్యక్షులు కస్తూరి పులేందర్, ప్రధాన కార్యదర్శి కొండ యాకన్న, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు గుండా సురేష్, బీజేపీ జిల్లా మాజీ కార్యదర్శి రచ్చ కుమార్, తొర్రూరు అర్బన్ మున్సిపల్ శాఖ ప్రధాన కార్యదర్శులు జలగం రవీందర్, మూల చంద్రశేఖర్, బీజేపీ ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు వీ. రవితేజ, దేవరకొండ విష్ణువర్ధన్, పార్టీ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ విద్యార్థులకు అండగా నిలిచిన జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 23 నినాదం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని ప్రభుత్వ సెకండరీ పాఠశాల లో ఉన్న కూలింగ్ వాటర్ ఫ్రిడ్జ్, మరియు టాప్స్, సింగ్స్, రిపేర్ లో ఉండడంతో ఇందులోనే వేసవికాలం కూడా కావడంవల్ల ఆ స్కూల్ విద్యార్థులు తాగడానికి నీళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆ స్కూలు మాస్టర్ జయశంకర్ ఫౌండేషన్ వారి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి తన సొంత ఖర్చులతో ఆ స్కూలుకు సంబంధించిన టాప్స్, మరియు సింకులు, కూలింగ్ వాటర్ ఫ్రిడ్జ్ మరమ్మత్తులు చేయించడం జరిగింది. విద్యార్థులు మరియు స్కూల్ మాస్టర్లు మాట్లాడుతూ జయశంకర్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ యూత్ఇన్చార్జ్ చింతకింది రాజు, ఫౌండేషన్ చెల్పూర్ గ్రామ ప్రెసిడెంట్ అంకాల సాయి, బుక్క రవి, తదితర సభ్యులు పాల్గొన్నారు

## తొర్రూరు పట్టణ పరిధిలో బిజెపి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తా

**బిజెపి తొర్రూరు అర్బన్ ప్రధాన కార్యదర్శి మూల చంద్రశేఖర్**



**తొర్రూరు మార్చి 23 (నినాదం న్యూస్):** తొర్రూరు పట్టణ పరిధిలో బిజెపి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని బిజెపి తొర్రూరు అర్బన్ ప్రధాన కార్యదర్శి మూల చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం బిజెపి అర్బన్ ప్రధాన కార్యదర్శిగా నియమించిన సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మూల చంద్రశేఖర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో నేను గత 12 సంవత్సరాల నుండి వివిధ బాధ్యతలు గతంలో బీజేవైఎం మండల నాయకునిగా, బీజేపీ బూత్ కన్వీనర్ గా, ఓబీసీ మోర్చా మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, తొర్రూర్ మున్సిపల్ అర్బన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేయడం జరిగిందని. నాపై నమ్మకంతో తిరిగి నాకు బీజేపీ తొర్రూర్ మున్సిపల్ అర్బన్ ప్రధాన కార్యదర్శిగా నాకు అవకాశం కల్పించిన తొర్రూర్ అర్బన్ అధ్యక్షులు అలిసేరి రవిబాబు, బీజేపీ మాను కోట జిల్లా అధ్యక్షులు యలమంచిలి వెంకటేశ్వర రావు , జిల్లా ప్రధాన కార్యదర్శులు మొసంగి మురళి, ధర్మారావు వెంకన్న, తొర్రూర్ మున్సిపల్15వ వార్డు కౌన్సిలర్ బీజేపీ జిల్లా కార్యదర్శి కౌలుపుల శంకర్, అలాగే తొర్రూర్ మండలం లోని సీనియర్ నాయకులకు నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా హృదయ పూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ బీజేపీ పార్టీని బలోపేతం చేసేందుకు నా వంతు కృషి చేస్తానని రానున్న పార్లమెంట్ ఎన్నికలలో వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కృషి చేయడమే కాకుండా తొర్రూర్ మున్సిపల్ పరిధిలో అత్యధిక ఓట్ల మెజారిటీ సాధించడానికి నావంతు కృషి చేస్తానన్నారు.

# అడ్వకేట్ కమ్మేట రమేష్ నూతన కార్యాలయం ప్రారంభించిన మేయర్

**కుత్బుల్లాపూర్, మార్చి 23 (నినాదం న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, స్థానిక కార్పొరేటర్ కాసాని సుధాకర్ తో కలిసి 19వ డివిజన్ పరిధిలో బాచుపల్లి సిగ్నల్ రోడ్ వద్ద అడ్వకేట్ కమ్మెట సురేష్ యొక్క నూతన కార్యాలయాన్ని మేయర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు వారికి,వారి కుటుంబ సభ్యులకు అభినందనలు, శు భాకాంక్షలు తెలియజేశారు.





# ముందస్తు హోలీ వేడుకలు



**జగిత్యాల, (ధర్మపురి) సౌజన్య హైదరాబాద్, (నినాదం న్యూస్):** హోలీ' వస్తుందంటే చాలు దేశమంతా పండుగ వాతావరణం నెలకొం టుంది. దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో హోలీపండుగ ఒకటి. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణం లోని శ్రీ వాణీ విద్యాలయంలో శనివారం రోజున పాఠ శాలలో ముందస్తు హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ గట్ల శ్రీనివాస్ చిన్నారులకు హోలీ పండుగ ఎందుకు జరుపుకుంటామేరీ దాని విశిష్టత కు సంబం ధించిన కథను వివరించారు. పురాణాల ప్రకారం ఈ పండుగ సత్య యుగం నుంచి జరుపుకుం టున్నారని తెలిపారు. హోలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం. హోలీని 'హోళికా పూర్ణిమ'గా కూడ వ్యవహరిస్తారు. ఏటా ఫాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున వచ్చే ఈ పండుగను.. హోలీ, కాముని పున్నమి, డోలికోత్సవం అని కూడా అంటారు. ఈ ఏడాది మార్చి 25 తేదీన ఈ హోలీ పండుగ వచ్చింది. పూర్వం రాక్షస రాజు హిరణ్యకశపుడి కుమారుడు ప్రహ్లాదుడు నిత్యం విష్ణు మూర్తిని స్మరిస్తుంటాడు. అది హిరణ్యకశపుడికి నచ్చదు. దీంతో ప్రహ్లాదు డిని మట్టుబెట్టాలని నిర్ణయించు కుంటాడు. దీంతో అతని రాక్షస సోదరి హోలికను పిలుస్తాడు. ఆమెకు ఉన్న శక్తితో ప్రహ్లాదుడిని మంటల్లో ఆహుతి చేయాలని ఆమెను కొరతాడు. దీంతో ఆమె ప్రహ్లాదుడిని ఒడిలో కూర్చోబెట్టుకుని మంటల్లోకి దూకుతుంది. అయితే, విష్ణు మాయతో ప్రహ్లాదుడు ప్రాణాలతో బయపడగా, హోలిక రాక్షసి మాత్రం ఆ మంటల్లో చనిపోతుంది. హోలిక దహనమైన రోజునే 'హోలీ' అని పిలుస్తారనే ప్రచారం ఉందని చిన్నారులకు వివరించారు. పాఠశాలలో ముందస్తు హోలీ వేడుకలు నిర్వహించారు. చిన్నారులు అందరు ఆనందంతో ఒకరికొకరు రంగులను పులుముకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సంగనభట్ల దినేష్ సంతోషి , ఉపాధ్యాయినిలు అనూష, లలితజ్యోతి, నందిని, సోనియా తదితరులు పాల్గొన్నారు.



# 10 కిలోల గంజాయి సీజ్

**ఐదుగురి అరెస్ట్ : వివరాలు వెల్లడించిన జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**




**జగిత్యాల, (నినాదం న్యూస్) :** జగిత్యాల జిల్లా లోని రాయి కల్, మల్లాపూర్ మండలాల్లో జరిపిన వాహనాల తనిఖీల్లో వేరు వేరు ఘటనలలో 10 కిలోల గంజాయితో పాటు ఐదుగురిని అరెస్టు చేసినట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఎస్పీ సన్ ప్రీత్ సింగి మాట్లాడుతూ తమ సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా 25 సంవత్స రాల యువకులు గంజాయి రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. నింది తులు గణేష్, సతీష్, సాగర్, అజయ్, నితిన్ లను అదుపు లోకి తీసుకొని వారి వద్ద 10 కిలోల గంజాయి, 5 సెల్ ఫోన్లు, రెండు బైకులను స్వాధీనం చేసుకు న్నట్లు ఆయన తెలిపారు. వైజాగ్ నుండి గంజాయి స్మగ్లర్లతో స్నేహం చేసి జగిత్యాల జిల్లాలో గంజాయి సరఫరా చేయడానికి వీరు ఒప్పందం కుదుర్చుకొని, గంజాయి రవాణాకు పాల్పడు తున్నట్లు విచారణలో తేలిందని, యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి ఇలాంటి స్మగ్లింగ్లకు పాల్పడవద్దని సూచించారు.

# సంపాదకీయం

## ధరల అదుపులో నేతల విఫలం !

ఓ వైపు రోజురోజుకూ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. బియ్యం ధరలను నియంత్రించే వారు లేకుండా పోయారు. క్రమంగా మళ్లీ వంట నూనెల ధరలు పెగుతున్నాయి. ఉల్లిపాయల ధరలు రిటైల్ లో 30 నుంచి 40 వరకు పలుకుతున్నాయి. శక్కర, పప్పుల ధరలు కూడా సామాన్యలకు అందకుండా పోతున్నాయి. కేంద్ర రాష్టా ప్రభుత్వాల నిర్వాకం వల్ల ధరలు అదుపు కావడం లేదు. ధరలను అదుపుచేసే వ్యవస్థ తమ చేతుల్లో లేదన్న రీతిలో ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయి. గృహనిర్మాణ రంగం సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. దీనిని అదుపు చేసేలా స్టీల్ , సిమెంట్ ఇతర గృహనిర్మాణ రంగ వస్తువుల ధరలను అదుపు చేయలేకపోతున్నారు. ప్రజలు ఎన్నికల సమయంలో ఈ అంశాలను ఎజెండా చేసుకుని నేతలను నిలదీయాల్సిన అవసరంఉంది. నేతల మాటల ప్రలోభాలకు, డబ్బులకు లొంగితే వారు మనపై స్వారీ చేస్తారని తేలిపోయింది. అందువల్ల ఉచిత పథకాలకు లొంగరాదు. వారిచ్చే డబ్బులకు లొంగరాదు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో వాటిపై చర్చించాలి. ధరల నియంత్రణ ఎవరి చేతుల్లో ఉందో అడగాలి. ఎందుకు ధరలను నియంత్రించలేక పోతున్నారో ప్రశ్నించాలి. ఇప్పుడు పెట్రోల్, డీజిల్ , వంట గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచుతూ వచ్చింది. అచ్ఛేదిన్ పోయాయన్నట్లుగా కేంద్రం వ్యవహరిస్తోంది. అయితే ఎన్నికలకు ముందు గ్యాస్ ధరలను తగ్గించి మోడీ ఓట్లకు గాలం వేశారు. గత పదేళ్లలో వంటగ్యాస్ ధర తరచూ పెరగడంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలను ఆందోళన పరుస్తున్నాయి. ఈ పెరుగుదలతో ఇక వంటింట్లోకి వెళ్లాలంటే గృహిణులు భయపడే పరిస్థితులు దాపురించాయి. గ్యాస్ పేలుతుందో ఏమో అని మహిళలు కలవరిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్ సబ్సిడీ ఇస్తున్నా అది కొందరికి మాత్రమే అందుతోంది. ఇంతటి భయంకర పరిస్థితులు గతంలో ఎప్పుడూ లేవు. నిజానికి ధరలు తగ్గించడమెలా..ఖర్చులు తగ్గించుకోవడమెలా అన్నది పాలకులు ఆలోచన చేయడం లేదు. తమ ఖర్చులను పైసా కూడా తగ్గించుకోకుండా విలాసాలకు అలవాటు పడ్డ పాలకులు ఉన్నంతకాలం గ్యాస్, పెట్రో ధరలు పెరుగుతూనే ఉంటాయి. ఏ మాత్రం భవిష్యత్ ఆలోచన లేని పాలకలు ప్రజలకు గుదిబండగా మారారు. ప్రజల నుంచి వసూలుల చేసిన పన్నులతో విలాసాలు చేస్తున్నారు. దర్పంగా కాలం వెళ్లదీస్తున్నారు. ముందుగా పాలకులు పెడుతున్న ఖర్చులపై చర్చ చేయాలి. ఈ ఎన్నికల సందర్భంగా ప్రజలు పాలకలు కర్చులపై చర్చించాలి. మనం కడుతున్న పన్నులతో వారు విమానాలు, ఎసి కార్లలో తిరుతూ పాలన చేస్తున్నారు. విదేశాలతో పోలిస్తే మన దేశంలో పాలకుల విలాసాలు చాలా ఎక్కువ. దీనికి ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించాలి. అందుకే వ్యాపారులు ధరలు పెంచడం, పాలకలు చూసీ చూడనట్లుగా ఉండడం ..సామాన్యులపై ఇది మోయ లేని భారంగా మారింది. దీనికితోడు ఇప్పుడు సబ్సిడీ మొత్తంగా తగ్గించేశారు. రోజురోజుకూ నిత్యావసర సరుకులు, వంటనూనెల ధరలు ఆకాశాన్ని అంటుతుండగా.. మరోవైపు పెట్రోల్ , డీజిల్ , వంటగ్యాస్ ధరల పెరుగుదల పేదప్రజలను బతకలేని స్థితికి చేర్చింది. మోడీ ఏ ముహూర్తానా అడుగు పెట్టాడో కానీ పెట్రో ధరలతో పాటు గ్యాస్ ధరలు పెరుగుదలకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. పెరిగిన పెట్రోల్ ధరలు, గ్యాస్ ధరల కారణంగా ఒక్కో కుటుంబంపై నెలకు కనీసం అదనంగా వేయి భారం పడనుంది. సామాన్యుల జీవితాలను గమనంలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కరెంట్ తదితర ఛార్జీలను పెంచి నడ్డి విరుస్తున్నారు. బెంగుళూరు లాంటి నగరాల్లో మంచినీటి కటకటలను ముందే గుర్తించడం లేదు. నీటి సమస్యలు రాకుండా ఓ పదేళ్ల ప్రణాళికలు రచించడం లేదు. పెరుగు తున్న ధరలతో ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. దీనికితోడు జిఎస్టీ పేరుతో చేస్తున్న పన్ను వసూళ్లు కూడా నడ్డి విరుస్తున్నాయి. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, నూనె ధరలు భగ్గుమంటుండగా ప్రభుత్వాలు ప్రజా సంక్షేమంను పట్టించుకోకుండా ధరలు పెంచి పెనుభారం మోపడం తగదు. ధరల అదుపునకు చర్యలు తీసుకోవల్సిందే. ప్రభుత్వాలు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. పాలకులు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. దుబారాను అదుపు చేయాలి. అప్పుడే దేశంలో ధరలను అదుపు చేయగలం అని గుర్తించాలి. దీనిపై ముందుగా ఎన్నికల్లో చర్చించాలి. పాలకుల జల్సా ఖర్చులపై, వారికి ఇస్తున్న టిఎ,డిఎలపై చర్చించాలి. ఆ దమ్ము పాలకులకు,ప్రతిపక్షాలకు ఉందా లేదా అన్నది చర్చించాలి. దేశంలో గత పదేళ్ల కాలం నాటి ధరలను బేరీజు వేసుకుని చర్చ చేయాలి. స్టీల్, సిమెంట్ ధరలు కూడా అదుపు లేకుండా పోయాయి. సామాన్యులకు గృహం అన్నది ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడ్డ విషయంగా మారింది. మధ్య తరగతి ప్రజలు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేకుండా చేశారు. పెరుగుతున్న నిర్మాణ రంగం వ్యవయంతో పాటు రిజిస్ట్రేషన్, జిఎస్టీ ఛార్జీలు మోత మోగిస్తున్నాయి. హైదరాబాద్ లాంటి నగరాల్లో ఓ ఫ్లాట్ కొనుక్కోవడం కూడా దుర్లభంగా మారింది. రిజిస్ట్రేషన్, జిఎస్టీల ఛార్జీలే కనీసం 20 లక్ష వరకు చెల్లించాల్సి వస్తోంది. వీటిని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. కేవలం ఆదాయం పెరిగిందని చంకలు గుద్దుకుంటున్నాయి. ఎన్నికల ముందు తాయిలాలు ప్రకటించడం, తరవాత స్వారీ చేయడం అలవాటు చేసుకున్న నేతలను దూరం పెట్టి నిజాయితీగా పనిచేసే వారినే ఎన్నుకోవాలి.

## కవిత అరెస్ట్‌పై కెసిఆర్ ఎందుకు స్పందించలేదు

**కవిత అరెస్ట్‌కు తెలంగాణకు సంబంధం ఏమిటి**
**కేజ్రీవాల్ అరెస్ట్ చీకటి రోజు ఎలా అవుతుంది**
**ఢిల్లీ అవినీతి ఊడలు తెలంగాణ దాకా పాకాయి**
**అరెస్ట్‌లతో బిజెపికి ఏం సంబంధమో చెప్పాలి**
**కెసిఆర్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి**
**హైదరాబాద్‌లో ప్రతి ఒక్కరూ ఓటేయాలని పిలుపు**
**దొంగలను ఎదరించిన తల్లీ కూతుళ్లకు కేంద్రమంత్రి అభినందన**

**హైదరాబాద్:**

తప్పు చేసిన వారిని అరెస్టు చేస్తే కక్ష సాధింపు ఎలా అవుతుందో కేసీఆర్ సమాధానం చెప్పాలని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కవిత అరెస్ట్‌కు తెలంగాణకు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. శనివారం నాంపల్లి లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థలు పలుమార్లు నోటీసులు ఇచ్చినా.. సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నారన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో సాక్ష్యాలు ఉన్నాయి. ఈ కేసులో తమ కుటుంబానికి, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు సంబంధం లేదని కేసీఆర్ చెప్పగలరా అని ప్రశ్నించారు. మద్యం పాలసీలో ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం అవకతవకలు చేసింది. ఢిల్లీలో తీగ లాగితే తెలంగాణలో దొరికింది. కేజ్రీవాల్, కవిత అరెస్టును దేశమంతా సమర్థిస్తోంది. ఈ కేసుకు సంబంధించి కేసీఆర్‌తో చర్చకు మేం సిద్ధం. అక్రమాలను ఆధారాలతో సహా నిరూపిస్తా. కేజ్రీవాల్ తప్పు లేదని కేసీఆర్ నిరూపించగలరా అని నిలదీసారు. కవిత అరెస్టుకు తెలంగాణ రాజకీయాలకు సంబంధం లేదని అన్నారు. కేజ్రీవాల్ అరెస్టును ఖండిరచిన కేసీఆర్.. కవిత అరెస్టుపై ఎందుకు స్పందించలేదన్నారు. కవిత అరెస్టు విషయంలో కేసీఆర్ మౌనానికి కారణమేంటో ప్రజలకు చెప్పాలి. కాళేశ్వరం అవినీతిపై దమ్ముంటే సీఎం రేవంత్‌రెడ్డి సీబీఐ విచారణ జరిపించాలన్నారు. తెలంగాణలోని 17పార్లమెంట్ స్థానాల్లో భాజపా ఒంటరిగానే పోటీ చేస్తుందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తాజాగా మాజీ సీఎం కేసీఆర్‌కు ఓ సూటి ప్రశ్న సంధించారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌ను ఖండిరచిన కేసీఆర్.. కూతురు కవిత అరెస్ట్‌పై ఎందుకు స్పందించలేదని నిలదీశారు. కవిత అరెస్ట్ విషయంలో కేసీఆర్ మౌనానికి గల కారణమేంటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ మార్పులో కవిత ప్రమేయం ఉందని ఈడీ చెప్తోందని, అందుకే ఆమెను అరెస్ట్ చేయడం జరిగిందని చెప్పారు. కవిత అరెస్ట్‌తో బీజేపీకి గానీ, కేంద్ర ప్రభుత్వానికి గానీ ఎలాంటి సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. లిక్కర్ పాలసీని మార్చినందుకు ఆప్ ఆద్మీ పార్టీకి నిధులు సమకూరాయని చెప్పిన కిషన్ రెడ్డి.. కవిత అరెస్ట్‌పై బీఆర్ఎస్ అవాస్తవాలను ఖండిరచారు. అవినీతి చేసిన ముఖ్యమంత్రిని అరెస్ట్ చేస్తే.. బ్లాక్ డే ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఇందుకు కేసీఆర్ సమాధానం చెప్పాలని అడిగారు. కుటుంబ రాజకీయాలు, వారసులు ప్రజాప్రతినిధులు అవటం కూడా బ్లాక్ డేనేనా? అని ప్రశ్నించారు. తెలంగాణలో దోచుకున్నట్లు.. కేసీఆర్ కుటుంబం ఢిల్లీలో కూడా దోచుకుందని సంచలన ఆరోపణలు గుప్పించారు. కవిత అరెస్ట్‌తో తెలంగాణకు ఎలాంటి సంబంధం లేదని.. ఆమె అరెస్ట్‌తో తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి మార్పు రాదని తేల్చి చెప్పారు. తెలంగాణలో లిక్కర్ అమ్మకాలపై రాహుల్ గాంధీ టాక్స్ వేస్తున్నారని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో తీగ లాగితే ఢిల్లీలో డొంక కదులుతోందని.. తెలంగాణ లిక్కర్ పాలసీలనే ఢిల్లీ ప్రభుత్వం అనుసరించిందని తెలిపారు. అభ్యర్థి ఎవరైనా సికింద్రాబాద్ పార్లమెంట్‌లో గెలుపు తనదేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం తన దృష్టి ప్రచారంపైనే ఉందని, అభ్యర్థి ఎవరైనా తనకు భయం లేదని అన్నారు. సికింద్రాబాద్ సహా.. అన్ని లోక్‌సభ స్థానాల్లో బీజేపీ గెలుస్తుందని నమ్మకం వెలిబుచ్చారు. బీఆర్ఎస్ అవసరం తెలంగాణకు లేదని.. తమకు కాంగ్రెస్ పార్టీతోనే పోటీ అని పేర్కొన్నారు. ఇదిలావుంటే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మే 13వ తేదీన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఓటింగ్ సమయంలో హైదరాబాద్ నగరంలో ఏ ఎన్నిక వచ్చిన 40శాతం మించి పోలింగ్ జరగడం లేదని చెప్పారు. ఈ సారి ఎంపీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో ఓటింగ్ శాతం పెరగాలని కోరారు. సౌకర్యాలు లేవని ప్రతీ ఒక్కరూ విమర్శిస్తారని.. కానీ ఓటు ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. విమర్శించడానికి ఎంత హక్కు ఉందో ఓటు వేసే బాధ్యత కూడా అంతే ఉందని గుర్తించాలని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ కుటుంబ సభ్యులతో చర్చించి అభివృద్ధి చేసే నేతలకు ఓటువేయాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పాకిస్తాన్ వాళ్లకు ఆడిరదే ఆట, పాడిరదే పాటగా మారిందని విమర్శించారు. గత తొమ్మిదిన్నరేళ్లుగా పాకిస్తాన్‌కి సంబంధించిన ఐఎస్ఐ ఉగ్రవాదులు దేశంలో చొరబడకుండా ప్రధానమంత్రి నరేంద్రమోదీ చర్యలు తీసుకున్నారని వివరించారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని ఆపి.. ఆ దేశంలో చిక్కుకున్న 25 వేల మంది భారతీయులను స్వదేశానికి మోదీ తీసుకొచ్చారని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో దేశం ఎలా ఉంది.. మోదీ హయాంలో దేశం ఎలా ఉందో తేడా చూసి లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేయాలని కిషన్ రెడ్డి కోరారు. ఇదిలావుంటే బేగంపేటలోని ఓ ఇంట్లో చోరీకి వచ్చిన దుండగులను చాకచక్యంగా తరిమేసిన ఘటన సమాజానికి స్ఫూర్తిదాయకమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జైన్ కాలనీలో దోపిడికీ ప్రయత్నించిన దొంగలతో తెగువ చూపి పోరాడిన తల్లికూతుళ్లని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అభినందించారు. ఈ ఘటనలో ధైర్య సాహసాలు ప్రదర్శించిన అమిత, భవి లకు కేంద్ర ప్రభుత్వం తరపున ప్రశంసా పత్రాలను అందజేశారు. తుపాకీతో బెదిరించి దోపిడీకి యత్నించిన దొంగలను అడ్డుకొని వారిని ప్రతిఘటించి పోరాడిన తల్లి కూతుర్లు మహిళలకు ఆదర్శప్రాయమని అన్నారు. ప్రతి మహిళ విపత్కర సమయాలలో ఆత్మ రక్షణ నిమిత్తం ఎదుర్కొనేందుకు యుద్ధ కళలను నేర్చుకోవాలని సూచించారు. నారి శక్తి అంటే ఏంటో తల్లి కూతుర్లు నిరూపించారని ఆయన వారిని పొగిడారు. విద్యాసంస్థలలో చిన్ననాటి నుండి విద్యార్థినులకు మార్షల్ ఆర్ట్స్ నేర్పించే విధంగా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.



## రాష్ట్రాన్ని డ్రగ్‌కు అడ్డాగా మార్చారు

**ఐదేళ్లలో గంజాయి వనంగా మారిన ఎపి**
**జగన్ పాలనలో సర్వనావనం అయ్యింది**
**రాష్ట్ర భవిష్యత్ కోసమే పొత్తులు**
**ఓట్లు చీలకుండా ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలి**
**టిడిపి వర్క్ షాప్‌లో శ్రేణులకు చంద్రబాబు పిలుపు**

**విజయవాడ:**
విశాఖ డ్రగ్స్ కేసులో నిందితులుగా ఉన్నది వైసీపీ నాయకులేనని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మరోమారు ఆరోపించారు. వైసీపీ నాయకులతో నిందితులకు సంబంధాలు ఉన్నాయనే విషయం రాష్ట్ర ప్రజలకు తెలుసని అన్నారు. విజయవాడ టీడీపీ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడుతూ.. కూనం వీరభద్రరావుకు వైసీపీ నాయకులతో సంబంధాలున్నాయన్నారు. సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఫెక్సీల్లో జగన్, వైసీపీ నేతల ఫోటోలు ఉన్నాయని.. దీనికి సమాధానం చెప్పకుండా తిరిగి తమపై దాడి చేసేందుకు వైసీపీ ప్రయత్నం చేస్తోందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చేశారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌ను డ్రగ్స్ క్యాపిటల్‌గా మార్చిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. గతంలో కాకినాడ ఎమ్మెల్యే డ్రగ్స్ కేసులో ఇరుక్కుంటే.. ఆ కేసులో ఇప్పటిరవకు ఎటువంటి పురోగతి లేదన్నారు. వైసీపీ నేతల అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని.. ఈ ఎన్నికల్లో ప్రజలు జగన్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. డ్రగ్స్ మాఫియా నుంచి ఆంధప్రదేశ్‌ను కాపాడుకోవల్సిన అవసరం ప్రజలపైనే ఉందన్నారు. ఇకపోతే ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకమని, ఎన్నికల యుద్ధంలో గెలిచి తీరాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. చంద్రబాబు అధ్యక్షతన విజయవాడలో జరిగిన టీడీపీ వర్కషాప్‌లో ఆయన మాట్లాడారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల్లో పొత్తు పెట్టుకోలేదని.. రాష్ట్ర భవిష్యత్తు కోసం కలిసి ముందుకెళ్తున్నామన్నారు. వైసీపీ కుట్రలను రాష్ట్ర ప్రజలు తిప్పికొట్టాలన్నారు. గెలుపే ధ్యేయంగా ముందుకెళ్లాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి తరపున ఏ అభ్యర్థి పోటీ చేసినా గెలిపించాలని, మూడు పార్టీల నాయకులు సమన్వయంతో ముందుకెళ్లాలని చంద్రబాబు సూచించారు. రాజకీయ పార్టీ ప్రయోజనం కోసమో.. గెలిచే అభ్యర్థుల ప్రయోజనాల కోసం తాను ఆలోచించడం లేదని రాష్ట్ర భవిష్యత్తు కోసమే ఆలోచిస్తున్నట్లు చెప్పారు. గాడి తప్పిన పాలనను గాడిలో పెట్టడమే తన ముందున్న లక్ష్యమని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. చాలా కసరత్తు తర్వాత అభ్యర్థులను ఎంపిక చేశామన్నారు. సర్వేల ఆధారంగా టికెట్లు కేటాయించినట్లు తెలిపారు. పార్టీలో ఎప్పటి నుంచో ఉంటున్న కొందరికి టికెట్లు ఇవ్వలేకపోయామని.. వైసీపీని బలంగా ఎదుర్కొనేందుకు కొన్ని నిర్ణయాలు తీసుకోవల్సి వచ్చినట్లు చంద్రబాబు వివరించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రతి కార్యకర్త, ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఓట్లు చీలకూడదనే లక్ష్యంతో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ముందుకు వచ్చారని మన లక్ష్యం కూడా అదేనని చంద్రబాబు తెలిపారు. పొత్తులపై అసత్యాలు ప్రచారం చేస్తూ వైసీపీ కుట్రలకు పాల్పడుతోందని ఆరోపించారు. వైసీపీ అసత్య ప్రచారాలను నమ్మకుండా.. కూటమి అభ్యర్థులనే రాష్ట్ర వ్యాప్తంగా గెలిపించాలని కోరారు. తాను 160 నియోజకవర్గాల్లో 160 సభల్లో పాల్గొంటానని.. 160 నియోజకవర్గాల్లో కూటమిని గెలిపించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఎన్నికల వేళ అభ్యర్థులు జాగ్రత్తగా ఉండాలని టిడిపి అధినేత చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో రౌడీయిజం, అధికార దుర్వినియోగం కనిపిస్తోందని చెప్పారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని అభ్యర్థులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే తాము పొత్తు పెట్టుకున్నామని అదే అభిప్రాయంతో జనసేన ముందుకు వచ్చిందని తెలిపారు. పద్ధతి ప్రకారం రాజకీయం చేసిన వ్యక్తి పవన్ కల్యాణ్ అని అన్నారు.



(ఆధ్యాత్మిక చింతన )

## హోళీ..వసంతాగమన సూచిక !

ఫాల్గుణ పౌర్ణమిని మహా ఫాల్గుని, డోలికా పూర్ణిమ అని హోలికా పూర్ణిమ అని కూడా అంటారు. ఈ రోజున లక్ష్మీనారాయణ వ్రతం చేసి స్వామిని ఊయలలో ఉంచి జోల పడతారు. కాబట్టి దీనిని డోలికా పూర్ణిమ అంటారు. కృష్ణ భగవానున్ని ఊయల్లో వేసిన వేడుకకు గుర్తుగా బెంగాల్‌లో డోలికోత్సవాన్ని జరుపుకుంటారు. ఉత్తర భారతదేశంలో రాక్షస పీడ తొలగిపోవడం కోసం హోలికా అనే శక్తిని ఆరాధిస్తారు. ఆ మర్నాడు బహుళ పాడ్యమి వసంతోత్సవం పేరుతో ఒకరి పై ఒకరు రంగులు చల్లుకొని సంబరాలు జరుపుకొంటారు.పాల్గుణ పౌర్ణమి మరుసటి రోజు నుండే వసంత మాసం ప్రారంభమవుతుంది. ఈ రోజు చందనంతో సహా మామిడి పూతను తిన్నవారు సంవత్సరమంతా సుఖంగా ఉంటారు.ప్రకృతిలో సరికొత్త సొగసు కనుల విందు చేస్తుందంటే అది వసంత రుతువు ఆగమనానికి గుర్తింపు మాత్రమే కాదు.. మనుషుల్లో ఉత్సాహానికి కారణం కూడా. ఎందుకంటే ఆ రుతువులోనే ఎండిన చెట్లు, కొమ్మలు, రెమ్మలు చిగురిస్తాయి. అంతేనా ఆ కొమ్మలపైన కుహు.. కుహు.. అంటూ మనసు పులకరించేలా కోయిలమ్మ మధుర గానాలతో వీనుల విందు చేస్తుంది. మరోవైపు ఆ పచ్చదనపు ప్రకృతి సోయగాలు పుష్ప పరిమళ వికాసాలు అన్నీ ఏకమై ఆవిష్కృతమవుతాయి. ఆ ఆనందభరిత సమయాన చిన్న, పెద్ద, ఆడ, మగ తేడాలు లేకుండా కులమతాలకు అతీతంగా దేశ వ్యాప్తంగా జరుపుకునే తొలి వేడుక హోలీ.



## దురుసుగా ప్రవర్తించిన పోలీస్ అధికారి

**కోర్టుకు వివరించిన ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్**

**న్యూఢిల్లీ:** దిల్లీ పోలీసు అధికారి ఒకరు తనతో దురుసుగా ప్రవర్తించారని ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. గతంలో తమనేత మనీశ్ సిసోదియాను బలవంతంగా లాక్కెళ్లింది కూడా ఆయనేనని వెల్లడిరచారు. రౌజ్ అవెన్యూ కోర్టులో సమర్పించిన అప్లికేషన్‌లో ఈ విషయాన్ని పేర్కొన్నారు. తన భద్రతా వలయంలోని సిబ్బంది నుంచి ఆయన్ను తొలగించాలని కోరారు. ఈడీ వేసిన రిమాండ్ పిటిషన్ విచారణలో భాగంగా శుక్రవారం కేజ్రీవాల్‌ను రౌజ్‌అవెన్యూ కోర్టుకు తీసుకువచ్చారు. ఆ సమయంలో అసిస్టెంట్ కమిషనర్ ఏకే సింగ్ తనతో దురుసుగా ప్రవర్తించారని సీఎం వెల్లడిరచారు. గతంలోనూ ఆ అధికారిపై ఇలాంటి ఆరోపణలే వచ్చాయి. అప్పట్లో వాదనల అనంతరం కోర్టు గది నుంచి సిసోదియాను బయటకు తీసుకువస్తుండగా.. మీడియా ఆయన్ను చుట్టుముట్టింది. అప్పుడు సింగ్ విలేకర్ల ఫోన్లను తోసేశారు. 'రౌస్ అవెన్యూ కోర్టులో సిసోదియాతో ఓ పోలీసు దురుసుగా ప్రవర్తించారు. ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలి' అని దిల్లీ మంత్రి అతిషి డిమాండ్ చేశారు.

# వాకర్స్‌తో సమావేశమైన మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటల





**కుత్బుల్లాపూర్, మార్చి 23 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బిజెపి మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్‌తో కలిసి స్థానిక హెచ్ఎంటి మైదానంలో వాకర్స్‌ని కలిసి ముచ్చటించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ కి మద్దతు ఇచ్చి, తనను ఎంపీ గా గెలిపించాలని వాకర్స్ ని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని, అందులో కుత్బుల్లాపూర్ ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సీనియర్ సిటిజెన్స్, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న కౌన్సిలర్ రవి నాయక్



**మహేశ్వరం, మార్చి 23 (నినాదం న్యూస్)** తుక్కుగూడ మున్సిపాలిటీ కౌన్సిలర్ రవి నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి మధ్య ప్రదేశ్‌లోని మహాకాళేశ్వర్ జ్యోతిర్గనాన్ని ఉజ్జయిని మహంకాళి అమ్మవారి 10 శక్తి పీఠాలు పూర్తి చేసుకున్న అనంతరం వారణాసి కాశి విశ్వనాథ ఆలయ కాలభైరవ స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో అబిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు.రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడు ఆయురారో గ్యాలు సుఖసంతో షాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్టుగా కౌన్సిలర్ రవి నాయక్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. లోక కల్యాణం కోసం నిర్వహించిన స్వామివారి పాలాభిషేకం ప్రత్యేక పూజలు రాష్ట్ర ప్రజలను కాపాడుతుందని తెలి పారు. ఆలయ అభివద్ధి భక్తుల సహకారంతో జరుగుతుందన్నారు. స్వామివారి ఆశీర్వాదంతో నిత్యంపూజ పునస్కారాలు జరుగుతునే ఉంటాయన్నారు. అనంతరం స్థానిక భక్తులు వారి కి ఆహ్వానం పలుకుతూ వేదమంత్రోచ్చారణలతో పూలమాలలు వేసి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి శనివారం అన్న ప్రసాద వితరణ



**అల్వాల్, మార్చి 23 (నినాదం న్యూస్):** శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం టెంపుల్ అల్వాల్ లో ప్రతి శనివారం అన్న ప్రసాద వితరణ ఉంటుందని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ చైర్మన్ రాజ సంజయ్ గోపాల్ సైచార్ తెలిపారు. శుభ శనివారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జేఏసీ సురేందర్ రెడ్డి, ఆలయ సిబ్బంది నరసయ్య, నరేష్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి సాయం



**మహేశ్వరం, మార్చి 23 (నినాదం న్యూస్)** కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ గ్రామానికి చెందిన జటావత్ గోర్య నాయక్ (72) ఆరోగ్యంతో బాధపడుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న గిరిజన నాయకుడు మాజీ డీలర్ బన్సీలాల్ నాయక్ రూ.5 వేలు, సీనియర్ నాయకులు రాజు నాయక్, శ్రీను నాయకులు కుటుంబానికి పరామర్శించి మానోధైర్యాన్ని కల్పించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన భౌతికకాయాన్ని పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు ఓదార్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు బంధు మిత్రులు స్నేహితులు కుటుంబ సభ్యులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కవిత ఆడపడుచు అఖిల ఇంట్లో ఇడి రైట్స్







**శేరిలింగంపల్లి: నినాదం న్యూస్:** దేశ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్న ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. ఈ కేసులో ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత, ఢిల్లీ సీఎం కేజీవాలు ఈడీ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఇవాళితో కవిత కస్టడీ ముగుస్తుం దన్న వేళ ఈడీ బిగ్ షాక్ ఇచ్చింది. శనివారం కవిత ఆడపడుచు అఖిల నివాసంతో పాటు ఢిల్లీలో ఆప్ ఎమ్మె ల్యే గులాబ్ సింగ్ ఇంటిపై రెయిడ్స్ నిర్వహించడం కలకలం రేపుతోంది. ఇవాళ ఉదయం 6:30 గంటలకే హైదరాబాద్కు వచ్చిన ఏడుగురు ఈడీ అధికారుల బృందం మాదాపూర్ పాటు పలు ప్రాంతాల్లోని కవిత భర్త. ఆమె ఆడపడుచు అఖిల ఇళ్లల్లో తనిఖీలు చేస్తోంది.

### బ్యాంకు లావాదేవీల్లో అసలు గుట్టు?

లిక్కర్ స్కాం కేసులో అనూహ్యంగా కవిత ఆడపడచు పేరు తెరపైకి రావడం సంచలనం రేపుతున్నది. తాజాగా అఖిల ఇంట్లో సోదాల వెనుక ఈడీ వద్ద ఉన్న సమాచారం ఏంటనే చర్చ జరుగుతోంది. వారం రోజుల పాటు కస్టడీలో ఉన్న కవిత నుంచి ఈడీ అధికారులు కీలక సమాచారం రాబట్టినట్లు సమాచారం. ఆ ఇన్ఫర్మేషన్ ఆధారంగానే ఇవాళ రెయిడ్స్ జరుగుతున్నాయని తెలుస్తోంది. కవిత, ఆమె భర్త అనిల్ కుమార్ బ్యాంకు లావాదేవీల పరిశీలనలో కవిత ఆడపడుచు అఖిల విషయం బయటకు వచ్చిందని, ఈ నేపథ్యంలో ఆమె నివాసంలో సోదాలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ తనిఖీల్లో కీలక పత్రాలతో పాటు ముఖ్యమైన సమాచారం దర్యాప్తు అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. ఇక వీరితో పాటు కవితకు సన్నిహితులుగా మెలిగిన ప్రజాప్ర తినిధులు, ఇతర బంధువుల ఇళ్లపైనా ఈడీ ఫోకస్ చేసినట్లు తెలుస్తోంది.

# అధికారుల మీద అరికేపూడి గాంధీ ఫైర్

**చెరువులు కబ్జా చేస్తే సహించేది లేదు .. త్వరలో గంగారపు పెద్ద చెరువును సదరకరిస్తాము..**





**శేరిలింగంపల్లి :నినాదం న్యూస్:** చందా నగర్ డివిజన్ పరిధిలోని గంగారాం పెద్ద చెరువును ఇరిగేషన్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులతో పాటు స్థానిక కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి తో కలిసి శనివారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంగారాం చెరువులో 3 ఎకరాల వరకు అక్రమార్కులు మట్టితో పూడ్చివేసి యథేచ్ఛగా కబ్జాకు పాల్పడుతున్నారని, చెరువును రక్షించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తనట్టు ఉదాసీనత వ్యవరిస్తున్నారని, ఇప్పటికే చెరువు ఎఫ్టీఎల్ బఫర్ జోన్ లలో 65 వరకు అక్రమ నిర్మాణాలు గుర్తించడం జరిగిం దన్నారు. మరో 10 అక్రమ భవనాల నిర్మణానికి దొడ్డి దారిన



జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతులు ఇచ్చారని, ప్రస్తుతం ఒక భవనం నిర్మాణం దశలో ఉందని, ఇన్ని అక్రమ కట్టడాలు జరుగుతున్న అధికారులు చోద్యం చూస్తున్నారు అని ఎమ్మెల్యే గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లలో భవన నిర్మాణాలకు అనుమ తులు ఇచ్చిన అధికారులపై చట్టపరమైన చర్యలను తీసుకుంటామని, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని ఎమ్మెల్యే తెలిపారు. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని, చెరువును రక్షిం చాల్సిన వారే బక్షిస్తే ఎలా అని ఎమ్మెల్యే గాంధీ ప్రశ్నించారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ మార్కింగ్ సరి హద్దులు నిర్ణయించి చెరువును రక్షించాలని అధికారులకు సూ చించారు. గంగారాం చెరువును త్వరలోనే సుందరీకరణ పూర్తి చేసి ప్రజలకు అం దుబాటులోకి తీసుకు వస్తామని తెలిపారు. కార్యక్రమంలో చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరేందర్ బల్లా, వరలక్ష్మి, అవినాష్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలిలోని స్కై కేఫ్ హుక్కా సెంటర్ పై ఎస్ఓటి దాడి



**శేరిలింగంపల్లి గచ్చిబౌలి: నినాదం న్యూస్:** నిబంధనలను ఉల్లంఘిస్తున్న గచ్చిబౌలిలోని స్కై కేఫ్ హుక్కా సెంటర్ పై శుక్రవారం రాత్రి మాదాపూర్ ఎస్ ఓటీ పోలీసుల దాడి చేశారు. కేఫ్ పేరున హుక్కా సెంటర్ నడుపుతున్నారన్న సమాచారంతో ఎస్ ఓటీ పోలీసులు స్కై కేఫ్ హుక్కా సెంటర్ పై దాడిచేశారు. హుక్కా సెంటర్ ను సీజ్ చేయడంతో పాటు 9 హుక్కా పాట్స్, 6రకాల హుక్కా ఫ్లేవర్స్, 18 హుక్కా పైపులు, 4 మొబైల్ ఫోన్లను సీజ్ చేశారు. ఈ ఘటనలో యజమాని అబ్దుల్ ఫరీద్ తో పాటు మరో 6 గురిపై కేస్ నమోదు చేశారు గచ్చిబౌలి పోలీసులు. యజమాని అబ్దుల్ ఫరీద్ పరారీలో ఉన్నాడు.

# మతతత్వం అనేది సమాజా అభివృద్ధికి శత్రువుగా పేర్కొన్న భగత్‌సింగ్

**కుత్బుల్లాపూర్, మార్చి 23 (నినాదం న్యూస్):** డివైఎఫ్ఐ, సిఐటియు ల సంయుక్త ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమాన్ని సిఐటియు షాపూర్ నగర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివైఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మతతత్వం అనేది సమాజాభివృద్ధికి శత్రువు అని భగత్‌సింగ్‘మతం వ్యక్తిగత అంశంగా ఉండాలనీ సూచించినట్లు పేర్కొన్నారు. రాజకీయాల్లో మతతత్వం చొరబడి మతోన్మాద రూపం తీసుకున్నప్పుడు దాన్ని ఒక పెద్ద శత్రువుగా భావించి ఎదుర్కోవలసిన బాధ్యత అందరిపై ఉన్నదని సూచించారు. ప్రస్తుతం దేశంలో బుసలు కొడుతున్నది,వినాశకర పరిస్థితులు సృష్టిస్తున్నది,కార్పొరేట్ల బంధంతో మిలాఖత్ అయిన మతతత్వం దేశానికి పొంచి ఉన్న మతతత్వ ప్రమాదాన్ని,తొంబైయేండ్ల క్రితమే భగత్‌సింగ్ గుర్తించగలిగాడు. స్వాతంత్రోద్యమ పోరాటంలో విప్లవకారునిగా త్యాగం,ధైర్య సాహసాలకు మారుపేరుగా,దేశం గర్వించదగ్గ గొప్ప

- **కీలు కానీ లక్ష్మణ్**



దేశభక్తుడు భగత్‌సింగ్ అని ఆయన సేవలను, దేశభక్తిని కొనియాడారు. బ్రిటిష్ వలసవాద సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడుతూ,దేశవిముక్తి కోసం నవ్వుతూ ఉరికంబమెక్కిన అసమాన స్వాతంత్ర్య పోరాట యోధుడైన భగత్‌సింగ్ అతని సహచరులు రాజ్‌గురు,సుక్ దేవ్‌లను 1931 మార్చి 23న నాటి బ్రిటిష్ ప్రభుత్వం ఉరితీసిన రోజు ఇది ఆవేదన వ్యక్తం చేశారు. భగత్‌సింగ్ సామ్రాజవాదాన్ని, దోపిడీని వ్యతిరేకించడంతో పాటు తనను తాను నాస్తికుడిగానే భావించాడు. భగత్ సింగ్ నేడు దేశంలో మనువాద సిద్ధాంత పునాదుల మీద నిర్మితమైన, మతతత్వ బీజేపీ అధికారాన్ని శాసిస్తోంది అన్నారు. మతతత్వం అసలు లక్ష్యం లౌకిక భారత దేశాన్ని మత రాజ్యంగా మార్చడం, ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించి,మతతత్వం రెచ్చగొట్టి నిస్సిగ్గుగా రాజకీయాలకు పాల్ప డటం అని లక్ష్మణ్ పేర్కొన్నారు.మరోసారి మతతత్వ బీజేపీ అధికారం చేపడితే దేశానికి,దేశ ప్రజలకే కాదు ప్రజాస్వామ్యం, రాజ్యాంగానికి ప్రమాదమే అన్నారు.స్వాతంత్రోద్యమ పోరాట స్ఫూర్తితో,భారతదేశ సార్వభౌమత్వాన్ని సామ్రాజ్య వాదులకు, పెట్టుబడిదారులు, కార్పొరేట్లకు అప్పగించే బీజేపీ మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా దేశాన్ని కాపాడుకునేం దుకు భగత్‌సింగ్,రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల పోరాటస్ఫూర్తితో ముందుకు సాగడమే నేటి యువత కర్తవ్యం అని లక్ష్మణ్ వివరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శ్రీనివాస్, ఖలీల్, అంజయ్య, సిఐటియు నాయకులు దేవదానం, జహీర్, తదితరులు పాల్గొన్నారు.

## కొలను హనుమంతరెడ్డి సమక్షంలో 150 మంది చేరిక



**కుత్బుల్లాపూర్, మార్చి 23 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజల అభ్యున్నతి కోసం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం129వ డివిజన్ సంజయ్ గాంధీ నగర్ లో నారాయణ, శివకుమార్, అజయ్ కుమార్, అద్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో 150మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారందరికీ హనుమంత రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ని అతిబారి మెజార్టీతో గెలిపించుటకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడు లా పనిచేయాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, 130వ డివిజన్ అధ్యక్షుడు సోమన్న గారి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ తదితరులు పాల్గొన్నారు.

## పాత పెద్దమ్మ కుంట చెరువును ఆక్రమణల నుండి కాపాడుతా..

### కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, మార్చి 23 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ సర్వే నెంబర్ 324లో విస్తరించి ఉన్న పాత పెద్దమ్మ కుంట చెరువును ఆక్రమణల నుండి కాపాడుతానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి తెలిపారు. ఈ చెరువును కొందరు బిఆర్ఎస్ నాయకుల ద్వారా కబ్జాకు గురి అవుతుందని స్థానిక పార్టీ శ్రేణులు ప్రజల ద్వారా తెలుసుకొని కులం హనుమంత రెడ్డి శనివారం చెరువు ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులు ప్రజల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన గొలుసుకుంట చెరువులు కుంటలు నేడు స్వార్ధపరుల స్వార్థానికి కనుమరుగవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులు కుంటలు ఉంటేనే భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఏటి సమాజంలో ప్రభుత్వ స్థలాలు కుంటలు చెరువులు ఎఫ్ టి ఎల్ స్థలాలను ఆక్రమించుకొని ప్లాట్లుగా విభజించి నిర్మాణాలు చేపట్టి కోట్లు గడించడం పరిపాటిగా మారిందని ఆయన పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో చెరువులు కుంటలు పరిరక్షించుటకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతుందని ఆక్రమణదారులపై ఉక్కు పాదం మోపడం ఖాయమని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. పాత పెద్దమ్మ కుంట చెరువు పరిరక్షణకు, ఆక్రమణ కాకుండా ఉండేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి చెరువు కబ్జా కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

## నిరంకుశ మోడిని గద్దెదించాలి

### సీపీఎం మల్కాజిగిరి మండల కార్యదర్శి కృపాసాగర్




**మల్కాజిగిరి, మార్చి 23(నినాదం న్యూస్):** సీపీఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానా లను, నిరంకుశ పాలనను నిరసి స్తూ సీపీఎం పార్టీ మల్కాజిగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మల్కాజిగిరి చౌరస్తా లో నిరసన కార్యక్రమంను నిర్వహించారు. మండల కార్యదర్శి కృపాసాగర్ మాట్లాడుతూ ఇండియాకూటమిలో ఉన్న భాగస్వామ్య పార్టీల నాయకులపై అక్రమంగా ఈఢీ, సిబిఇ కేసులు బనాయించి బెదిరింలకు పూనుకోవడం అప్రజాస్వామికం చట్టవిరుద్ధమని దుయ్యబట్టారు. ప్రతిపక్ష పార్టీల నాయకులను లొంగ దీసుకోవాలనీ కేసులతో బెదిరింపులకు పూనుకున్నాడు. డిల్లీ ముఖ్య మంత్రి కేజ్రీ వాల్ ను అక్రమంగా అరెస్టు చేసినారు. ఇండియాకూటమి భాగస్వాములైన పార్టీల బాంక్ ఖాతాలను సీజ్ చేస్తున్నారు. ఎలక్టోరల్ బాండ్ల ను బీజేపీ నే ఎక్కువ కొనుగోలు చేసింది. పైగా సిగ్గు విడిచి ప్రవర్తిస్తున్నది. చట్ట పరమైన చర్యలు బీజేపీ మీద తీసుకోవాలన్నారు. చేసిన వాగ్దానాలన్నిటిని బుట్ట దాఖలు చేసిది. రైతుల, కార్మికుల చట్టాలను కాలరాస్తున్నది. అదానీ అంబానీల అంటకాగుతున్నది. విద్య,వైద్యం గాలికొదిలేశారు. గత పది సంవత్సరాలుగా ఒరగబెట్టినదేమీ లేదు.కొత్త అబద్దాల వాగ్దానాలన్ని చెప్పి తిరిగి మోసం చేసేందుకు ప్రజలవద్దకు భేశరంతో వస్తున్నారు. ఈ అబద్దాల బీజేపీ ని తరిమి కొట్టి చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. కొత్తగా యూనివర్సిటీ లు, ప్రాజెక్టులు తీసుకురాలేదు. రామాలయం కట్టాము, గుల్ల దగ్గర అడుక్కు తినండి, బడ్డీకొట్లు పెట్టుకొని భజనలు చేసుకోండని హితవు పలుకుతున్నారు. ఇంత సిగ్గు విడిచి చెప్పుతున్నాడు, కుల మతాల వైశమ్యాలు రెచ్చగొడుతున్నారు ఓట్లు అడుగు తున్నారు. దేశానికి మేమే ఒరగ బెట్టాము అని గ్లోబల్ ప్రచారాలు చేస్తున్నారు.అందుకే వీరి మాయమాటలు ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని బీజేపీ మోడిని, వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలన్నారు. ఇప్పటికైనా ప్రజలు సరిగ్గా అర్థం చేసుకోవాలని మోడి కి ఓటేసి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. మోడీ అవినీతి పాలసను గద్దెదించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు నర్సింగరావు, కొండల్, భాస్కర్, సూర్యకుమార్ శ్రీనివాస్, దాస్ గుప్తా, సుమిత్ర, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు



**మల్లాపూర్, మార్చి 23 (నినాదం న్యూస్):** శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా కొరుట్లలోని వారి నివాసంలో సురభి నవీన్ కుమార్ ని శాలువాతో ఘనంగా సన్మానించి అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నరు. ఈ కార్యక్రమంలో పాత దాంరాజ్ పల్లి బిజెపి నాయకులు రోడ్ల నరేష్, గజ్జి ఉపేందర్, రోడ్ల శేఖర్, కలికోట రాజు, కళ్లెం సాయి కుమార్, యాదగిరి, పాల్గొన్నారు

# ఓసిలో ఉద్యోగాల పేరిట దళారుల చేతివాటం.?

**త్వరలో ఇల్లందు సింగరేణి ఏరియా జేకె ఓసి ఎక్స్టెన్షన్ పేరిట ప్రారంభం కానున్న పూసపల్లి ఓసిలో ఉద్యోగాలు అంటూ కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగుల నుంచి డబ్బులు దండుకుంటున్నారు.ఓసిలో టెక్నికల్, నాన్ టెక్నికల్ డ్రైవర్లు,స్వీపర్లు,శానిటేషన్ వివిధ విభాగాలలో దాదాపు 1500 మందికిపైగా పురుషులు మహిళలకు వారి వారి అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని విస్తృత ప్రచారం చేస్తూ నిరుద్యోగ యువత సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తుంది.**

**- ఇల్లందు, (నినాదం న్యూస్)**

- **21,24 ఏరియాకు చెందిన వ్యక్తులు కాంట్రాక్టర్స్ అవతారం..**
- **మెడికల్ పేరిట రూ.3 వేలు వసూల్..**

### 21,24 ఏరియా వ్యక్తులే కాంట్రాక్టర్లు..?



21 పిట్,24 ఏరియాకు చెందిన కొందరు వ్యక్తులు కాంట్రాక్టర్లుగా మారి తామే ఉద్యోగాలు ఇప్పిచ్చేదని అంటూ అమాయక ప్రజలను మోసం చేసే విధంగా మాయమాటలు చెబుతూ చలామణి అవుతున్నట్లు సమాచారం.ఆగస్టు నెలలో ఇందుకోసం అవసరమైన ఉద్యోగాల భర్తీ సాగుతుందని దీనికి సంబంధించిన కాంట్రాక్టు తమకే దక్కిందని బస్తీ వాసులకు ఉద్యోగాలు కల్పించాలని ఆ బాధ్యత మాకు అప్పగించారంటూ కొందరు ప్రజాప్రతినిధులు, యూనియన్ నాయకులు,ఓసి ప్రభావిత నిర్వాసిత పరిరక్షణ కమిటీలోని కొందరు వ్యక్తులు అమాయక ప్రజల నుండి డబ్బులు సొమ్ము చేసుకునేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలుస్తోంది. ఉద్యోగాలకు చేరే క్రమంలో ప్రతి వ్యక్తి మెడికల్ చేయించుకోవాల్సి ఉంటుందని ఒక్కొక్కరు రూ.3000/- రూపాయలు చెల్లించాల్సి వస్తుందని చెబుతూ డబ్బులు దండుకుంటున్నట్లు తెలుస్తుంది. అయితే ఇప్పటి వరకు ఇల్లందు ఏరియా సింగరేణి అధికారులు అధికారికంగా ఇప్పటి వరకు ఓసి పనులు ప్రారంభించిన దాఖలాలు లేవు.ఇది తెలియని అమాయక ప్రజల నుంచి దళారి కాంట్రాక్టర్ వ్యవస్థ, మాకు అధికారులతో సహా సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, యూనియన్ నాయకులు సైతం మాకు సహకరిస్తున్నారని మేము చెప్పిన వ్యక్తులకే ఉద్యోగాలు ఇస్తారంటూ కొందరు ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉద్యోగ యువతను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. నిజానికి ఇప్పటివరకు ఓసి పనులు ప్రారంభం కాలేదు.స్థానిక అధికారులు సైతం ఇప్పటివరకు ఏ కాంట్రాక్టర్‌కి అనుమతులు ఇవ్వలేదు.దళారి కాంట్రాక్టర్ వ్యక్తుల బారిన పడుతున్నట్లు తెలు స్తుంది. దీనిపై ఇప్పటికైనా స్థానిక సింగరేణి అది, కారులు స్పందించి నిరుద్యోగ యువత మోసపో కుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

## స్కాలర్షిప్ బిల్లులను వెంటనే చెల్లించాలి: సిపిఐ డిమాండ్



**మణుగూరు మార్చి 23 ( నినాదం న్యూస్) :** గత ప్రభుత్వం రెండు సంవత్స రాలుగా పెండింగ్లో ఉంచినటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థుల స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని సిపిఐ పార్టీ మణు గూరు మండల కార్యదర్శి దుగ్గిరాల సుధాకర్ డిమాండ్ చేశారు శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాల నుంచి వివిధ కళాశాలలకు చెందిన ఇంటర్ మరియు డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ విద్యార్థులు కళాశాలలో చదువుకొని ఉన్నవారికి స్కాలర్షిప్ చెల్లించక రెండు సంవత్సరాల నుంచి ఇబ్బంది పడుతున్న విద్యార్థులను నేటి ప్రభుత్వము వెంటనే ఆదుకోవాలని. గత ప్రభుత్వంలో విద్యార్థులు పట్ల చిన్నచూపు చూడటం వల్ల అనేక కష్టాలు పడుతూ తమ తమ చదువులను పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉన్నత చదువులకు వెళ్లేందుకు ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. పై చదువులకు వెళ్లాలంటే ఆయా కళాశాలలకు ఫీజులు చెల్లించలేక ఇటు స్కాలర్షిప్లు రాక విద్యార్థులు ఇబ్బంది పడుతుండగా. కళాశాల యాజమాన్యాలు తమ ఫీజులు చెల్లించి సర్టిఫికెట్లు అన్నీ తీసుకొని వెళ్లాలని హుకుం జారీ చేయడంతో విద్యార్థులు పైసలు పెద్ద అడ్డంగిగా మారిందన్నారు. గత ప్రభుత్వ విధానాలు విద్యార్థుల చదువులకు శాపంకాలంగా మారిందని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను అన్ని రకాల ఆదుకొని ఓరి భవిష్యత్తు జీవితాలను తీర్చిదిద్దాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## భద్రత జీవనం విధానం కావాలి

**బిడిపిఎస్ భద్రత వారోత్సవాల్లో డైరెక్ట్ రాజగోపాల్**



**మణుగూరు మార్చి 23 ( నినాదం న్యూస్) :** కార్మికులకు భద్రత జీవన విధానం గా మారాలని అందుకు కావలసినటువంటి వాతావరణాన్ని స్థానిక అధికారులే కల్పించాలని బిడిపిఎస్ డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీ అండ్ బి రాజగోపాల్ స్పష్టం చేశారు . శనివారం మణుగూరు మండలం భద్రాద్రి పవర్ పాయింట్ భద్రత వారోత్సవాల్లో పాల్గొన్న డైరెక్టర్ రాజగోపాల్ మాట్లాడుతూ ఏ సంస్థలైన ఏ కార్మికుడైన భద్రత పాటిస్తూ ఉద్యోగాలు నిర్వహిస్తే అనుకున్న లక్ష్యాలు సాధించే అవకాశం ఉందని ఆయన అన్నారు. భద్రత విస్మరించి జాగ్రత్తగా విధులు నిర్వహించే కార్మికులు వలన ఆ సమస్యకి నష్టముతో పాటు చెడ్డపేరు కూడా వస్తుందని ఆయన స్పష్టం చేశారు. భద్రత అనే ఆయుధం లేకుండా ఏ అధికారి గానీ ముందుకు నడవలేని పరిస్థితి ఉంటుందని ఇది ప్రతి ఒక్కరూ గమనించి దానికి అనుగుణంగా అధికారులు కార్మికులు విధులు నిర్వర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బీటీపీఎస్‌లో చేపడుతున్న భద్రత చర్యలపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కంపెనీలో వాతావరం కాలుష్యము భద్రత వ్యవహారాలు తదితర వ్యవహారాలపై స్థానిక అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. భద్రత లేని జీవితం భవిష్యత్తుకి భారంగా మారుతుందని ఇది ప్రతి ఒక్క కార్మికుడు అధికారులు గమనించాలని సూచించారు. అనంతరం పవర్ ప్లాంట్ సి ఈ బిట్స్ అన్న మాట్లాడుతూ పవర్ ప్లాంట్ భద్రతా చర్యల్లో భాగంగా ఇప్పటివరకు జీరో ఆక్సిడెంట్లు నమోదయ్యా అని స్పష్టం చేశారు. ఇప్పటికే పవర్ ప్లాంట్ లో అనేక భద్రత చర్యల్లో భాగంగా ప్రతి వారము కార్మికులతో భద్రతా సిబ్బందితో సమావేశాలు నిర్వహించి తగు జాగ్రత్తలు సూచనలు అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.పవర్ ప్లాంట్ లో భద్రత వ్యవహారాలపై రచనలు స్లొగన్స్ రైటింగ్ కార్టూన్స్ తదితర విషయాలపై వ్యాసరచనలు పోటీ నిర్వహించా మని వాటి ద్వారా కూడా కార్మికులకు భద్రత చర్యలపై సూచనలు సలహాలు ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో సెక్యూరిటీ డిఎస్పి రమేష్ డి ఈ ఆనంద్ ప్రసాద్ ఏఈలు జేఈలు పవర్ ప్లాంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యను చిన్న చూపుతో చూడొద్దు...

**ద్విచక్ర వాహనదారులకు సీఐ తిరుపతిరెడ్డి సూచన**



**కారేపల్లి, మార్చి 23 (నినాదం న్యూస్):** టూ వీలర్ నడిపే వ్యక్తులు చిన్న సమస్య లను చిన్న చూపుతో చూడ దని సీఐ తిరుపతిరెడ్డి ఆదేశిం చారు. హెల్మెట్ లేకుండా, నెంబర్ ప్లేట్ సక్రమంగా లేకుండా, ట్రిబుల్ రైడింగ్ చేసే వాహనాలను కారేపల్లిలో శనివారం తనిఖీ చేశారు. నిబంధన లకు విరుద్ధంగా ఉన్న వాటిని పోలీస్ స్టేషన్కు తరలించారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, ఇష్టానుసారంగా నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. అతివేగంగా వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవడం, ప్రమాదం జరిగిన తర్వాత బాధపడిన లాభం ఏమీ ఉండదని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానుదారులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు..

## అధికారులు సిబ్బంది కార్యాలయ పని వేళలు పాటించాలి

**- అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**



**ఖమ్మం, మార్చి 23, ( నినాదం న్యూస్ ):** అధికారులు, సిబ్బంది కార్యాలయ పనివేళలు పాటించాలని, విధుల నిర్వహణ సక్రమంగా నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, నూతన కలెక్టరేట్ లోని వివిధ శాఖల కార్యాలయాల ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. సిబ్బంది గైర్హాజరుకు అధికారుల ముందస్తు అనుమతి పొందాలని, అనుమతి లేనిది గైర్హాజరు అయితే శాఖాపర చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్యాలయం లోపల, పరిసరాల శుభ్రతను పాటించాలన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమూది, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది వున్నారు.

## మూడోసారి గెలిచేది బిజెపినే

- **కాంగ్రెస్,బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు..**
- **సమస్యలపై పార్లమెంటులో పోరాడుతా..**
- **బిజెపి ఎంపీ అభ్యర్థి అజ్మీరా సీతారాం..**



**ఇల్లందు,మార్చి 23(నినాదం న్యూస్):** కేంద్రంలో మూడోసారి గెలిచేది బిజెపి నేనని మహబూబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సన్నాక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గడిచిన ఐదు సంవత్సరాలలో ఎంపీగా నిరంతరంగా ప్రజల సమస్యలపై పోరాడుతూ పార్లమెంటులో కొట్లాడానని గుర్తు చేశారు.ప్రాంతీయ పార్టీలో ఉండి జాతీయ పార్టీతో పోరాడి దాదాపు అన్ని పనులు చేయించగలగాలని తెలిపారు. సమాజం గురించి మాట్లాడే శక్తి ఉందని శాంతిని సమాజం గురించి మాట్లాడే శక్తి శాంతిని పెంపొందించే శక్తి తనకు ఉందన్నారు. సహజ వనరులు కలిగిన ఐదవ ఆరవ షెడ్యూల్ కలిగిన ఈ ప్రాం తం బలపడితే అన్ని రంగాల్లో బలపడిపో తామన్నారు. నేడు కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. మహబూబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా బిజెపి అవకాశం కల్పించిందని ప్రజలు అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయ కులు నూకల వెంకట సాయిరెడ్డి,బాలగాని గోపి,ముసుకు శ్రీనివాస్‌రెడ్డి, సతీష్,నాగరాజు, సంజీవ రెడ్డి, మురళీకృష్ణ,బాలాజీ, రాంచందర్, జంపాల శ్రీను,నరేష్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని గెలిపించేందుకే రేగా వైఖరి స్పష్టం అవుతుంది

## మండల కాంగ్రెస్ పార్టీ ఆరోపణ



**మణుగూరు మార్చి 23 ( నినాదం న్యూస్) :** బిజెపి పార్టీని గెలిపించేందుకే మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు వైఖరి స్పష్టం అవుతుందని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ మూ కుమ్మిడిగా స్పష్టం చేసింది. శనివారం మణుగూరు డివిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వాళ్ళు మాట్లాడుతూ..... నీతికి నిజాయితీకి మధ్య తేడా తెలియని రేగకాంతరావు అధికారం కోల్పోయిన తర్వాత మతిభ్రమించి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడని కాంగ్రెస్ పార్టీ పై అవాకులు చవాకులు పత్రికా సమావేశాల ద్వారా మాట్లాడుతున్నారని వారు విమర్శించారు వాస్తవంగా కాంగ్రెస్ పార్టీలో పుట్టి రాజకీయ బిక్ష పెట్టిన తల్లి లాంటి పార్టీని విమర్శించడం ఆయన రాజకీయ దిగజారుడికి తనానికి నిదర్శనమని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో గెలిచి పార్టీకి నమ్మకద్రోహం చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరి అక్రమంగా అన్యాయంగా పేదల సొమ్మును కోట్ల రూపాయలు దండుకొని కాంగ్రెస్ పార్టీని విమర్శించడం విడ్డూరంగా ఉందని వారు అన్నారు. జిల్లాలో మూడు పదవులను అడ్డం పెట్టుకుని జిల్లా వ్యాప్తంగా భారీ అక్రమాలకు పాల్పడుతూ భూకబ్జాలు ఇసుక దందాలు ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకుని కోట్ల రూపాయలు దోచుకుని దాచుకున్నాడని వారు విమర్శించారు.

2009 రాజకీయ ప్రవేశం అనంతరం రేగా కాంతారావు ఆస్తులు ఇప్పు దున్న ఆస్తులు వేరు చేయాల్సిన అవసరం ఉందని వారు డిమాండ్ చేశారు. కాగా రేగ కాంతరం అనుచరులుగా చెప్పుకునే వాళ్ళు బ్లేడ్ బ్యాచిగా పేరు పడ్డవాళ్ళు మండల వ్యాప్తంగా ప్రభుత్వ భూ ములు దోచుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి కోట్లు గడిచారని వారు విమర్శించారు. దోచుకున్న సొమ్మును దాచుకునేందుకు భద్రత లేని టిఆర్ఎస్ పార్టీని వీడి బిజెపి పార్టీ వైపు మొగ్గు చూపుతూ కాంగ్రెస్ పార్టీని విమర్శించడం తల్లి పాలు తాగి తల్లి రొమ్మును గుద్దటమే అని అన్నారు. గతంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని బలవంతంగా ఆక్రమించి దానిని బిఆర్ఎస్ పార్టీగా నామకరణం చేయడం అందరికీ తెలిసిన విషయమేనని వారన్నారు. ఇదే విషయంపై రేగాక త్వరలో గుణపాఠం చెప్పనున్నామని వారు హెచ్చరించారు.

పేద ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే ఐదు గ్యారంటీలు అమలు చేశామని మిగతా వాటిని అమలు చేసేం దుకు ఎన్నికలు కూడా అడ్డంగిగా మారిందనివారు స్పష్టం చేశారు. అంతమాత్రాన కాంగ్రెస్ పార్టీని 420 పార్టీగా విమర్శించడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. వంచించే పార్టీగా కాంగ్రెస్ పార్టీ విమర్శించడం విజ్ఞత లేని విమర్శలని వారన్నారు. వంచించడం వదిలించుకోవడం రేగాకు వెన్నతో పెట్టిన విద్యని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్ కోఆర్డినేటర్ కాటబోయిన నాగేశ్వరరావు భవనగిరి సైదులు పాలమూరు రాజు సామా శ్రీనివాస్ రెడ్డి గాండ్ల సురేష్ దొబ్బల వెంకటప్పయ్య సోమేశ్వర్ గౌడ్ త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## 10 పరీక్షల నిర్వహణను తనిఖీ చేసిన కలెక్టర్



**ఖమ్మం, మార్చి 23, ( నినాదం న్యూస్ ):** పదో తరగతి పరీక్షల నిర్వహణ జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శనివారం క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక నిర్మల్ హృదయ్ హైస్కూల్ లో ఏర్పాటుచేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో వైద్య శిబిరం, త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఎండల దృష్ట్యా వైద్య శిబిరం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడ పొరపాట్లకు తావివ్వకుండా నిబంధనల మేరకు పరీక్షల నిర్వహణ చేయాలన్నారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. మొబైల్ ఫోన్లు కేంద్రంలోకి అనుమతించవద్దని, విద్యార్థులతో పాటు, సిబ్బందిని ఫ్రిస్కింగ్ చేపట్టి, తనిఖీ తర్వాతనే అనుమతించాలని ఆయన తెలిపారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా వుంటూ, అన్ని భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ బి. శ్రీదేవి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు ఉన్నారు.

## మౌలిక వసతుల ఏర్పాటుపై దృష్టిసారించాలి

**పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**



**ఖమ్మం, మార్చి 23, ( నినాదం న్యూస్):** పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎన్నికల అధి కారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి, ఖమ్మం అర్బన్ మండలం బల్లెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలాజినగర్ యూపీహెచ్ కాలనీలోని జిల్లా పరిషత్ ప్రాధమిక పాఠశాల, ఖానాపురంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, రన్నింగ్వాటర్‌తో టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాల పాఠశాలలకు వెంటనే నిర్మించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకే లోకేషన్‌లో ఒకటికి మించి ఎక్కువ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉన్నచోట, క్యూ రద్దీ, భద్రతా సమస్యలు తలెత్తకుండా వేర్వేరు బ్లాకులో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రం లోపల ఫ్యాన్లు, లైట్లు వుండేలా, కేంద్రం వెలుపల వెలుతురు వుండేలా లైటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా నగరపాలక సంస్థ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, డిఇ ధరణి, రామకృష్ణ, అధికారులు తదితరులు ఉన్నారు.

## కలెక్టర్ గౌతమ్‌ను సన్మానించిన రైతులు



**ఖమ్మం, మార్చి 23, ( నినాదం న్యూస్):** ఖమ్మం నగర పరిధి టేకులపల్లి డివిజన్ చెందిన రైతులు ట్రాక్టర్ విపి గౌతమ్ ను శనివారం ఘనంగా సన్మానించారు. ఖమ్మం నగర పరిధిలోని శ్రీ శ్రీ సర్కిల్ వద్ద 504 సర్వే నెంబర్ లో గల 3.10 ఎకరాల భూమి 1966లో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం పేరున ఉండగా, అట్టి భూమి అన్యాక్రాంతం అయినది. అట్టి దానిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ప్రత్యేక చొరవతో సర్వే, రికార్డుల పరిశీలన చేయించి, తిరిగి ఆంజనేయ స్వామి పేరున చేయడం జరిగింది. దీనికి కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, టేకులపల్లి గ్రామ రైతులు శనివారం నూతన కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా పొదిల పెద్ద పాపారావు, పొదిల నర్సింహారావు, దురిశెట్టి వెంకన్న, ధనియాకుల నాగేశ్వరరావు, పెద్ది నాగులు, చింతల ఉపేందర్, పొదిల బిక్షం తదితరులు వున్నారు.

## సీపీఆర్‌తో ప్రాణం కాపాడిన కానిస్టేబుల్

**శభాష్ పోలీస్ అంటూ సోషల్ మీడియాలో ప్రశంసలు..**



**ఇల్లందు, మార్చి23 (నినాదం న్యూస్):** రోడ్డు ప్రమాదంలో గార్ల మండలానికి చెందిన కిషన్ అనే వ్యక్తి అచేతనస్థితిలో పడిపోవ డంతో ఇల్లందు పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ నాగరాజు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడారు.ఈ ఘటన మండల పరిధిలోని కోటి లింగాల క్రాస్ రోడ్ వద్ద శనివారం చోటుచేసుకుంది. అనంతరం వెంటనే స్థానికులతో ఇల్లందు ప్రభుత్వాసుపత్రికి తరలించి మానవ త్వాన్ని చాటాడు. విషయం తెలుసుకున్న పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

## క్షయ వ్యాధి పైన అవగాహన సదస్సు



**ఖమ్మం మార్చి 23, ( వినాదం న్యూస్ ):** జిల్లా ప్రధాన ఆసుపత్రి నందు క్షయ నిర్మూలన గురించి జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ వరికుటి సుబ్బారావు శనివారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ఆసుపత్రి సుపెరిండెంట్ డాక్టర్ అనిల్ , డిప్యూటీ సూపింటెండెంట్ డాక్టర్ కిరణ్, MCH సుపరిండెంట్ డాక్టర్ బాబు రత్నాకర్, RMO డాక్టర్ అమర్ గ ,ART మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జయరామ్, డిప్యూటీ డి. మ్. హెచ్. ఒ డాక్టర్ సైదులు, NHM నుండి నిలోహన హాజరు అయ్యారు. క్షయ నిర్మూలన గురించి జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ వరికుటి సుబ్బారావు క్షయ వ్యాధి లక్షణాలు గురించి వివరించారు. 2 వారాలకు మించి దగ్గు ఉన్న , రాత్రి పూట చమటలు పట్టిన, ఆకలి మందగించటం వంటివి క్షయ వ్యాధి లక్షణాలనీ సూచించారు. పైన తెలిపిన లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రం వద్ద ఉచితంగా తేమాడ పరీక్ష చేయించుకోవాలి అన్నారు. టిబి నిర్ధారణ అనంతరం మీకు ఉచితంగా TB మందులు ఆశ కార్యకర్త ద్వారా నేరుగా మీ ఇంటికి పంపించటం జరుగుతుంది అని చెప్పారు మరియు చికిత్స విధానం గురించి అవగాహన కల్పించారు. అంతే కాకుండా పోషకాహార నిమిత్తం ప్రతి నెల రు.500/- క్షయ రోగి యొక్క బ్యాంక్ అకౌంట్స్ లోకి జమ చెయ్యడం జరుగుతుంది అని చెప్పారు. 2025 కల్ల TBనీ నిర్మూలించాలని దీనికి ప్రతి ఒక్కరూ బాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిన్నెర నర్సింగ్ విద్యార్థులు, పులిపాటి నర్సింగ్ కళాశాల విద్యార్థులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

# గ్రేటర్ వరంగల్ కివి పాఠశాలలో కన్నుల విందుగా ఫుడ్ ఫెస్టివల్



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 23 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ అండర్ రైల్వే గేట్ కరీమాబాద్ ప్రాంతంలో గల కివి పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ అంగరంగ వైభవంగా జరిగినది. ఆరోగ్యమే మహాభాగ్యం నానుడికి విద్యార్థులు అందరూ సుమారుగా 150 వివిధ రకాల ఆహార పదార్థాలను స్వయంగా ఇంటి దగ్గరే తల్లిదండ్రుల సహకారంతో తయారు చేసుకుని పాఠశాలకు వచ్చి, బయట హోటల్లలో, ఫుట్ పాత్ ల, మీద ఈరోజు ఎన్నో కల్తీ ఆహారాలు, జంక్ ఫుడ్ తినడం వల్ల విద్యార్థినీ, విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు ఎన్నో రోగాల బారిన పడుతున్నారని, వారి ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారని, అలా కాకుండా ఇంటి వద్దనే తయారు చేసినటువంటి చక్కటి పోషక ఆహారము వివిధ సాంప్రదాయపరమైనటువంటి వంటలను భుజించడం వల్ల మనిషి ఆరోగ్యంతో పాటు, ఎంతో ఉల్లాసంగా ఉంటారని, భావించి కివి పాఠశాల ప్రిన్సిపాల్ దాసి సతీష్ మూర్తి కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని వివరించారు. చిన్ననాటి నుండి విద్యార్థులు మార్కెటింగ్ స్ట్రాటజీని నేర్చుకుంటూ, తాము ఇంటి వద్ద నుండి తెచ్చినటువంటి ఈ ఆహార పదార్థాల విలువలను జోడించి వారు క్రయ, విక్రయాలు కూడా చేయడం వల్ల వారి లోపల మార్కెటింగ్ నైపుణ్యము అనేది పెంపొందించు కొనడం జరుగుతుందని, వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దాసి కృష్ణమూర్తి, పాఠశాల డైరెక్టర్ దాసి రజిని, వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, అధ్యాపక బృందం, రవితేజ, రంజిత, జోష్న, స్రవంతి, మంజుల, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## శుభానంద ముక్తీశ్వర కళ్యాణం



**జయశంకర్ భూపాలపల్లి, మార్చి 23 (నినాదం న్యూస్)**
మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారి దేవాలయంలో శనివారం పదహారవ పండుగ సందర్భంగా శ్రీ శుభానంద ముక్తీశ్వర కళ్యాణ మహోత్సవం ఆలయంలో ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో అర్చకులు పండితులు మరియు గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు

**చింతపల్లి, మార్చి 23 (నినాదం న్యూస్)**
మండలంలోని తీదేడు గ్రామంలో గుట్టపై కొలువై ఉన్న శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలను నేటి నుంచి ఈనెల 29 వరకు ఘనంగా నిర్వహించడానికి నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని అత్యంత సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. నేడు ప్రారంభం కానున్న ఉత్సవాల సందర్భంగా స్వామివారి ఉత్సవ విగ్రహాలను గ్రామంలో భక్తుల సందర్శనార్థం విశ్వబ్రాహ్మణుల భజనల మధ్య అత్యంత వైభవంగా ఊరేగింపు నిర్వహించి రాత్రి 1:30 గంటలకు స్వామివారిని ఆలయ ప్రవేశం చేయనున్నారు. ఈనెల 25న ఉదయం 6.00 గంటలకు అభిషేకములు , వ్రతములు, గండ దీపాలను వెలిగించి భక్తజనుల భజనలతో స్వామివారిని ఆలయ ప్రాంతమంతా ప్రదక్షణ చేయించనున్నారు. ఈనెల 26న అభిషేకములు, వ్రతములు, గండ దీపాలతో పాటు రాత్రి 8:30 గంటలకు స్వామి వార్ల భజన, సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈనెల 27న రాత్రి 7:15 గంటలకు స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. కళ్యాణ మహోత్సవమనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈనెల 28న వనవాస కార్యక్రమం, రాత్రి అఖండ భజన, జాగారము, తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈనెల 29న ఉదయం 6.00 గంటలకు స్వామివారి రథోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడానికి నిర్వాహకులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. అనంతరం ఉత్సవమూర్తులను గ్రామ సందర్శనతో పాటు, గ్రామ ప్రజలంతా సమైక్యంగా వసంతోత్సవాన్ని ఘనంగా జరుపుకొనున్నారు. ఆలయానికి ఎలాంటి ఆదాయం వనరులు లేకున్నా గాని, కేవలం గ్రామ ప్రజల విరాళాలు, సహకారంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు, మాజీ సర్పంచ్ కాయితీ జితేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ ధరణీపతి రమణారావు, కొరివి యాదగిరి, పురోహితులు సురభి సత్యనారాయణ శర్మ లు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్ కాయితీ జితేందర్ రెడ్డి తెలిపారు.

## చలివేంద్రం ఏర్పాటు...



**కోదాడ, మార్చి 23 (నినాదం న్యూస్)**
చిలుకూరు మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ను స్పెషల్ ఆఫీసర్ రూపేందర్ సింగ్ శనివారం ప్రారంభించారు.వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రుద్రకుమార్, ఎంపీడీవో కే గిరిబాబు, డిటి కరుణ శ్రీ, ఆర్ ఐ లు సీతారామచంద్రరావు, మంజుల , సీనియర్ అసిస్టెంట్ శైలజ, జూనియర్ అసిస్టెంట్ వీరన్న, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తేదేడులో వ్యక్తి దారుణ హత్య

**చింతపల్లి, మార్చి 23 (నినాదం న్యూస్)**
మండలంలోని తేదేడు గ్రామంలో ఒక వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, గ్రామంలోని షేర్ బండ దగ్గర ఇంటి నిర్మాణం కోసం రాళ్లు కొట్టే విషయమై ఆలకుంట్ల రాజు, సంపంగి కోటేష్ ల మధ్య వాగ్వివాదం జరిగి ఘర్షణకు దారి తీయడంతో, ఆలకుంట రాజు (38) కొటేష్ ను తీవ్రంగా గాయపరిచాడు. తన కుమారుడు గాయపడిన విషయం తెలుసుకున్న కొటేష్ తండ్రి ఆవేశంతో గ్రామంలోని నూతనంగా నిర్మిస్తున్న పశువుల దవాఖాన సమీపంలో ఆలకుంట్ల రాజును కర్రతో చితకబాదడంతో రాజు కింద పడిపోయాడు .కింద పడిపోయిన రాజు రెండు కాళ్ళపై ఒక పెద్ద బండరాయి వేయడంతో తీవ్ర రక్తస్రావమై రాజు (38) అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని డిఎస్పి గిరిబాబు, సిఐ నవీన్ కుమార్, ఎస్సై భీమనమోని యాదయ్య, గ్రామ మాజీ సర్పంచ్ కాయితీ జితేందర్ రెడ్డి లు సందర్శించారు.
తీవ్రంగా గాయపడిన కొటేష్ ను దేవరకొండ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. మృతుడు రాజు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భీమనమోని యాదయ్య తెలిపారు.

## ఓటరుగా నమోదు చేసుకోండి




**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 23 (నినాదం న్యూస్)**
సాధారణ లోక్ సభ ఎన్నికల నేపధ్యం లో స్వీప్-2024 (సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రల్ పార్టిసిపేషన్) కార్యక్రమం లో భాగంగా శనివారం వరంగల్ లోని ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కళాశాలలోని కళావేదిక హాల్ లో శోభారాణి ప్రిన్సిపాల్ అధ్యక్షతన నిర్వహించిన 18 సం.లు నిండిన ప్రతి విద్యార్థిని, ఓటరుగా నమోదు చేసుకోవాలని, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్వీప్ నోడలు అధికారి భాగ్యలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ ఓటు హక్కు ద్వారా మాత్రమే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని, 01 ఏప్రిల్ 2024 లోగా 18 సం.లు నిండిన విద్యార్థినులు ఎపిక్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని, కేవలం ఓటు మాత్రమే వేయడమే కాకుండా కుటుంబ సభ్యులు బంధువులు ఓటు వేసే విధంగా వారిలో చైతన్యం తేవాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, లెక్చరర్లు మాలతి, కృష్ణవేణి, అనురాధ, విజయ్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ వేడుకలు



**కోదాడ, మార్చి 23 (నినాదం న్యూస్)**
కోదాడ పట్టణంలోని మాస్టర్ మైండ్స్ పాఠశాలలో శనివారం హోలీ వేడుకలను బాలబాలికలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పి. కిరణ్ కుమార్ పాల్గొని బాలబాలికలకు హోలీ ప్రత్యేకతను వివరించారు. ఈ వేడుకలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొని ఈ హోలీని ఆనందంగా జరుపుకున్నారు.

## నమో డ్రోన్‌తో మహిళలకు ఆర్థిక చేయూత



**తుంగతుర్తి, మార్చి 23 (నినాదం న్యూస్)**
గ్రామీణ మహిళలకు ఆర్థిక చేయూత ఇచ్చేందుకు ప్రధానమంత్రి మోదీ నమో డ్రోన్ దీదీ పథకనికి శ్రీకారం చుట్టారని పారదీప్ ఫాస్ఫేట్ లిమిటెడ్ జాయింట్ జనరల్ మేనేజర్ ఫారూఖ్ హుస్సేన్ అన్నారు.తొలి విడతలో ఈ పథకం కింద శిక్షణ పూర్తి చేసిన 12 మంది డ్వాక్రా మహిళలకు గురువారం సూర్యాపేట జిల్లా నాగారం మండలం ఫణిగిరి లో డ్రోన్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఫారూఖ్ హుస్సేన్ మాట్లాడుతూ మహిళ సాధికారత సాధించడం తోపాటు వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లాత్మకమైన మార్పులను రైతుల దరిచేర్చేందు ప్రధానమంత్రి ఈ పథకాన్ని రూపొందించనున్నారు.అమలు చేసే బాధ్యత దేశ వ్యాప్తంగా ఎరువుల కంపినిలకు అప్పగించగ ఈ ప్రాంతలో పారదీప్ ఫాస్ఫేట్ లిమిటెడ్ తీసుకుందన్నారు.ఈ కార్యక్రమంలో పారదీప్ ఫాస్ఫేట్ లిమిటెడ్ జిల్లా మేనేజర్స్ జి.ఎల్ లక్ష్మి కిషోర్,బీ.వెంకట ప్రవీణ్,ఎస్ మెహబూబ్ బాషా పాల్గొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్‌లు పట్టివేత



**తుంగతుర్తి, మార్చి 23 (నినాదం న్యూస్)**
నాగారం మండలంలోని పేరబోయిన గూడెం గ్రామ సమీపంలోని బిక్కేరువాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు.అనుమతలు లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## భగత్‌సింగ్ స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం పోరాడుదాం

- ఎఐటియూసి జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 23 (నినాదం న్యూస్)**
మార్చి 23న భగత్ సింగ్ 93వ వర్ధంతిని పురస్కరించుకుని ఎఐటియుసి హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ చౌరస్తాలోని ఆర్ జీవన్ లాల్ కాంప్లెక్స్ యందు, భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఏఐటియుసి హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవి అస్తమించని సామ్రాజ్యమైన బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ స్వతంత్రం కోసం పార్లమెంటుపై పొగ బాంబులతో దాడి చేసి బ్రిటిష్ వాడిని భయపెట్టి, తన సిద్ధాంతాలతో కోర్టు నుంచి ప్రజలకు చేరవేసేందుకు ఉపయోగించుకున్నారు. మతోన్మాదం ఈ దేశానికి అత్యంత ప్రమాదకరమైందని, ఆ రోజే భగత్ సింగ్ అన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలన్నీ బిజెపి ప్రభుత్వం చట్టాలను మార్చి సంస్థల యజమానులకు అనుకూలంగా వ్యరిస్తున్నారని అందుకోసమే రాబోయే కాలంలో కార్మిక వర్గం ప్రజలు ప్రజావ్యతిరేక ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి రాకుండా ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించడానికి ప్రజలు కార్మికులు భగత్ సింగ్ స్ఫూర్తితో అనేక పోరాటాలు ఆందోళనలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటియూసి, జిల్లా నాయకులు మద్దేల ఎల్లేష్, కర్రె లక్ష్మణ్, కొట్టె వెంకటేష్, కృష్ణమూర్తి, శివ, బద్రి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి



**చింతపల్లి, మార్చి 23 (నినాదం న్యూస్)**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కొండమల్లేపల్లి శాఖ ఆధ్వర్యంలో శనివారం కొండమల్లేపల్లి లో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు భగత్ సింగ్, సుఖ్ దేవ్ , రాజ్ గురు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లింగాల రాకేష్, యలమల గోపీచంద్ , అంకూరి శ్రీకాంత్, ఎం.రాజేష్ , ఎ .అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందించడంలో తేజ పాఠశాల ముందంజ ...




**కోదాడ, మార్చి 23 (నినాదం న్యూస్)**
కోదాడ పట్టణంలోని తేజ టాలెంట్ స్కూల్ గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని ఎమ్మెస్ విద్యాసంస్థల సీఈవో ఎస్ఎస్ రావు అన్నారు. శనివారం పాఠశాలలో 2023బి24 సంవత్సరానికి సంబంధించి నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో తేజ ఫౌండర్ డైరెక్టర్లు వి సోమిరెడ్డి, జానకి రామయ్య, ప్రిన్సిపాల్ అప్పారావు, అధ్యాపకులు ఝాన్సీ, నవ్య, రాంబాబు, గోపి ,సోమానాయక్, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథి ఎస్ఎస్ రావును యాజమాన్యం ఆధ్యాపకులు శాలువాతో సన్మానించి, మెమొంటో అందజేశారు.

## ఇసుక డ్రంపులపై పోలీసుల దాడులు..

- మూడు గ్రామాల్లో దాడులు
- ఇసుక డంపుల సీజ్



జయశంకర్ భూపాలపల్లి, మార్చి 23 (నినాదం న్యూస్)
ఇసుక అక్రమ వ్యాపారస్తులు నిలువచేసిన ఇసుక డంపులపై ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం దాడులు నిర్వహించారు. గ్రామాలలో వ్యాపారస్తులు అక్రమంగా డంపుల నిలువ చేశారనే సమాచారం మేరకు ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో చిట్యాల మండలంలోని గిద్దెముత్తారం తండా, గోపాలపురం, దూత్ పల్లి గ్రామాలపై రెవెన్యూ అధికారులతో కలిసి దాడులు నిర్వహించి మూడు గ్రామాలలో అక్రమంగా నిల్వచేసిన ఇసుక డంపులను సీజ్ చేసినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. అక్రమంగా ఇసుక తరలించిన, నిలువ చేసిన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. దాడుల్లో ఆర్ ఐ రాజు, కానిస్టేబుల్ సిద్ధార్థ, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్సవాలకు ముస్తాబైన వేణుగోపాలస్వామి దేవాలయం



**కోదాడ, మార్చి 23 (నినాదం న్యూస్)**
కోదాడ మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలోని ప్రాచీన శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు ఈనెల 20 నుండి 30 వ తారీఖు వరకు నిర్వహించినట్లు దేవాలయ కమిటీ చైర్మన్ అమర నాయిని వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. నేటి నుంచి ప్రారంభం అవుతున్న ఈ కళ్యాణ మహోత్సవాలకు భక్త మహాశయులు భారీ సంఖ్యలో హాజరు కావాలని కోరుతూ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ ఏడు రోజులకు పూజా కార్యక్రమాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లుగా దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ యాదవ్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు ముడుంబా విష్ణువర్ధనాచార్య గ్రామ పెద్దలు లిక్కి వెంకటయ్య నందుల లక్ష్మీ నరసింహ శాస్త్రి యాద హనుమంతరావు గుండపునేని ప్రభాకర్ రావు కాసాని పుల్లయ్య, బాల బోయిన రామారావు కమిటీ సభ్యులు సింగారయ్య ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా న్యాయసేవాధికార సంస్థ...

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 23 (నినాదం న్యూస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి మాట్లాడుతూ ఎస్సి ఎస్టీ వర్గాలకు చెందిన వారు, మహిళలు, చిన్న పిల్లలు, వయో వృద్ధులు, ఆర్థికంగా వెనుకబడిన వారు ఎవరైనా ఉచిత న్యాయ సహాయాన్ని పొందాలనుకుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థ ను నేరుగా సంప్రదించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి అన్నారు. న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక చైతన్య డిగ్రీ అండ్ పీజీ మహిళా కాలేజీలో శనివారం న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరయిన జడ్జి మాట్లాడుతూ యువతీ, యువకులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎటువంటి తగాదాలకు పోకుండా అందరూ రాజీ మార్గంలో సాగాలని ప్రశాంతంగా జీవించాలని జడ్జి సూచించారు. అనివార్య కారణాలవల్ల ఎవరికైనా సమస్య వచ్చినట్లైతే న్యాయసేవాధికార సంస్థ తమకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు, న్యాయసేవాధికార సంస్థ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత...



**కోదాడ, మార్చి 23 (నినాదం న్యూస్)**
ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామ శివారులో శనివారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... శనివారం తెల్లవారుజామున గొండ్రియల గ్రామ శివారులోని పాలేరు వాగులో అక్రమంగా ఇసుక తరలిస్తున్నరని సమాచారం మేరకు అక్కడకు వెళ్లిన క్రమంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లుగా తెలిపారు ట్రాక్టర్ డ్రైవర్స్ ఓనర్స్ అయినా జక్కి దత్తం, నూక పొగు అప్పారావు పై కేసు నమోదు చేసినట్లుగా ఎస్ఐ తెలిపారు.

## విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు సైన్స్ ఫెయిర్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి 23 (నినాదం న్యూస్)**
విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు సైన్స్ ఫెయిర్ ఉపయోగపడుతుందని కరస్పాండెంట్ ఆర్ .ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని సిటీ టాలెంట్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలపై నైపుణ్యాలను వెలికి తీయడమే లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించడమే ఉపాధ్యాయుల బాధ్యతని స్పష్టం చేశారు. విద్యార్థులు రాముడు, కృష్ణుడు ,భరతమాత, తెలంగాణ తల్లి, దుర్గామాత, చాచా నెహ్రూ, బొమ్మలకొలువు, బతుకమ్మ, బోనాలు, పోతరాజుల వేషాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మురళి, ఉపాధ్యాయులు మమత, రమీల, అరుణ, వెన్నెల , నాగమణి సౌజన్య , నవ్య ,సునీత అనూష తదితరులు పాల్గొన్నారు.

## మహాభీమ్ యాత్రను జయప్రదం చేయాలి

**కరీంనగర్, మార్చి 23 (నినాదం న్యూస్)**



అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ముద్రించిన భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భీమ్ యాత్ర కరపత్రాన్ని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ,డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 14 ఆదివారం సాయంత్రం 4:30 లకు కిసాన్ నగర్ నుండి కోర్టు చౌరస్తా వరకు భీమ్ యాత్ర నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు.నగరంలో ఈ యాత్ర కిసాన్ నగర్ లక్ష్య స్కూల్ నుండి టవర్ సర్కిల్, బస్టాండ్,గీతా భవన్, ఐబి చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్,కొమ్ముల కరుణాకర్, గసికంటి దీపక్, మాతంగి సుమిత్, ఆసంపెల్లి వినయ్ సాగర్ ,దాసరి సాయిచరణ్ ,తాండ్ర రాకేష్ ,ఎనుగందుల కళ్యాణ్, దాసరపు వంశీ, ఇటుకల డేవిడ్, కటుకూరి శ్రీకృష్ణ, జయాకర్,చంటి, అజయ్, ప్రభాస్, రతన్, గణేష్, శేఖర్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## 4వ రోజు ప్రశాంతంగా జరిగిన పదవ తరగతి మ్యాథ్స్ పరీక్ష...

- మండల విద్యాధికారి విడుపు శ్రీనివాస్...

**జమ్మికుంట, మార్చి 23 (నినాదం న్యూస్)**



జమ్మికుంట ఉమ్మడి మండలలో సోమవారం నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ఇప్పటి వరకు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయి. 4వ రోజు శనివారం మ్యాథ్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు మండల విద్యాధికారి విడుపు శ్రీనివాస్ తెలిపారు. మ్యాథ్స్ పరీక్షకు ఉమ్మడి జమ్మికుంట మండలం నుండి 8 పరీక్ష కేంద్రాలలో 1107 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా ఇద్దరు విద్యార్థులు పరీక్షకు హాజరు కాకపోవడంతో మొత్తం 1105 మంది విద్యార్థులు మ్యాత్స్ పరీక్ష రాశారని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని మాస్ కాపీయింగ్ అవకాశం లేకుండా విద్యార్థులు చక్కగా క్రమశిక్షణతో పరీక్ష రాశారని ఆయన తెలిపారు. విద్యార్థులందరూ పరీక్షా సమయానికి అరగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకొని తమకు కేటాయించిన స్థానంలో కూర్చున్నారని ఎక్కడ కూడా ఎవరికి ఎలాంటి ఇబ్బందులు జరగలేదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని మంచినీటి సౌకర్యం కల్పించారు. పోలీస్ శాఖ తమ సిబ్బందిని అందుబాటులో ఉంచి రక్షణ ఏర్పాట్లు చేశారని ఆయన తెలిపారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

- టియుడబ్ల్యూ జె (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధు గౌడ్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 23 (నినాదం న్యూస్)**
జర్నలిస్టుల హక్కుల సాధన కోసం జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులకు శాంతి భద్రత, రక్షణ, మీడియా స్వేచ్ఛకు సంబంధించి ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని టి యుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. శనివారం జర్నలిస్టుల డిమాండ్స్ డే సందర్భంగా జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) ఆధ్వర్యంలో జర్నలిస్టుల డిమాండ్స్ డేను పురస్కరించుకొని ధర్నాన నిర్వహించారు అంతకుముందు భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురు చిత్రపటాలకు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి డి. మాధవరావు, జాతీయ నాయకులు మాల్యాల బాలస్వామి, కొంతం ప్రశాంత్. ఉషన్నలు మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును మార్చుకోవాలని, నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ (ఎన్ ఈ సి) సమావేశంలో షాహిద్ భగత్ సింగ్ అమరవీరుడు అయిన మార్చి 23న మూడు ప్రధాన అంశాలపై దృష్టి పెట్టాలని అన్నారు. చాలా కాలంగా ప్రభుత్వం ముందు పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలు,డిమాండ్లను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా దేశంలో ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా రాకతో మీడియా దృష్టాంతంలో పెనుమార్పు వచ్చిందన్నారు. ఈ మేరకు మీడియా సమస్యల యొక్క మొత్తం సమస్యలు పరిష్కరించడానికి కొత్త మీడియా కమిషన్ ఏర్పాటు చేస్తే సమాధానం వస్తుందన్నారు. జర్నలిస్టులు, మీడియా సంస్థల భద్రత కోసం ప్రత్యేక జాతీయ శాసనాన్ని రూపొందించడం ద్వారా మీడియా భారత ప్రజాస్వామ్యానికి నాల్గవ స్తంభంగా పరిగణించబడుతుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి జర్నలిస్టులకు స్వేచ్ఛ చాలా ముఖ్యమైనదని, కానీ ఆ స్వేచ్ఛ అంతకంతకూ దెబ్బ తింటుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టులు , జర్నలిస్టులు కాని వారి కోసం వేజ్ బోర్డును ఏర్పాటు చేయడం, వాటి డిమాండ్లతో కూడిన మజితియా వేజ్ బోర్డ్, 2007లో ఏర్పాటైందని గుర్తు చేశారు. గత దశాబ్దంలో సగం ద్రవ్యోల్బణం చాలా నిటారుగా ఉందని ,ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగులకు వేతనాలు రెండుసార్లు సవరించబడ్డాయని, అయితే వార్తాపత్రిక పరిశ్రమ ఉద్యోగులు పెంచకుండా మిగిలిపోయింది అన్నారు.ఈ సమస్యలు చాలా ముఖ్యమైనవి, సరిగ్గా పరిష్కరించబడినవి మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో చాలా దూరం వెళ్తాయన్నారు. కావున అన్ని రాజకీయ పార్టీలు , ఎంపీలు, వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు కూడా మా డిమాండ్‌లకు మద్దతు ఇవ్వాలని ,రాబోయే ఎన్నికల కోసం మీ ఎజెండాలో వాటిని చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డికి జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ జర్నలిస్టుల సమస్యపై గళం విప్పుతానని, వారి న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు నారాయణకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో



బిజెపి ప్రభుత్వం వల్లే జర్నలిస్టులు కు న్యాయం జరుగుతుందని, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థులకు మీ విన్నపాలను సమర్పించి కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టులపై సానుకూలత గా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ రిపోర్టర్లు,పొర్ణ రెడ్డి శ్రీనివాసరావు, జగత్ పల్లి రాజు, కొంతం రాజేందర్ వెంకట్ గౌడ్, రాజు నా కొండ యాదవ్ ఉర్దు కమల్ గంధం దినేష్, భాస్కర్, మోహన్, విజయ్, శ్రీనాథ్, స్వామి, ఎలక్ట్రానిక్ మీడియా తేజ వర్ధన్, అంజి,బి.టీవీ రవి కుమార్, తరుణ్, వహీద్, ఫరూక్ పటేల్ ప్రెస్ అధ్యక్షులు బాలవర్ధన్, సిందే శ్రీను వాసులు, విజయ్,పరుశురాం, శ్రీనివాస్ గౌడ్ రాజేంద్రప్రసాద్ శెట్టి,భానుప్రకాశ్ గౌడ్, కృష్ణ, శ్రీనివాసులు, కృష్ణ, విజయ్,బాలరాజు, వెంకటేష్ గౌడ్, వివిధ మండలాల రిపోర్టర్ లు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు కృషి..

- ఆర్డీఓ శ్రీనివాస్ రావు



**మిర్యాలగూడ, మార్చి 23 (నినాదం న్యూస్)**
భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం మిర్యాలగూడ నూతనంగా ఏర్పడిన స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావుకు శనివారం పరిచయం అయ్యారు. అనంతరం ఆర్డీఓ శ్రీనివాస్ రావుకు శాలువ కప్పి పూల మొక్క ఇచ్చి గౌరవించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీనివాస్రావు మాట్లాడుతూ మిర్యాలగూడ యువకులు చాలా చైతన్యవంతులని ఎన్నో ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇంతమంది అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఐక్యంగా రావడం సంతోషమన్నారు. భవిష్యత్తులో సహాయ సహకారాలు ఖచ్చితంగా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ కార్యవర్గం లిస్టును ఆర్డీఓకు సమర్పించారు. కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు దైద సత్యం, కత్తుల సూర్యనారాయణ, ఉబ్బపల్లి కాశయ్య, కోడి రెక్క శౌరి, అదేవిధంగా ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ మిర్యాలగూడ కన్వీనర్ కోట విజయ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు పి.కుమారి జిల్లా వెల్ఫేర్ అసోసియేషన్ సాంస్కృతిక కార్యదర్శి రేవూరి ప్రతాప్ నూతన కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడిరెక్క మట్టయ్య మిర్యాలగూడ అంబేద్కర్ యువజన సంఘం టౌన్ అధ్యక్షులు దైద శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాంనాగయ్య పోలే పాక సురేందర్ ఉపాధ్యక్షులు జొన్నపాల శ్రీనివాస్ , కొమర్రాజు వెంకన్న నందిపాటి నరేష్ దైద రాందాస్ కార్యదర్శులు మర్రి జోజి అశోక్ రాథోడ్ పరంగి సైదులు కోశాధికారి అవిరెండ్ల సందీప్, క్రీడలా కార్యదర్శి కేసరపు శంకర్, పందిరి పరుశరాములు, ఎస్కె.రోహిత్ కత్తుల అవినాష్, సోషల్ మీడియా కన్వీనర్ దైద శరత్ కుమార్, పరంగి వెంకట్ పాల్గొన్నారు.

## త్రాగునీటి శుద్ధి కేంద్రం పరిశీలన



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి 23 (నినాదం న్యూస్)**
సూర్యాపేట మండలం ఇమాంపేటలోని నీటిశుద్ధి కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు పరిశీలించారు. సూర్యాపేట జిల్లాలోని చందుపట్ల, శిల్పకుంట, ఇమాంపేట ద్వారా సరఫరా అవుతున్న త్రాగునీటి వివరాలను ఏఈ జనార్దన్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ నందు డీఈ రాజేందర్ అందుబాటులో లేకపోవడంతో ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో త్రాగునీటి సమస్యల నివారణకు ప్రతి మండలం, మున్సిపాలిటీలలో జిల్లా అధికారులతో కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్, శ్యాంసుందర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణాలొడ్డిన భగత్ సింగ్ యువతకు దిక్సూచి

**వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 23 (నినాదం న్యూస్)**
దేశ విముక్తి కోసం ఉరికొయ్యను ముద్దాడి,ప్రాణాలను ఫణంగా పెట్టిన షాహిద్ భగత్ సింగ్ దేశ యువతకు దిక్సూచని కవి జన జ్వాల రాధాకృష్ణ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సెల్ సభ్యుడు గంధం నాగరాజు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి జె రమేష్ అన్నారు. వనపర్తి జిల్లా గ్రంథాలయంలో ఏఐ ఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిజనజ్వాల తదితరులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ. భగత్ సింగ్ త్యాగం,పోరాటం, గుండె నిబ్బరం, పట్టుదల యువత అలవర్చుకోవాలన్నారు. తప్పకుండా జీవితంలో విజయాన్ని అందిస్తుందన్నారు. దోపిడీ లేని సమాజం భగత్ సింగ్ కల అని అందుకు భిన్నంగా దేశంలో పాలన సాగుతుందన్నారు. పాలకులు దేశాన్ని సంపన్నులకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. నిరుద్యోగం పెరిగి యువతలో నిరాశ గూడు కట్టుకుందని, వాటి నుంచి బయటపడి పోరాడాలి అన్నారు. భగత్ సింగ్ చరిత్ర చదివితే యువతలో ఉత్తేజం వస్తుందన్నారు. ఆ స్ఫూర్తితో పోటీ పరీక్షలలో గెలవాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న



పదిమంది విద్యార్థులకు స్టడీ పాడ్ లను గోపాలకృష్ణ రమేష్ వితరణ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఏ ఐ వై ఎఫ్ ఏ ఐ టి సి నుంచి కార్యక్రమంలో పాల్గొన్న వారు పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సెల్ రాష్ట్ర సభ్యుడు గంధం నాగరాజు, ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు జే రమేష్, ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జే నరేష్ యువత తదితరులు పాల్గొన్నారు.

## 50,200 రూపాయల నగదు పట్టివేత



**తుంగతుర్తి, మార్చి 23 (నినాదం న్యూస్)**
లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో తనిఖీలు ముమ్మరం చేసిన పోలీసులు సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న డబ్బును స్వాధీనం చేసుకుంటున్నారు.శనివారం రోజున వాహనాల తనిఖీలో భాగంగా జిల్లా సరిహద్దు ప్రాంతమైన వెలిశాల చెక్ పోస్ట్ వద్ద TS 29 TB 4618 గల బొలెరో వాహనంలో 50,200 రూపాయల నగదు తరలింపుకు ఎలాంటి పత్రాలు చూపించకపోవడంతో అట్టి నగదును సీజ్ చేశామని తిరుమలగిరి ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

## కాంగ్రెస్ గూటికి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు...?

- త్వరలో పార్టీలో చేరెందుకు రంగం సిద్ధం...
- మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసిన చందు నాగేశ్వరరావు...



**కోదాడ, మార్చి 23 (నినాదం న్యూస్)**
కోదాడ పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైనట్లు సమాచారం... తన అనుచర వర్గంతో పార్టీలో చేరేందుకు సన్నహాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాదులోని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని శనివారం నేరుగా కలిసి మంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు, కోదాడ అభివృద్ధిలో భాగంగా నిధులు కేటాయిస్తున్నందుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు అందజేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో చందు నాగేశ్వరరావు బిఆర్ఎస్ పార్టీలో అంతా చురుకుగా కనిపించలేదు. ఎన్నికల ప్రచారంలో కూడా ఆయన అక్కడక్కడ కనిపించారే కానీ పూర్తిస్థాయిలో ప్రచారం కొనసాగించలేదు. ఈ క్రమంలోనే అప్పుడే ఆయన పార్టీ మారుతారని విస్తృత ప్రచారం కొనసాగింది. కానీ సైలెంట్ గా ఉన్న ఆయన ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు.

## విద్యుత్ సరఫరా అంతరాయం

**కోదాడ, మార్చి 23 (నినాదం న్యూస్)**
కోదాడ పట్టణంలో ఇండోర్ సబ్ స్టేషన్ పరిధిలో రామూర్తి నగర్ ఫీడర్ మరియు హుజుర్ నగర్ రోడ్ ఫీడర్ 11కేవి లైన్లలో మరమ్మతులు, ట్రీ కటింగ్ కొరకు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సప్లై నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారి మల్లెల శ్రీనివాస్ శనివారం తెలిపారు. కావున పట్టణ ప్రజల సహకరించాలని కోరారు.

# విష జ్వరాలతో బాధపడుతున్న వారికి తగిన చర్యలు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 23 (నినాదం న్యూస్)**
మదనపూర్ మండలం దంతనుర్ గ్రామంలో ప్రబలిన విష జ్వరాలను నివారించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ ఆదేశించారు. గత కొన్ని రోజులుగా దంతనుర్ గ్రామ ప్రజలు విష జ్వరాలతో బాధపడుతున్నందున శనివారం ఉదయం కలెక్టర్ వెబ్ ఎక్స్ మీటింగ్ నిర్వహించి జిల్లా వైద్య శాఖ, రెవెన్యూ శాఖలకు పలు ఆదేశాలు జారీ చేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ను దంతనుర్ గ్రామాన్ని సందర్శించి నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. మెడికల్ క్యాంపు నిర్వహించి క్యాంపులో అవసరమైన వైద్య సిబ్బంది 24 గంటల వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. అవసరమైతే మరింత మంది వైద్య సిబ్బందిని పంపించే విధంగా చూడాలని సూచించారు. ఇంటింటికీ తిరిగి రోగుల నుండి రక్త నమూనాలు సేకరించి టి హబ్ ల్యాబ్ కు పంపించాలని ఆదేశించారు.గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టాలని పంచాయతీ రాజ్ అధికారిని అదేశించారు. ఇళ్లపైన టైర్లు, పలిగిన కుండలు, కొబ్బరి చిప్పల్లో నిలువ నీరు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతేక గ్రామ సభ నిర్వహించి ప్రజలకు పారిశుధ్యం, తాగునీరు కాచి తాగటం వంటి ముందస్తు చర్యల పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ సంచిత గణ్వార్ దంతనూర్ వెళ్లి వైద్య శిబిరాన్ని సందర్శించి రోగులతో మాట్లాడారు. రోగులకు మెరుగైన వైద్యం కొరకు డాక్టర్లతో మాట్లాడి తదుపరి చర్యలపై కలెక్టర్ కు నివేదిక సమర్పించారు. మార్చి 13వ తేదీన గ్రామంలో కొందరికి జ్వరాలు రావడంతో వైద్య శాఖ ద్వారా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, రోగుల నుండి రక్త నమూనా సేకరించి ల్యాబ్ కు పంపించి నివేదిక తెప్పించుకోవడం జరిగిందన్నారు.



మలేరియా, టైఫాయిడ్ లక్షణాలు ఉన్నట్లు నివేదిక వచ్చిందన్నారు. తాగు నీటిని సైతం పరీక్షలు చేయించడం జరిగిందని రిపోర్టు సాధారణం వచ్చినట్లు నివేదికలో ఇచ్చారు.

# పొన్నంకు ఆవేశం స్టార్‌గా నామకరణం

- ప్రోటోకాల్ పాటించకుంటే అధికారులకు తిప్పలు తప్పవు
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**కరీంనగర్, మార్చి 23 (నినాదం న్యూస్)**
బిఆర్ఎస్ టికెట్ మీద ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందిన దానం నాగేందర్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆయనను ఇటీవల ప్రకటించిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల జాబితాలో ఆయన పేరు ఉందని వెంటనే ఆయనను సస్పెండ్ చేయడంతో పాటు ఎమ్మెల్యే పదవిని రద్దు చేయాలని హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ హక్కులను కాపాడాల్సిన అవసరం తెలంగాణ స్పీకర్ కు ఉందని వెంటనే దానం నాగేందర్ పై వేటు వేయాలన్నారు. దానం నాగేందర్ విషయంపై ఇటీవల స్పీకర్ ను కూడా కలిశామని ఆయన అన్నారు. ఇటీవలే కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఆడియో లీక్ అయిందని దానిలో హుజురాబాద్ నియోజకవర్గం తరఫున ప్రజలు తనను ఎన్నుకున్నప్పటికీ కల్యాణ లక్ష్మి చెక్కులు పంచకుండా చేయడానికి హుజురాబాద్ ఆర్డిఓ ఎమ్మార్వోలకు ఫోన్ చేసి బెదిరించడం సిగ్గుచేటు అన్నారు. మంత్రి వ్యవహార శైలి బాగాలేదని, ఇది మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు. హాలో ఆర్డిఓ మీద సీఎస్కు ఫిర్యాదు చేశానని మంత్రి చెబుతున్నారని, అసలు ఆర్డిఓను బదిలీ చేయడం కంటే మంత్రినే ఎందుకు బర్తరఫ్ చేయకూడదని ఆయన ప్రశ్నించారు. కరీంనగర్ గడ్డమీద నుంచి మంత్రి పొన్నంకు సవాల్ విసురుతున్నానని అసలు ఆర్డిఓకు నాకు ఎలాంటి ఫోన్ కాల్ సంభాషణ జరగలేదని, ప్రభుత్వం మీదే కదా తనకు ఆడియో కు ఫోన్ కాల్ సంభాషణ జరిగిందో లేదో తేల్చాలన్నారు. ఆడియో లీక్ చేసింది ఆర్ డి ఓ కాదని మంత్రి ఆఫీస్ నుంచే ఆడియో లీక్ అయిందని అన్నారు. మంత్రి ఆఫీస్ నుంచి లీకైన సంభాషణకు అమాయకులైన ఆర్డిఓ ఎమ్మార్వోల పైన కక్ష సాధింపు చర్యలు ఎందుకని ఆయన అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతి విషయంలో ఆవేశానికి లోను అవుతున్నారని ప్రజలతో మాట్లాడే తీరు కూడా బాగాలేదని అందుకే ఇకనుంచి ఆయనకు ఆవేశం స్టార్ అని బిరుదు కేటాయిస్తున్నారని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో ఇలాంటివి చేస్తేనే తను ఉన్న ఏరియాలో కూడా 20 ఓట్లకు మించలేదని అన్నారు. ప్రజలు ఒక గొప్ప అవకాశం ఇచ్చారని దానిని మంత్రి సద్వినియోగం చేసుకోవాలి తప్ప బూతు పురాణంతో ప్రజలు విసిగించుకునే పనులు మానుకోవాలన్నారు. మంత్రి మాటలు విని అధికారులు పనిచేస్తే కుక్కతోక పట్టుకొని గోదారి వీధినట్టే అవుతుందని అన్నారు. అధికారులు ఫ్రొటో కాల్ ఉల్లంఘన చేయవద్దని అన్నారు. అధికారులు వారి పనివారు చేసుకుంటే టిఆర్ఎస్ పార్టీ తరఫున వారికి పూర్తి సహకారం ఉంటుందని ఆయన అన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ అధికారులచే కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేపించారని అయినప్పటికీ ప్రజలకు లబ్ధి చేకూరుతుంది కనుక ఏమి అనలేదని అన్నారు. కల్యాణ లక్ష్మి చెక్కులతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలో భాగంగా తులం బంగారం కూడా ఇచ్చి ఉంటే బాగుండేదని ఆయన అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పోలీసులకు ఇవ్వాల్సిన పిఆర్సి తోపాటు అలవెన్సు ఇప్పించేలా కృషి చేయాలి తప్పా మంత్రి పదవి ఉంది కదా అని ఎగిరెగిరి పడితే ఒరిగేదేమీ లేదని అన్నారు. తెలంగాణలోని 17 ఎంపీ స్థానాల్లో కరీంనగర్ పార్లమెంటు లో బిఆర్ఎస్ జండా మొదటగా ఎగరబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. లక్ష మెజారిటీతో కూడా గెలవబోతున్నామన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రైతులంతా కేసీఆర్ను ఎందుకు ఓడించామని బాధపడుతున్నారని అన్నారు. కెసిఆర్ పాలల్లో పది సంవత్సరాలు తెలంగాణలో ఒక ఎకరమైన ఎండిపోయిందా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ వ్యాప్తంగా రైతులతోపాటు యువకులంతా బిఆర్ఎస్ పార్టీ వైపే చూస్తున్నారని, రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో తప్పక కాంగ్రెస్ కు గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నియామక పత్రాలు ఇచ్చి తాము ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెలు శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ కరీంనగర్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ తో పాటు నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, మార్చి 23 (నినాదం న్యూస్)**
హుజురాబాద్ పట్టణానికి చెందిన పంజాల తిరుపతి గౌడ్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని స్థానిక శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి శనివారం రోజున పరామర్శించారు. తిరుపతి గౌడ్ మృతికి సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. తిరుపతి గౌడ్ సామిల్ యజమానిగా మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. తిరుపతి గౌడ్ సోదరుడు పంజాల కుమారస్వామితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వెంట స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## మాల్ ప్రాక్టీస్‌కు తావు లేకుండా పరీక్ష నిర్వహించాలి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



**జగిత్యాల, మార్చి 23 (నినాదం న్యూస్)**
జిల్లాలో పదవ తరగతీ వార్షిక పరీక్షలు పకడ్బందీగా, మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శనివారం రోజున పట్టణంలోని పాత బస్ స్టాండ్ వద్ద గల గౌతం మాడల్ పాఠశాల, శ్రీ చైతన్య పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట జిల్లా విద్య శాఖాధికారి జగన్ మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# క్షయ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

- జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్



**జగిత్యాల, మార్చి 23 (నినాదం న్యూస్)**
క్షయ నివారణ ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని మోతే వాడ అర్బన్ హెల్త్ సెంటర్లో శనివారం ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలో ప్రతిఏటా 1900 కేసులు నమోదు అవుతున్నాయని ఈ ఏడాది మార్చి వరకు 426 కేసులు గుర్తించామని అన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, ఆకలి లేకపోవడం, జ్వరం, బరువు తగ్గడం లాంటి లక్షణాలు ఉంటే వెంటనే తెమడ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ బాధితులకు ఉచితంగా మందులు అందజేయడంతో పాటు ప్రతినెల రూ.500 పోషణ భత్యం అందిస్తున్నామని అన్నారు.దాతల సాయంతో నిక్షయ పోషణ కిట్లను నిరుపేదలకు అందిస్తున్నామన్నారు.ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ నిర్వహించారు.మధుమేహ, రక్తపోటు, హెచ్ ఐ వి డయాలసిస్ బాధితులకు క్షయ (టీబీ) వచ్చే అవకాశాలు ఎక్కువ ఉన్నందున లక్షణాలు ఉంటే త్వరగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.జిల్లా కేంద్రంలో క్షయ వ్యాధి నివారణకు సిబినాట్, ఎక్స్ రే, ఇతర పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, క్షయ వ్యాధిని త్వరితగతిన గుర్తించి సరైన చికిత్స పొందితే తక్కువ సమయంలోనే పూర్తిగా కోలుకునే అవకాశం ఉందని ఈ సందర్భంగా తెలిపారు.మొండి టీబి బాధితులకు ఏడాది నుంచి రెండేళ్ల వరకు అధునాతన మందులతో చికిత్స అందిస్తున్నామని అన్నారు. అనంతరం ఆయన క్షయ నివారణకు కృషిచేసిన సిబ్బందిని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు గీతిక, శ్రావణి, స్వాతి, డీపీపీఎం కట్ట హరీశ్, సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులున్నారు.

## ఆటో డ్రైవర్లను ఆర్థికంగా ఆదుకోవాలి



**జమ్మికుంట, మార్చి 23 (నినాదం న్యూస్)**
ఆటో బతుకుల ప్రచార రథయాత్ర గత తొమ్మిది రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతూ శనివారం జమ్మికుంటకు చేరుకోగా ఆటో డ్రైవర్లు, ఆటో ఓనర్లు ఘన స్వాగతం పలికారు. ఈ సంద్భంగా ప్రభు మాట్లాడుతూ గత తొమ్మిది రోజులుగా 22 జిల్లాలు, 1312 కిలోమీటర్లు తిరుగుతు ఆటో డ్రైవర్లను వారి బతుకులను కళ్లకు కట్టినట్లు ఆటో బతుకులు అనే సీరియల్ ద్వారా వారిని చైతన్యం చేస్తూ వస్తున్నారనీ తెలిపారు. నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పెట్టడం అభినందనీయం కానీ, ఆటోలపై ఆధారపడి బ్రతుకుతున్న ఆటో డ్రైవర్లు ఓనర్లపై తీవ్రమైన నష్టం ఏర్పడిందని, దీనికి ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోవడంతో కుటుంబాన్ని పోషించలేక భారంగా మారి వారి పిల్లలకు ఫీజులు కట్టలేక అద్దె ఇంట్లో కిరాయి కట్టలేక ఆరోగ్యం బాగా లేని వారి కుటుంబాలు మరణములను పొందడం విధిలేని పరిస్థితిలో ఆత్మహత్యలు చేసుకోవడం రాష్ట్రంలో వరసగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ప్రభుత్వం ఆదుకొని ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఆర్టీసీ డ్రైవర్లుగా ఎంపిక చేయాలని అన్నారు లేదా ప్రతి ఆటో డ్రైవర్ ఓనర్ కుటుంబాలకు వికలాంగులకు వితంతులకు వృద్ధులకు వచ్చే నెలసరి పెన్షన్ మాదిరిగా వీరికి కూడా ఇచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. జమ్మికుంటలో రోడ్ షో నిర్వహించగా, చిత్ర హీరో ఆటో రవికుమార్ మాట్లాడుతూ ఆటో కార్మికుల జీవితాలను అద్దంలో చూపెట్టే విధంగా 100 ఎపిసోడ్ల సీరియల్ తయారైందని దీనిని ఆటో కార్మికులు ఆదరించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆటో వ్యవస్థ ప్రమాదంలో పడిపోయిందని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత యూనియన్ నాయకులకు, ఆటో కార్మికుల మీద ఆధారపడి ఉందని వరకు 50 మంది అత్మ హత్యలు చేసుకున్నారని, వారికి కుటుంబాలు రోడ్డు మీద పడ్డాయని ఆవేదన వ్యక్తం చేస్తూ, వచ్చే పార్లమెంట్ ఎన్నికల ముందు బలమైన ప్రదర్శన నిర్వహించి మన శక్తిని చాటాలన్నారు. అనంతరం ఆటో బతుకులు సీరియల్ యూనిట్ చిత్ర హీరో రవి కుమార్, నటులు దార మధు, రామ్ ప్రసాద్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పబ్బు శ్రీనివాస్, అంబాల రాజు, సదరపు శంకర్, ఆటో డ్రైవర్లు అరవిందర్ స్వామి, శ్రీనివాస్, రమేష్, మల్లయ్య రాజు , సారంగం, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో కుంభాభిషేక మహోత్సవం

**జమ్మికుంట, మార్చి 23 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో కుంభాభిషేక మహోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారి యాగశాల ప్రవేశం నిర్వహించారు.. ఉదయం పూజ కార్యక్రమాలతో ప్రారంభం కాగా అంకురార్పణ గణపతి పూజ వేద స్వస్తి గురు వందనం వాస్తు పూజ నిర్వహించారు.. వేద పండితులు అగ్ని మధనం చేసి హోమగుండం జవలింప చేశారు.. మండప పూజాదులు



నిర్వహించారు.. ఈ కార్యక్రమాలు బ్రహ్మశ్రీ వెంకటేశ్వర శర్మ నేతృత్వంలో రిత్వికులు వేద పాఠనాలు సాగించారు.. స్థానిక మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు దంపతులు స్వామివారికి సారేతో స్వాగతం పలికారు.. శాస్త్ర యుక్తంగా కార్యక్రమాలన్నీ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సిరిమల్లె జయేందర్, రాజేంద్రప్రసాద్, జగదీశ్వర్, మామిడాల మనోహర్, వొల్లల దామోదర్, గర్రపల్లి శివ, రావుల శీను, టీవీఎస్ మురళి, వీర రాజు, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ స్ఫూర్తి నేటితరం యువతకు ఆదర్శం



**కరీంనగర్, మార్చి 23 (నినాదం న్యూస్)**
బ్రిటిష్ వారి గుండెల్లో రైలులా పరిగెత్తి సింహ స్వప్నమైన భగత్ సింగ్ విగ్రహాన్ని పార్లమెంట్లో నెలకొల్పానని డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిలు శ్రీకాంత్ తిరుపతి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల ఏసి అనంతరం సెమినార్ నిర్వహించారు. అనంతరం శ్రీకాంత్ తిరుపతి మాట్లాడుతూ దేశ స్వతంత్రం కొరకు ఉరి కంబాన్ని ముద్దాడిన గొప్ప పోరాట యువకిశోరం భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ అని వారు అన్నారు. దేశ స్వతంత్రం కొరకు పోరాటాలు చేసి జైలు జీవితం గడిపి అమరులైన భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశం లో తొలగించడం చాలా దురదృష్టంకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భగత్ సింగ్ స్వతంత్రం కోసం ప్రాణాలర్పించిన గొప్ప పోరాట యోధుని విగ్రహం పార్లమెంట్లో నెలకొల్పాలని వారు డిమాండ్ చేశారు. ఆయన జీవిత చరిత్రను తక్షణమే పాఠ్యాంశాలలో చేర్పించాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే భగత్ సింగ్ కు భారతరత్న అవార్డు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని వారు విమర్శించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరవింద్ డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రఘుపతి రక్తదానం ఇచ్చి రక్తదాన శిబిరం నిర్వహించామని వారు తెలిపారు. రానున్న రోజుల్లో విద్యార్థుల యువత సమస్యలపై భగత్ సింగ్ స్ఫూర్తితో సమరసిల పోరాటాలకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అరవింద్ నరేష్ పటేల్, ఉపాధ్యక్షులు రఘుపతి అంజి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఫోటో పంపిణీ

**కరీంనగర్, మార్చి 23 (నినాదం న్యూస్)**



కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారి ఫోటో పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఆర్య వైశ్యులందరం మన ఇళ్ళల్లో అమ్మవారి ఫోటో పెట్టుకోవాలని, అలాగే ప్రతి శుక్రవారం అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు. ఎవరి ఇంట్లో అయితే అమ్మవారి ఫోటో లేదో వారు పట్టణ సంఘం కార్యాలయంలో ప్రతి రోజు సాయంత్రం 5 నుండి 7 గంటలవరకు ఉచితముగా పంపిణీ చేయబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం, యువజన సంఘం పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు రాజేందర్ నగునూరి,పట్టణ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి సుద్దాల వెంకటేష్అదనపు ప్రధాన కార్యదర్శి ,కొంజర్ల శ్రీకాంత్, తో పాటు వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రధాన కార్యదర్శి కాచం రాజేశ్వర్,గౌరీ శంకర్ కాంప్లెక్స్ అభ్యుదయ సంఘం అధ్యక్షులు రాచమల్ల భద్రయ్య, గణేష్ నగర్ అభ్యుదయ సంఘం అధ్యక్షులు కోలిపాక శ్రీనివాస్, మారుతి నగర్ అభ్యుదయ సంఘం అధ్యక్షులు యంసాని అశోక్, భారత్ టాకీస్ అభ్యుదయ సంఘం ప్రధాన కార్యదర్శి రెగురి మారుతి మరియు ఆర్య వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## చల్లూరులో ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య

**జమ్మికుంట, మార్చి 23 (నినాదం న్యూస్)**



వీణవంక మండలం చల్లూరు గ్రామంలో గుర్రం రాజు (30) అనే యువకుడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు వీణవంక ఎస్ఐ తోట తిరుపతి ఒక ప్రకటన లోతెలిపారు. చల్లూరు గ్రామానికి చెందిన గుర్రం రాజు ఈనెల 19వ తేదీ నుండి 22వ తేదీ మధ్యలో ఇంట్లో ఎవరు లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్ కు రివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తండ్రి గుర్రం మొగిలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. గ్రామస్తులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు రాజు గత కొద్ది రోజులుగా అతని భార్య అతనితో కలిసి ఉండడం లేదని అదే మనసులో పెట్టుకొని మానసికంగా కృంగిపోయి ఆత్మహత్య చేసుకుని ఉంటాడని తెలిపారు. గత మూడు రోజులుగా రాజు గ్రామములో ఉంటున్న తమ దగ్గరికి రాకపోవడంతో రాజు ఉంటున్న ఇంటికి వెళ్లి చూసేసరికి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసిందని నాలుగు రోజులుగా రాజు మృతదేహం ఉరి వేసుకొని ఉండడంతో ఎండ వేడికి బాడీ నుండి దుర్వాసన రావడం మొదలైందని స్థానికులు పోలీసులు తెలిపారు.

## ఘనంగా భగత్‌సింగ్ 93వ వర్ధంతి వేడుకలు




**జమ్మికుంట, మార్చి 23 (నినాదం న్యూస్)**
హుజురాబాద్ పట్టణ కేంద్రంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ మాట్లాడుతూ.. భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ ముష్కరులను ఎదిరించి పోరాడి దేశానికి స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడడాని పేర్కొన్నారు. భగత్ సింగ్ జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని భగత్ సింగ్ కి భారతరత్న అవార్డు ఇవ్వాలని ట్యాంక్ బండ్ పై భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని కోరారు. నేటి విద్యార్థి లోకం భగత్ సింగ్ ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, మండల కార్యదర్శి జూపక శివమణి, మండల అధ్యక్షులు దొమ్మాటి వేణుగోపాల్, అరుణ్, కుమార్ రాఘవ, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమాయత్తం కోసం నగర కాంగ్రెస్ సమావేశం

**కరీంనగర్, మార్చి 23 (నినాదం న్యూస్)**



పార్లమెంట్ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలని బూత్ స్థాయిలో చురుకైన అయిదుగురు సభ్యులకు అవకాశం కల్పించి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లాలని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.నగర కాంగ్రెస్ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు డివిజన్ ఇంఛార్జ్ లు నగర కమిటీ తో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని బూత్ లలో మూడు రోజులలో చురుకైన అయిదుగురు సభ్యులను నియమించాలని ఆరు గ్యారంటీల అమలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే దేశంలో కూడా ప్రజా పాలన వస్తుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు ఇంకా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి ఓటు బ్యాంక్ గా మార్చుకోవాలని నరేందర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో కొరివి అరుణ్ కుమార్,శ్రవణ్ నాయక్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దన్న సింగ్,జీడి రమేష్,అస్తపురం రమేష్,కమ్రొద్దిన్,మామిడి సత్యనారాయణ రెడ్డి,షబానా మహమ్మద్,ఊరడి లత,ముల్కల కవిత,ఎండి చాంద్ పాషా శేహెన్ష,పెద్దిగారి తిరుపతి,కీర్తి కుమార్ తది తరులు పాల్గొన్నారు.



# జామాకుల టీ తాగితే...

## రక్తంలో షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయా..

**జామాకులతో లాభాలు..**

జామకాయలు, జామపండ్లు.. ప్రతి సీజన్‌లోనూ దొరికే పండ్లలో ఈ జామపండ్లు ఒక్కటి. ఇందులోని ఔషధ గుణాల కారణంగా ఇన్సులిన్ లెవల్స్ బెటర్‌గా మారతాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం జామాకులని టీ చేసి తాగడం వల్ల ఇన్సులిన్ లెవల్స్ సరిగ్గా మారతాయి. దీనికి కారణం జామాకుల్లోని ఫ్లేవనాయిడ్స్, టానిన్స్, పాలీఫెనాల్స్ సమ్మేళనాలు. ఇవన్నీ కూడా రక్తంలో చక్కెర స్థాయిలని కంట్రోల్ చేస్తాయి.





**ఇన్సులిన్ సమర్థవంతంగా..** అధ్యయనాల ప్రకారం జామాకులు కూడా ఇన్సులిన్ సెన్సెటివిటీని పెంచుతాయి. దీని వల్ల శరీరం ఇన్సులిన్ సమర్థవంతంగా ఉపయోగించుకునేలా చేస్తుంది. మెరుగైన ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగైన బ్లడ్ షుగర్ కంట్రోల్ అవుతాయి.

**రక్తంలో చక్కెర స్థాయిలు..** ఈ జామాకుల టీ తాగడం



వల్ల జీర్ణ వ్యవస్థ నుండి చక్కెర శోషణని సమర్థవంతంగా తగ్గిస్తుంది. దీని వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉంటాయి.

యాంటీ ఆక్సిడెంట్స్.. ఈ జామాకుల్లో యాంటీ ఆక్సిడెంట్స్ ప్యాంక్రియాటిక్ కణాలను ఆక్సీకరణ ఒత్తిడి నినుండి రక్షించడంలో సాయపడతాయి. ప్యాంక్రియాస్ ఇన్సులిన్ ఉత్పత్తిలో కీ రోల్ పోషిస్తుంది. ప్యాంక్రియాస్ కణాలను రక్షించడం వల్ల కూడా రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గేందుకు హెల్ప్ అవుతాయి.

**గమనిక:** నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# అర్ధరాత్రి ఆకలి వేస్తుందా...?

అర్ధరాత్రి చాలామందికి ఆకలి వేస్తూ ఉంటుంది. మధ్యరాత్రి పూట ఆకలి తట్టుకోలేక.. జంక్ ఫుడ్, ఫ్రైడ్ ఫుడ్, చిప్స్, ఫ్రైడ్స్ తినేస్తూ ఉంటారు. బరువు తగ్గాలనుకునేవారి.. ఇది మరింత సవాలుగా మారుతుంది. అర్ధరాత్రి ఆకలి.. వారి వెయిట్ లాస్ టార్గెట్‌కు ఆటంకం కలిగిస్తుంది. అయితే, ఈ కోరికలను పరిష్కరించడానికి మీకు సరైన మార్గం తెలిస్తే, మీరు ట్రాక్‌లో ఉండవచ్చు. అర్ధరాత్రి తిండి కోరికలను కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడే హెల్తీ చిట్కాలను ప్రముఖ పోషకాహార నిపుణురాలు నమామి ఆగర్వాల్ తన ఇన్‌స్టాగ్రామ్ పేజ్‌లో షేర్ చేశారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

**ప్రొటీన్ రిచ్ డిన్నర్ తీసుకోండి..**

అర్ధరాత్రి ఆకలి వేయకుండా ఉండటానికి.. డిన్నర్‌లో ప్రొటీన్ రిచ్ ఆహారం తీసుకోవాలని నమామి అగర్వాల్ అన్నారు. ప్రొటీన్ కడుపును ఎక్కువ సేపు నిండుగా ఉంచుతుంది, కడుపుకు సంపూర్ణత భావాన్ని ప్రోత్సహిస్తుంది. ప్రొటీన్ త్వరగా ఆకలి వేయకుండా నియంత్రిస్తుంది. ప్రొటీన్ శరీరానికి ఇంధనంలా పనిచేస్తుంది, అలాగే ఆకలి కోరికలను



ప్రేరేపించే ఇన్సులిన్ క్రాష్‌లను నివారిస్తుంది. మీకు అర్ధరాత్రి ఆకలి వేయకుండా.. డిన్నర్‌లో ప్రొటీన్ రిచ్ ఫుడ్స్ తీసుకోండి.

**పోర్షన్ కంట్రోల్...** అర్ధరాత్రి ఆకలిగా ఉన్నప్పుడు చాలామంది చిరుతిండ్లు తీసుకుంటూ ఉంటారు. అయితే, మీరు తెలివిగా అల్పాహారం తీసుకోవాలి. మీరు తీసుకునే పోర్షన్‌పై శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. మీ స్నాక్స్‌ను ప్లేట్‌లో వేసుకుని తినండి. ఇలా చేస్తే.. ఎంత తింటున్నారు అనే లెక్క ఉంటుంది. ఇది అతిగా తినడాన్ని నిరోధిస్తుంది. మీరు ప్యాకెట్‌లో స్నాక్స్ తింటుంటే.. ఎంత తింటున్నారో అర్థం కాదు.

**సంతృప్తికరమైన కొవ్వులు తీసుకోండి...** ఆకలి బాధలను తక్షణమే అధిగమించడానికి మీరు ఎప్పుడైనా, ఎక్కడైనా తినడానికి అనువుగా ఉండే నట్స్‌ను ఎంచుకోండి. బాదం, పిస్తా, గుమ్మడి గింజల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి మిమ్మల్ని సంతృప్తికరంగా ఉంచుతాయి. మీకు **అర్ధరాత్రి తరచు ఆకలి వేస్తుంటే... నిద్రపోయే ముందు కొన్ని నట్స్ తినండి...**

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

అవని

## చికెన్ కీమా సాండ్‌విచ్

తయారీ విధానం కావలసిన పదార్థాలు



**చికెన్ కీమా:** ఒక కప్పు, బ్రెడ్ ముక్కలు: ఆరు, నూనె: ఒక టేబుల్ స్పూన్, ధనియాల పొడి: ఒక టీస్పూన్, కారం: ఒక టీస్పూన్, ఉప్పు: తగినంత, గరం మసాలా: ఒక టీస్పూన్, ఉల్లిగడ్డ తరుగు: ఒక కప్పు, చీజ్ ట్కస్లెస్‌లు: మూడు, చిల్లీ సాస్: ఒక టీస్పూన్.

కెన్ కీమా సాండ్‌విచ్ తయారీ విధానం

ముందుగా ఒక గిన్నెలో నూనె వేడి చేయాలి. అందులో ఉల్లిగడ్డ తరుగు వేయించాక, చికెన్ కీమా వేసి ఐదు నిమిషాలు మగ్గనివ్వాలి. తర్వాత కారం, ధనియాల పొడి, గరం మసాలా, ఉప్పు కలపాలి. రెండు నిమిషాల తర్వాత చిల్లీ సాస్‌తోపాటు కొన్ని నీళ్లు పోసి మంట ఎక్కువ చేయాలి. మిశ్రమంలో నీరంతా ఆవిరయ్యాక దింపేయాలి. ఆపైన టోస్ట్ చేసుకున్న బ్రెడ్ ముక్కపై చీజ్ ట్కస్లెస్ పెట్టాలి, దానిపై చికెన్ కీమా వేయాలి. మరో బ్రెడ్ ముక్కను కప్పి పెట్టి సర్వ్ చేసుకోవాలి.

## కొబ్బరి బూరెలు



**కావలసిన పదార్థాలు...** బియ్యం: రెండు కప్పులు, పచ్చికొబ్బరి: అర కప్పు, బెల్లం: ఒకటిన్నర కప్పు, నువ్వులు: పావు కప్పు, వంటసోడా: అర టీస్పూన్, యాలకుల పొడి: ఒక టీస్పూన్, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం...** ముందుగా బియ్యాన్ని బాగా కడిగి రోజంతా నాన బెట్టాలి. నీళ్లు వంపిన బియ్యాన్ని ఆరబెట్టి పిండి పట్టుకుని జల్లించాలి. మందపాటి గిన్నెలో బెల్లం ముదురుపాకం పట్టుకోవాలి. తర్వాత ఆ గిన్నెను దింపి యాలకుల పొడి, వంటసోడా, నువ్వులు, పచ్చికొబ్బరి వేసి కొద్దికొద్దిగా పిండి వేస్తూ బాగా కలపాలి. పిండి ఆరిపోకుండా మూతపెట్టి కొంచెం కొంచెం తీసుకుంటూ బూరెలు ఒత్తుకోవాలి. వాటిని వేడివేడి నూనెలో కాల్చుకుంటే నోరూరించే కొబ్బరి బూరెలు సిద్ధం.

మార్కెట్

## ఐబీఏ ఛైర్మన్‌గా ఎంవీ రావు



**ముంబయి, (నినాదం న్యూస్) :** సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండీ, సీఈఓగా ఉన్న ఎంవీ రావును ది ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఏబీఏ) ఛైర్మన్‌గా ఎన్నుకు న్నారు. ఐబీఏ మేనేజింగ్ కమిటీ గురువారం సమావేశమై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ దినేశ్ కుమార్, ఇండియన్ బ్యాంక్ ఎండీ, సీఈఓ ఎస్ఎల్ జైన్, సిటీ యూనియన్ బ్యాంక్ ఎండీ, సీఈఓ ఎన్. కమకోడిలను వైస్ ఛైర్మన్లుగా ఎన్నుకుంది. బ్యాంక్ ఆఫ్ బహ్రెయిన్ అండ్ కువైట్ కంట్రీ హెడ్, సీఈఓ మాధవ్ నాయర్ను గౌరవ కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు ఐబీఏ ఒక ప్రక టనలో తెలిపింది.

### ఉల్లి ఎగుమతులపై నిషేధం పొడిగింపు.. కారణమదేనా..?!



సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర ప్రభుత్వం విదేశాలకు ఉల్లి ఎగుమతులపై నిషేధం విధించింది. ఉల్లి ధరలను కట్టడి చేయడానికి గతేడాది డిసెంబర్ నుంచి 2024 మార్చి నెలాఖరు వరకూ ఉల్లి ఎగుమతులపై నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో సదరు ఉల్లి ఎగుమతులపై నిషేధాన్ని తదుపరి నోటీసు జారీ చేసే వరకూ పొడిగిస్తున్నట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్టీ) ఓ ప్రకటనలో తెలిపింది. గతంలో ఉల్లిధరలను అదుపు చేయడానికి కేంద్రం పలు చర్యలు తీసుకున్నది. 2023 అక్టోబర్ ఎనిమిదో తేదీ నుంచి డిసెంబర్ 31 వరకూ ఉల్లి ఎగుమతులపై టన్నుకు కనీస ఎగుమతి ధర 800 డాలర్లుగా ఖరారు చేసింది. డిసెంబర్ ఎనిమిదో తేదీ నుంచి 2024 మార్చి నెలాఖరు వరకూ ఎగుమతులపై నిషేధం విధించింది. ఉల్లి ఎగుమతులపై నిషేధం అమల్లోకి రావడంతో మార్కెట్లో ఉల్లి ధరలు సగానికి దిగి వచ్చాయి. అత్యధికంగా ఉల్లి పండే మహారాష్ట్రలోని కొన్ని హోల్ సేల్ మార్కెట్లలో క్వింటాల్ ఉల్లిగడ్డల ధర గతేడాది డిసెంబర్ లో రూ.4,500 పలికితే, ఇప్పుడు రూ.1200లకు పడిపోయిందని వ్యాపారులు చెబుతున్నారు.బంగ్లాదేశ్ తోపాటు మలేషియా, నేపాల్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) తదితర దేశాలు ఉల్లిగడ్డల కోసం భారత్ పైనే ఆధార పడి ఉన్నాయి. ఆసియా దేశాలు దిగుమతి చేసుకునే ఉల్లిలో సగం వాటా భారత్‌దే.

## త్వరలో మారుతి డిజైర్ ఫేస్ లిఫ్ట్ ఆవిష్కరణ..

### ఆ మూడు కార్లతో పోటాపోటీ..?!

దేశీయ కార్ల మార్కెట్ సెడాన్ సెగ్మెంట్ లీడర్ మారుతి డిజైర్ అప్‌డేటెడ్ వర్షన్‌తో వస్తోంది. 2024 డిజైర్ ఫేస్ లిఫ్ట్ పేరుతో మార్కెట్లో ఆవిష్కరించేందుకు మారుతి సిద్ధమైంది. కొన్నేండ్లుగా సెడాన్ కార్ల విక్రయాల్లో మార్కెట్ వాటా కోల్పోతున్నది మారుతి. ఇతర కార్ల తయారీ సంస్థల నుంచి మారుతికి గట్టి పోటీ ఎదురవుతున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-ఫిబ్రవరి మధ్య 1,48,623 యూనిట్లు అమ్ముడైంది. 25 బెస్ట్ సెల్లింగ్ కార్లలో మారుతి డిజైర్ ఒకటిగా ఉంది. 2024 మారుతి సుజుకి డిజైర్ ఫేస్ లిఫ్ట్ న్యూ గ్రిల్లె, అప్ డేటెడ్ హెడ్ లైట్స్, అల్లాయ్ వీల్స్, న్యూ టెయిల్ లైట్స్, ట్వీక్డ్ బంపర్లు, 360-డిగ్రీ కెమెరా, ఎలక్ట్రిక్ సన్ రూఫ్, న్యూ ఇన్ ఫోటైన్ మెంట్ సిస్టమ్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్ తదితర ఫీచర్లు జత కలుపుతారు. మారుతి డిజైర్ ప్రస్తుతం 1.2 లీటర్ల కే-సిరీస్ డ్యుయల్ జెట్ డ్యుయల్ వీవీటీ పెట్రోల్ ఇంజిన్ తో వస్తున్నది. ఈ ఇంజిన్ 88 బీహెచ్పీ విద్యుత్, 113 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. సీఎన్జీ వేరియంట్ 76 బీహెచ్పీ, 98 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. పెట్రోల్ మోడ్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్, 5-స్పీడ్ ఏఎంటీ, సీఎన్జీ మోడల్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్లు కలిగి ఉంటుంది. ఈ కారు ఫ్యుయల్ ఎఫిషియెంట్‌గా




నిలుస్తుంది. పెట్రోల్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ లీటర్ పెట్రోల్ పై 22.4 కి.మీ, ఏఎంటీ పెట్రోల్ వేరియంట్ 22.61 కి.మీ, సీఎన్జీ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ వేరియంట్ 31.12 కి.మీ మైలేజీ ఇస్తుంది. ప్రస్తుతం మారుతి డిజైర్ రూ.6.56 లక్షల నుంచి రూ.9.39 లక్షల (ఎక్స్ షోరూమ్) మధ్య పలుకుతుంది. ఫేస్ లిఫ్ట్ వర్షన్ కారు స్వల్పంగా ఎక్కువ ధర పలికే అవకాశం ఉంది. వచ్చే ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో మార్కెట్లోకి వస్తుందని భావిస్తున్నారు. హ్యుండాయ్ ఔరా, టాటా టైగోర్, హోండా అమేజ్ కార్లతో 2024 మారుతి సుజుకి డిజైర్ ఫేస్ లిఫ్ట్ పోటీ పడుతుందని భావిస్తున్నారు.

## 27న న్యూయార్క్ ఆటోషోలో కియా ప్రీమియం సెడాన్ 'కే4' ప్రదర్శన..



దక్షిణ కొరియా కార్ల తయారీ సంస్థ కియా ఇండియా తన ప్రీమియం సెడాన్ 'కే4'ను గ్లోబల్ మార్కెట్లో ఆవిష్కరించింది. ఈ నెల 27న న్యూయార్క్ ఆటో షోలో ఈ కారును ప్రదర్శిస్తారు. ఈ ఏడాది చివర్లో అమెరికాలో 'కియా సెడాన్ కే4' సేల్స్ ప్రారంభం అవుతాయి. హోండా సివిక్, టయోటా కొరొలా, హ్యుండాయ్ ఎలంత్రా మోడల్ కార్లతో పోటీ పడుతుందని భావిస్తున్నారు. భారత్ మార్కెట్లో ఎప్పుడు ఆవిష్కరిస్తారన్న సంగతిని వెల్లడించలేదు. ప్రస్తుతం న్యూ సబ్-4 మీటర్ ఎస్‌యూవీ క్లావిస్ ఆవిష్కరించడా నికి సిద్ధం అవుతున్నది. త్వరలో కియా ఆవిష్కరించనున్న 'కియా క్లావిస్'.. ఎస్‌యూవీ సెగ్మెంట్ కార్లలో సొనెట్, సెల్టోస్ మధ్య ఉంటుందని భావిస్తున్నారు. కియా ప్రీమియం సెడాన్ 'కే4' ఎక్స్‌టీరియర్‌గా కార్నివాల్, ఈవీ9 మోడల్ కార్ల తరహాలో డిజైన్ చేస్తున్నది. ఫ్రంట్‌లో టైగర్ నోస్ గ్రిల్లె, ఇరువైపులా షార్ప్ ఎల్-షేప్డ్ వెర్టికల్ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్స్ ఉంటాయి. సైడ్లలో స్లొపింగ్ రూఫ్ లైన్ తోపాటు పొడవైన బాయ్ నెట్ ఉంటుంది. చూడటానికి కూపే తరహా లుక్ తో వస్తుంది. సీ-పిల్లర్ లో రేర్ డోర్ హ్యాండిల్, రేర్ స్మార్ట్ లుకింగ్ డైమండ్ కట్ అల్లాయ్ వీల్స్, మస్క్యులర్ హౌంచెస్, లార్జ్ గ్లాస్ ఏరియాపై ఎల్-షేప్డ్ టెయిల్ ల్యాంప్స్ ఉంటాయి. మీడియం గ్రే, స్లేట్ గ్రీన్, కాన్యాన్ బ్రౌన్, ఓనిక్స్ బ్లాక్ కలర్స్‌లో లభిస్తుంది. ఇంటీరియర్‌గా కియా 'కే4' కారు కాన్యాన్ బ్రౌన్, ఓనిక్స్ బ్లాక్, మీడియం గ్రే తోపాటు క్యాబిన్‌లో ఫ్రెష్ స్లేట్ గ్రీన్ థీమ్ తో వస్తుంది. డాష్ బోర్డు మధ్యలో డ్యుయల్ స్క్రీన్ డిస్ ప్లే , రోటరీ డయల్‌పై ఫిజికల్ బటన్స్, మోడర్న్ లుక్‌తో టూ-స్పోక్ స్టీరింగ్ వీల్, డ్రైవర్ సైడ్ డోర్, ప్యాసింజర్ డోర్ వేర్వేరు కలర్ కాంబినేషన్లలో ఉంటాయని భావిస్తున్నారు.

## ఏఐ బ్యాక్డ్ కెమెరా ఫీచర్లతో శాంసంగ్ ల్యాప్‌టాప్ గెలాక్సీ బుక్ 4..

దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ మేజర్ శాంసంగ్ తన శాంసంగ్ గెలాక్సీ బుక్ 4 లాప్‌టాప్‌ను భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. 15.6-అంగుళాల ఫుల్ హెచ్డీ ఎల్ఈడీ స్క్రీన్ గల ఈ లాప్‌టాప్..రెండు రంగుల వేరియంట్లలో లభిస్తుంది. గత నెలలో శాంసంగ్ గెలాక్సీ బుక్ 4 ప్రో శాంసంగ్ గెలాక్సీ బుక్ 4 360 శాంసంగ్ గెలాక్సీ బుక్ 4 ప్రో 360లాప్‌టాప్‌లను ఆవిష్కరించింది. ఫోటో రీమాస్టరింగ్ లేదా వీడియో ఎడిటింగ్ వంటి పలు టాస్క్‌ల నిర్వహణకు ఏఐ-బ్యాక్డ్ ఫీచర్లు ఉన్నాయి. శాంసంగ్ వెబ్‌సైట్‌లో లిస్టింగ్ ప్రకారం శాంసంగ్ గెలాక్సీ బుక్ 4 లాప్‌టాప్ 8జీబీ ర్యామ్ విత్ ఇంటెల్ కోర్ 5 సీపీయూ ప్రాసెసర్ ధర రూ.70,990, 16 జీబీ ర్యామ్ విత్ ఇంటెల్ కోర్ 5 సీపీయూ ప్రాసెసర్ గల లాప్‌టాప్ ధర రూ.75,990 పలుకుతుంది. ఇంటెల్ కోర్ 7 సీపీయూ గల శాంసంగ్ గెలాక్సీ బుక్ 4 లాప్‌టాప్ విత్ 16 జీబీ ర్యామ్ ధర రూ.85,990 పలుకుతుంది. అన్ని వేరియంట్ల లాప్‌టాప్‌లు గ్రే, సిల్వర్ కలర్ ఆప్షన్లలో లభిస్తాయి. శాంసంగ్ ఇండియా వెబ్‌సైట్, లీడింగ్ ఆన్‌లైన్ స్టోర్లు, సెలెక్టెడ్ రిటైల్ స్టోర్లలో ఈ లాప్‌టాప్‌లు లభిస్తాయి. కస్టమర్లకు సెలెక్టెడ్ బ్యాంక్ క్రెడిట్/ డెబిట్ కార్డుల ద్వారా కొనుగోలు చేసిన వారికి రూ.5000 వరకు క్యాష్ బ్యాక్ లేదా రూ.4000 విలువైన అప్ గ్రేడ్ బోనస్, విద్యార్థులకు అదనంగా 10 శాతం డిస్కౌంట్ అందుతుంది. కొనుగోలు దారులు 24 నెలల పాటు నో-కాస్ట్ ఈఎంఐ ఆప్షన్ ఎంచుకోవచ్చు. శాంసంగ్ గెలాక్సీ బుక్ 4 లాప్‌టాప్ 15.6-అంగుళాల ఫుల్-హెచ్డీ ఎల్ఈడీ యాంటీ గ్లేర్ స్క్రీన్ కలిగి ఉంటుంది. ఇంటెల్ కోర్ 7 ప్రాసెసర్ 150యూ సీపీయూ విత్ 16 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ ఎన్వీఎంఈ ఎస్ఎస్డీ స్టోరేజీ కెపాసిటీ కలిగి ఉంటుంది. ఈ స్టోరేజీ కెపాసిటీని ఒక టిగా బైట్ వరకూ పెంచుకోవచ్చు. ఈ లాప్‌టాప్‌లో విండోస్ 11 హోం వర్షన్ ప్రీ-ఇన్‌స్టల్ చేయొచ్చు.శాంసంగ్ గెలాక్సీ బుక్ 4 లాప్‌టాప్‌లో ఏఐ-బ్యాక్డ్ ఫోటో రీమాస్టర్ టూల్ ఉంటుంది. ఇది పాత ఫోటోలను రీస్టోర్ చేయడానికి, తక్కువ క్వాలిటీ గల ఫోటోలను డెవలప్ చేయడానికి, అనవసర లైట్, షేడ్ తొలగించడానికి ఫోటో రీమాస్టర్ టూల్ ఉపకరిస్తుంది. ఇందులో ఇన్ బిల్ట్ గెలాక్సీ వీడియో ఎడిటర్ ఉంటుంది. శాంసంగ్ గెలాక్సీ బుక్ 4 లాప్‌టాప్‌తోపాటు మెరుగైన వెబ్ కామ్ క్వాలిటీ కోసం కెమెరాగా శాంసంగ్ గెలాక్సీ స్మార్ట్ ఫోన్లను వాడొచ్చు. ఇందులో 720పీ ఇన్ బిల్ట్ కెమెరాకు బదులు శాంసంగ్ గెలాక్సీ స్మార్ట్ ఫోన్ పై గల కెమెరా సెన్సర్ ను వెబ్ కామ్ గా వాడతారు.శాంసంగ్ గెలాక్సీ బుక్ 4 లాప్ టాప్ 45 వాట్ల చార్జింగ్ మద్దతుతో 54డబ్ల్యూహెచ్ బ్యాటరీ ఉంటుంది. ఈ లాప్ టాప్ వై-ఫై 6, బ్లూటూత్ 5.2 కనెక్టివిటీ కలిగి ఉంటుంది. సెక్యూరిటీ కోసం ఫింగర్ ప్రింట్ రీడర్ కూడా ఉంటది.



## నీటి ఎద్దడి నివారణకు పటిష్ట చర్యలు

### -మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్





**సుల్తానాబాద్, మార్చ్ 23 (నినాదం న్యూస్):** వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటిఎద్దడి రాకుం డా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని మున్సి పల్ కమి షనర్ కట్ల వేణుమాధవ్ స్పష్టం చేశా రు.ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అశోక్ నగర్ గట్టేపల్లి రోడ్డు లో గల మం చినీ టి బావిని,బాలికల ఉన్నత పాఠశాల జూని య ర్ కళాశాల,ఆర్ అండ్ బి లో గల మంచి నీ టి ట్యాంకులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవికాలంలో మున్సిపల్ ప్రజల కు త్రాగునీటి ఎద్దడి రాకుండా పటిష్ట చర్యలు చే పట్టామని,పైప్ లైన్ లీకేజీ లు ఏర్పడితే వెంటనే మరమ్మతులుచేపడుతున్నామని అన్నారు. అ లాగే త్రాగునీరు ట్యాంకు ద్వారా ఎన్ని కాలనీ ల కు నీరు సరఫరాజరుగుతుందని తెలుసుకున్నా రు.ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ ద్వారా శుభ్రప రుస్తూ స్వచ్ఛమైన త్రాగు నీరును అందించే దిశ గా చర్యలు చేపట్టామని తెలిపారు.అనంతరం గ ట్టెపల్లి మానేరువాగు,అశోక్ నగర్ ఓ హెచ్ ఎస్ ఆర్ బావిని సందర్శించి మంచినీటి సరఫరాను పరిశీలించారు.ఈ కార్యక్రమం లో పి హెచ్ ఓ ఎ స్పీ శ్రీనివా్రసావు ఈ ఈ పిహెచ్ సంపత్ రావు మి షన్ భగీరథ ఏ ఈ సంపత్ మున్సిపల్ ఏ ఈ స తీష్ పలువురు పాల్గొన్నారు.అలాగే మున్సిపల్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ భాస్కరాచారి తో కలసి వార్డ్ ఆఫీసర్లకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో తమకు కేటాయించిన వార్డులలో ఎలాంటి మంచినీటి సమస్యలు ఉన్న రోజు వా రీగా పరిశీలించి తెలుపాలని అన్నారు.

## నర్సరీ మొక్కల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### -మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు



**సుల్తానాబాద్, మార్చి 23(నినాదం న్యూస్):** నర్సరీలోని ప్రతి మొక్క సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిప ల్ చైర్ పర్సన్ గాజుల ల క్ష్మి రాజమల్లు మున్సిపల్ సిబ్బందికి సూచించా రు.ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని మార్కండేయ కాలనీ లోగల నర్సరీని కౌన్సిలర్ తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా చైర్ ప ర్సన్ మాట్లాడుతూ రానున్నవర్షాకాలంనేపథ్యం లో హరితహారం పకడ్బందీగా నిర్వహించేందు కు నర్సరీలోని ప్రతి మొక్క సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.అలాగే నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించి ప్రస్తుతం వే సవికాలం మొక్కలకు ప్రతిరోజు నీరుపోసి సంర క్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్య క్ర మంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు స మత కృష్ణ,కౌన్సిలర్లు కూకట్ల గోపి,చింతల సునీ త రాజు,దున్నపోతుల రాజయ్య,నిషాద్ రఫీక్ నర్సరీ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కళాశాల వార్షిక క్రీడా, సాంస్కృతిక దినోత్సవ వేడుకలు




**మంథని మార్చి 23 (నినాదం న్యూస్):** మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఘనంగా కళాశాల వార్షిక క్రీడా సాంస్కృతిక దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.డి. తాహెర్ హుస్సేన్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థిని విద్యార్థులు అందరూ ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించడానికి నిరంతరం శ్రమించాలని ఆ విధంగా శ్రమించినట్లయితే విజయం తప్పక వరిస్తుందని, చదువుతోపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకున్నట్లయితే ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కళాశాల సి.పి.డి.సి సెక్రటరీ మాదాడి ప్రభాకర్ రెడ్డి, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కొండేల మారుతి, ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర మంథని బాటని అధ్యాపకురాలు మయూరిలు మాట్లాడుతూ తాము ఎల్లప్పుడూ కళాశాల అభివృద్ధికి తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని తెలియజేశారు. తదనంతరం కళాశాలలో నిర్వహించిన వివిధ క్రీడా సాంస్కృతిక అంశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలతో కళాశాల ప్రాంగణం హోరెత్తింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఐ.క్యు.ఏ.సి కోఆర్డినేటర్ కృష్ణ, అకాడమిక్ కోఆర్డినేటర్ పరిషయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ, గ్రంథ పాలకులు డాక్టర్. భరత్ , అధ్యాపకులు సతీష్, అమర్నాథ్ ,ముకుందం, మానస ,రజిత బోధనేతర సిబ్బంది అశోక్ ,శ్రీనివాస్ సుధాకర్ ,ముజాహిద్ ,రాజు దుర్గరాజు ,సురేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం




**మంథని మార్చి 23 (నినాదం న్యూస్):** మంథని పట్టణంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో శనివారం మంథని ఆర్డీవో హనుమా నాయక్ చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని కార్యాలయంకి వచ్చే ప్రజలకు త్రాగునీటి విషయంలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా వుండాలని చల్లని మంచినీరు సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు, కార్యాలయంకు వచ్చే వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ ఏ వో తూము రవీందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

- ప్రాజెక్టుల గేట్లు తెరిచి రైతులను ఆదుకోవాలి
- జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



**మంథని మార్చి 23 (నినాదం న్యూస్):** ఎల్లంపల్లి, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల్లో నీళ్లున్నా ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించకుండా పంటలు ఎండబెడుతున్న ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. శనివారం మంథని మండలం సూరయ్యపల్లి శివారులో ఎండిపోయిన పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల నీళ్లు తరలించుకుపోతున్నారని, స్థానిక రైతులకు చుక్క నీళ్లు ఇవ్వడం లేదని అప్పటి ప్రభుత్వాన్ని బదానం చేసిన కాంగ్రెస్ నాయకులు, పాలకులు ఈనాడు వాళ్ల ప్రభుత్వంలో నీళ్ల వాటాను ఎందికస్తలేరని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సాగునీటి ఇబ్బందులు ఉండవని చెప్పిన నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత యాసంగికి నీళ్లు ఇవ్వకుండా రైతులను మోసం చేశారని ఆయన విమర్శించారు. ఇటీవల కురిసిన వడగండ్ల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినట్లుగానే నీళ్ల రాక పంటలు ఎండిన రైతులకు సైతం నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు నీళ్ల కోసం రోడ్డు ఎక్కిన చరిత్ర లేదని, చివరి ఆయకట్టుకు నీళ్లు అందించి పంటలను కాపాడిన చరిత్ర మాదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెట్లు తెరిచామని, ఎవరైనా పార్టీలోకి చేరవచ్చని ప్రకటనలు చేస్తున్న పాలకులు రైతులకు భరోసా కల్పించేలా ప్రాజెక్టుల గేట్లు తెరువాలని ఆయన హితవు పలికారు. ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రైతులకు పెట్టుబడి సాయం, నీళ్లు ఇచ్చి ఆదుకున్నాడని, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం రైతుల గురించి ఆలోచన చేయాలని, ఎండిన పంటలకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తగరం శంకర్ లాల్, మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్, నాయకులు ఆకుల కిరణ్ , మాచిడి రాజు గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు

# మంథనిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**మంథని మార్చి 23( నినాదం న్యూస్):** వచ్చే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా శాంతి భద్రతలను నెలకొల్పే సందర్భంగా శనివారం మంథని అంబేడ్కర్ చౌరస్తా నుండి పురవీధుల గుండా గోదావరిఖని ఏసిపి మడత రమేష్ ఆధ్వర్యంలో మంథని పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. మంథని పట్టణంలోని ప్రధాన కూడలిలో, పలు వీధుల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి మడత రమేష్ మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛ యుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. యువత సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టరాదన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. బాధ్యతాయుతంగా ప్రతి పౌరుడు ఓటు వేసి ప్రజాస్వామ్య నిర్మాణంలో పాల్పంచుకోవాలని హితవు పలికారు. ఓటు వేసే క్రమంలో ఎటువంటి ప్రలోభాలకు లొంగకూడదని ఆయన కోరారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా యువతను ఆయన కోరారు. శాంతి భద్రతల కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణలో శాంతిభద్రతలు నెలకొల్పడంలో పౌరులు పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని సిఐ వెంకటేశ్వర్లు, మంథని ఎస్సైలు వెంకటకృష్ణ, రాణివర్మ,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు



**మంచిర్యాల ప్రతినిధి మార్చి 23 (నినాదం న్యూస్):** స్వేచ్ఛాయుత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికలు జరిగేలా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ అన్నారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో బెల్లంపల్లి డివిజన్ ఎసిపి ఆధ్వర్యంలో బెల్లంపల్లి డివిజన్ పోలీస్ సిబ్బంది,కేంద్ర బలగాలు కలిసి తిలక్ స్టేడియం నుండి రైల్వే స్టేషన్ సుమారు 3కిలో మీటర్ ల వరకు ఎన్నికల కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి ఎసిపి,కేంద్ర బలగాల ఇంచార్జి ఎకె పాండే మాట్లాడుతు.2024 పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా,ప్రశాంత వాతావర ణంలో ఎన్నికలు నిర్వహించడానికి, ప్రజలు తమ అమూల్యమైన ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా రాజ్యాంగబద్ధంగా వచ్చిన తమ అమూల్యమైన ఓటు హక్కును నిర్భయంగా వినియో గించుకోవాలని కవాతు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించమ న్నారు.ఎన్నికల కోడ్ సమయంలో ఎన్నికల నియమాలు పాటించకు ండా ఇష్టానుసారంగా ప్రజలకు ఇబ్బంది కలిగించే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుటామని వారు అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించిన వారిని ఉపేక్షించేది లేదని అన్నారు.ప్రతి ఒక్కరు ఎన్నికల కోడ్ పాటించాలని ఎన్నికల కోడ్ ఉల్లంగించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి డివిజన్ సిఐ లు దేవయ్య,అఫ్జలొద్దీన్,కుమార స్వామి,ఎస్ఐ లు డి రమేష్,నరేష్,సురేష్,రమేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాస పక్షోత్సవాలు




**మంచిర్యాల ప్రతినిధి మార్చి 23 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి మండలం కన్నాల సెక్టర్ పరిధిలోని గంగారం నగర్ లోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషణ మాస పక్షోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ప్రభావతి మాట్లాడుతు మహిళలు పరిసరాల పరిశుభ్రత,వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని తెలిపారు.అదెవిధంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా కో ఆర్డినేటర్ జి సౌజన్య మాట్లాడుతు మహిళా సాధికారతా కేంద్రం లక్ష్యాలను వివరించారు.మహిళ బచావో,బేటి పడావో స్కీమ్ లక్ష్యాలను తెలియజేసారు.ఆడపిల్లల ప్రాముఖ్యతను పెంచాలని,మహిళలు తన రోజు వారి ఆహరంలో ఒక పూటైన చిరుధాన్యాలతో కూడిన బోజనం తీసుకోవాలని సూచించారు.జెండాక్ స్పెషలిస్ట్ విజయ మాట్లాడుతు బాల్య వివాహాలు చేయడం నేరం అని, అందువలన జరిగే నష్టాలను వివరించారు.మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల కోసం జిల్లాల్లో సఖీ కేంద్రాలు పనిచేస్తున్నాయని వారి 24 గంటల సేవలను వినియోగియుకోవాలని సూచించారు. మహిళలు ఎమైనా సమస్యలు ఎదుర్కోన్నట్లైతే మహిళా హెల్ప్ లైన్181కు కాల్ చేయాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు,హెల్పర్లు, గర్భవతులు,బాలింతలు,మహిళలు,కిషోర బాలికలు పాల్గోన్నారు.

# మంచిర్యాలలో జర్నలిస్టు డిమాండ్స్ డే నిరసన




**మంచిర్యాల ప్రతినిధి మార్చి 23 (నినాదం న్యూస్):** జర్నలిస్టుల సంక్షేమాన్ని,మీడియా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రప్రభుత్వ వైఖరిని నిరసిస్తు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం ముందు టీయూడబ్ల్యూజే (ఐజేయు) మంచిర్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆందోళన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా టియుడబ్ల్యూజె ఐజేయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేగ సత్యం,పింగిళి సంపత్ రెడ్డి లు మాట్లాడుతు టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలో జిల్లా జర్నలిస్ట్ డిమాండ్స్ డే సందర్భంగా కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆందోళన చేపట్టామని తెలిపా రు.జర్నలిస్టులకు సంబంధించిన ప్రధానమైన 3డిమాండ్లను పరిష్కరించాలని పేర్కొన్నారు. మీడియా రంగంలో డిజిటల్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా వచ్చిన నేపథ్యంలో కొత్తగా మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టుల భద్రత,స్వేచ్ఛ కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం ఒక చట్టం తేవాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్న మీడియాకు అన్ని రాజకీయ పార్టీలు నాయకులు మద్దతు ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐజేయు కౌన్సిల్ మెంబర్ కాచం సతీష్,జర్నలిస్టులు ఎస్ రాజేశ్వర్,కె నారాయణ రెడ్డి,జనార్ధన్,కృష్ణ,కిషోర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రుయువ కేంద్రం ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన సదస్సు



**మంథని మార్చి 23( నినాదం న్యూస్):** కరీంనగర్ నెహ్రు యువ కేంద్రం, యువ భారత్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన సదస్సు నిర్వహించారు. శనివారం మంథని మండలం మల్లెపల్లి గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటర్ అవేర్ నెస్ డ్రైవ్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తాహీర్ హుస్సేన్ యువతను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ యువత ఓటు హక్కును భాధ్యతగా వినియోగించుకోవాలని సూచించారు. సరైన ఓటుతోనే దేశాభివృద్ధి, దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రు యువకేంద్రం కరీంనగర్ డివైవి వెంకట రాంబాబు, కళాశాల అధ్యాపకులు, జాతీయ యువజన వాలంటీర్ కన్నూరి అనిల్, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఆశా వర్కర్‌గా విజయ



**మంథని మార్చి 23 (నినాదం న్యూస్):** ముత్తారం మండలం పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఆశా వర్కర్ గా విధులు నిర్వహిస్తున్న విజయ ను ఉత్తమ ఆశ వర్కర్ గా ఎంపిక చేశారు. ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించి శనివారం రోజున విజయ ను పెద్దపెల్లి జిల్లా వైద్య అధికారి ప్రమోద్ కుమార్ చేతుల మీదుగా సత్కరించి ప్రశంస పత్రం అందజేశారు. విజయ ఎంపిక పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## గర్రెపల్లిలో క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవ ర్యాలీ

### -పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ అనుదీప్



**సుల్తానాబాద్, మార్చి 23 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండ లం గర్రెపల్లి గ్రామంలో శని వారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్స వా న్ని పురస్కరించుకొని పి.హెచ్.సి.గర్రెపల్లి వైద్యా ధికారి డాక్టర్ అనుదీప్ ఆధ్వర్యంలో ర్యాలీ ని ర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు టీ. బి. వ్యాధి లక్షణాలు,నివారణ పై అవగాహన కల్పించి, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న చికి త్స విధానం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రజలు పాల్గొ న్నారు.

## అక్రమ మద్యం, డబ్బు, పంచకుండా ఎన్నికలు నిర్వహించేలా చూడాలి

### – ఇచ్చోడలో సిఆర్పిఎఫ్ అధికారులతో ఫ్లాగ్ మార్చ్

**బోథ్, మార్చి 23(నినాదం న్యూస్):** ఆదిలాబాద్ జిల్లా నందు ప్రశాంత వాతావరణంలో పార్లమెంటు ఎన్నికలను నిర్వహించడానికి, ప్రజలు నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవడానికి, ఫ్లాగ్ మార్చ్ నిర్వహించబడతాయని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆదిలాబాద్ జిల్లా నందు రెండవ రోజు ఇచ్చోడ మండల కేంద్రం నందు సిఆర్పిఎఫ్ అధికారులతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. మద్యం, డబ్బు, ప్రజలను ఓటర్లను ప్రోలోబం చేసే విధంగా ఉండే ఎటువంటి బహుమతులకు, మాదకద్రవ్యాలకు ఆస్కారం లేకుండా చెక్పోస్టులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల నందు కేంద్రబలగాలతో ప్రత్యేకంగా బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలకు లోనవ్వకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ డిఎస్పి సిహెచ్ నాగేందర్ తో పాటుగా సిఐ ఇచ్చోడ భీమేష్ గారు ఎస్సై నరేష్ తదితర పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

- ప్రవేట్ ఆస్పత్రులలో డింఎంహెచ్ ఓ ఆకస్మిక తనిఖీలు
- అనుమతి లేని ల్యాబ్, ఫిజియోథెరపీ, ఎక్సరే మూసివేత
- రెన్యువల్ చేయని వసంతి ఆర్థోపెడిక్ ఆసుపత్రికి రెండు రోజుల గడువు
- సిజీరియన్ శాతం ఎక్కువగా ఉన్న ఆసుపత్రుల కు నోటీసులు
- డింఎంహెచ్ఓ కోటాచలం

**కోదాడ, మార్చి 23 (నినాదం న్యూస్):** నర్సింగ్ హెూమ్ లో ఆసుపత్రిలో లింగ నిర్ధారణ పరీక్షలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని,డిఎంహెచ్ఓ కోటాచలం హెచ్చరించారు. శనివారం కోదాడ పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులను డిఎం హెచ్ఓ ఆధ్వర్యంలో ఆకస్మిక తనికి నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సిజేరియన్ కాకుండా నార్మల్ డెలివరీకి డాక్టర్లు ప్రాధాన్యత ఇవ్వాలని, లేనిపక్షంలో ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని .రెన్యువల్ చేయని వసంతి ఆర్థోపెడిక్ ఆసుపత్రికి రెండు రోజుల గడువు ఇచ్చినారు. ఆసుపత్రిలోని అనుమతి లేని లాబ్, ఫిజియోథెరపీ, ఎక్స్ రే ల్యాబ్ లను సీజ్ చేశారు. ఆసుప త్రిలోని అర్హత లేని సిబ్బందిని ఏర్పాటు చేశారని తక్షణమే అంద రిని తొలగించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ప్రతి ల్యాబ్ కు సంబంధించి క్వాలిఫైడ్ టెక్నీషియన్లు ఉండాలని సూచించారు. ఆస్పత్రిలో నిర్వహిస్తున్న మెడికల్ దుకాణాలలో ఫార్మసి స్టును ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా సిజీరి యన్ శాతం ఎక్కువగా ఉన్న 11 ప్రైవేట్ ఆసుపత్రులకు నోటీసు లు జారీ చేసినట్లు తెలిపారు. నర్సింగ్హెూమ్లు, ఆసుపత్రుల్లో ఓపీ, ఐపీ, సీ-సెక్షన్, సాధారణంతో పాటు, జనన, మరణ రికా ర్డులను నిర్వహించాలని ఆదేశించారు. బయో మెడికల్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లలో రిజిస్ట్రేషన్, బయో మెడికల్ ధ్రువపత్రాలు, ధరల జాబితా, సిటిజన్ చార్ట్ తప్పనిసరిగా డిస్ప్లే చేయాలని సూచిం చారు. గర్భిణులకు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే సిజేరియన్ ఆపరేషన్ చేయాలని, దీనికి సంబంధించి కేస్‌షీట్ తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. వారికి అవసరమైతేనే స్కానింగ్ చేయించాలని చెప్పారు. అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లను నిర్వహించే వారు గర్భిణులకు సంబంధించిన స్కానింగ్ ఫామ్-ఎఫ్‌లను ప్రతీ నెల ఐదవ తేదీన జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో అందించాలని సూచిం చారు. ఆయుర్వేద, హెూమియోపతి, యోగ, సిద్ధ, యునానీ, నాచురోపతి క్లినిక్‌లు నిర్వహించే ఆయుష్ వైద్యులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవా లన్నారు. ఈ తనిఖీలలో డిప్యూటీ డిఎంహెచ్ఓ నిరంజన్, ఎస్ఓ వీరయ్య, వెంకటరమణ, డెమో అంజయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# భగత్ సింగ్ 93వ వర్ధంతి

*గడ్డం వెంకట్... డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి*



**చౌటుప్పల్ మార్చి 23(నినాదం న్యూస్):** దేశ స్వాతంత్రం కోసం చిన్నతనంలోనే ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఉరి కంభం ఎక్కిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ 93వ వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసు పత్రిలో పండ్ల పంపిణీ సేవా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకట్, డివైఎ ఫ్ఐ మున్సిపల్ కార్యదర్శి ఎండి ఖయ్యూం పాషా మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి అతి చిన్న వయసులోనే ఉరికంబాని సైతం చిరునవ్వుతో ముద్దాడిన వీర యోధులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవులు అని వారి స్ఫూర్తితో యువత మతోన్మాదంపై పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి చరిత్రను వక్రీకరించి వీర యోధుల చరిత్రలను తప్పుగా ప్రచారం చేస్తున్నారని వారన్నారు. వీరితో పాటు కార్యక్రమంలో డివైఎఫ్ఐ మున్సిపల్ అధ్యక్షులు దేప రాజు, డివైఎఫ్ఐ నాయకులు ఎండి ఖాసిం, యానాల రాజశేఖర్ రెడ్డి, మొగుదాల గణేష్, బండారు నరసింహ, తడక మోహన్, ఉష్కాగుల రమేష్, ఆకుల ధర్మయ, కృష్ణ, ఎస్ఎఫ్ఐ మున్సిపల్ అధ్యక్ష, కార్యదర్శులు సాతిరి మనోజ్ కుమార్,దాసరి ప్రకాష్, పల్లె శివకుమార్, కిరణ్ నాయక్,మహేష్, ఫరాన్, మదు, ఆజం తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు సాఫీగా జరుగుతున్నాయి

*- రైతు శ్రేయస్సు కోసం మిల్లర్లు పనిచేస్తున్నారు*
*- మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్*



**మిర్యాలగూడ, మార్చి 23:(నినాదం న్యూస్):** రైతులకు ఇబ్బంది కలగకుండ యాసంగి దాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నామని, కేవలం ఒక రకం ధాన్యం వల్లనే ఇబ్బందులు వస్తున్నాయని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్ అన్నారు శనివారం మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటర మణ చౌదరి (బాబి) కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్ తో కలిసి కర్నాటి రమేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందవద్దని అన్ని రైస్ మిల్లులు ధాన్యం కొనడానికి సిద్ధంగా ఉన్నాయని, కొనుగోలు చేస్తున్నాయని వారు అన్నారు. రైతులు క్షేమంగా ఉంటేనే తమ పరిశ్రమ కూడ క్షేమంగా ఉంటుం దని వారు అన్నారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి దళారులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని, దళారులకు ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవకాశం ఇవ్వమని రైతులకే ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన అన్నారు. డబ్బులు అత్యవసర మున్న రైతులకు వెంటనే చెల్లిస్తున్నామని వారు అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రైతులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా సజావుగా కొనుగోలు చేస్తున్నామని, ప్రభుత్వానికి రైతులకు వారధిగారైతు శ్రేయస్సు కోసం పని చేస్తూన్నామని వారన్నారు. పెద్ద రైస్ ఇండస్ట్రీ మిర్యాలగూడ లో ఉన్నందున ప్రతిరోజు 3000 నుంచి 3500 ట్రాక్టర్ల ధాన్యం మిల్లులకు వస్తుందని, చిన్నచిన్న సమస్యలు రైతులకు వచ్చిన రైతులు మిల్లర్ల అసోసియేషన్ దృష్టికి తీసుకెళ్లిన, మిల్లర్ల దృష్టికి తీసుకెళ్లిన ఆయా సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తున్నామన్నారు. ప్రస్తుత పరిస్థితులలో రైస్ మిల్లర్లు లాభపేక్ష లేకుండా రైతులకు న్యాయం చేసేందుకు పనిచేస్తున్నాయన్నారు.

# ముస్లిం కుటుంబాలకు బాసటగా 'మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్'

*రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ కిట్ల పంపిణి అభినందనీయం - యువత సమాజ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి : హమీద్ షేక్*

**మిర్యాలగూడ, మార్చి 23(నినాదం న్యూస్):** పవిత్ర రంజాన్ మాసంలో పలు ముస్లిం కుటుంబాలకు మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు బాసటగా నిలవడం ఆదర్శనీయమని నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కొనియాడారు. రంజాన్ పండుగ సంద ర్భంగా పలు ముస్లిం కుటుంబాలకు హమీద్ షేక్ చేతుల మీదుగా రైస్ మిల్లర్లు రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ జూని యర్ కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన కార్యక్ర మంలో హమీద్ షేక్ మాట్లాడారు.

మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మానవత్వానికి, దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తున్నారని కొని యాడారు. సర్వమత సమానత్వాన్నీ, సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తూ ప్రతి ఏడాది పవిత్ర రంజాన్ మాసంలో కొన్ని ముస్లిం కుటుంబాలకు తమ వంతుగా సాయమంది స్తున్నారని అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో పలు కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేసి ఆదుకున్నారని అన్నారు. విపత్కర పరిస్థితుల్లో సహృద్భావంతో, సేవానిరతితో అనేక మంది యువతలో ఆర్యవైశ్యులు స్ఫూర్తి నింపారని అన్నారు. తాజాగా, 15 ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారని చెప్పారు. మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పాలక మండలి తరఫున హమీద్ షేక్ ముస్లిం సోదరసోదరీమణులకు పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. భక్తి శ్రద్ధలతో ప్రతీ ఒక్కరూ నెలరోజుల పాటు రంజాన్ ఉపవాస దీక్షలను చేపట్టాలని, ప్రపంచ శాంతి కోసం అల్లాను ప్రార్థించాలని కోరారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలకు శక్తివంచన లేకుండా సాయం అందిం చేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్నారైలు ముందుకు రావా లని పిలుపునిచ్చారు. యువత సమాజ సేవా కార్యక్రమాల్లో చురు కుగా పాల్గొనాలని హమీద్ షేక్ పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో మసూద్, గబ్బార్, అహ్మద్, నబీ, జానీపాషా, షబ్బీర్ పాల్గొన్నారు.



# ఓటిటి బిజినెస్‌లోకి ఎన్టీఆర్



టాలీవుడ్ స్టార్ హీరోలు సినిమాలే కాకుండా ఇతర బిజినెస్‌ల్లోకి ఎంటర్ అవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే మహేష్ బాబు, విజయ్ దేవరకొండ, అల్లు అర్జున్ థియేటర్ బిజినెస్‌లోకి ఎంట్రీ ఇచ్చి సక్సెస్ సాధించారు. అయితే తాజాగా మరో స్టార్ హీరో మూవీ బిజినెస్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఓటీటీ బిజినెస్‌లోకి ఎంటర్ అవుతున్నట్లు తెలుస్తుంది. తాజాగా ఓ ఓటీటీ సంస్థ తారక్ కు భారీ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఓటీటీకి చెందిన నిర్వహాకులు టాక్ షో ఒకటి ప్రారంభిస్తున్నామని దీనికి హోస్ట్ గా తారక్ వ్యవహరించాలని కోరినట్లు టాక్. అయితే ఈ షోకు రెమ్యునరేషన్ ఇవ్వడమా లేదా ఓటీటీలో భాగస్వామ్యం ఇవ్వడమా అనే దానిపై చర్చ జరుగుతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై తారక్ నుంచే రెస్పాన్స్ రావాల్సి ఉంది. సినిమాల విషయానికి వస్తే.. తారక్ ప్రస్తుతం కొరటాల శివతో దేవర అనే సినిమా చేస్తున్నాడు. ఈ చిత్ర దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా అనంతరం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నాడు తారక్

# మళ్లీ సినిమాలతో బిజీగా సాయిపల్లవి

సాయిపల్లవి నిజంగా టిపికల్ సౌతిండియన్. తను అందరిలాంటి ఆడపిల్ల కాదు. ఆమెలోని ఆత్మవిశ్వాసం.. ఆత్మగౌరవం.. నిజాయితీ.. ఆమె అందాన్ని రెట్టింపు చేస్తుంటాయి. సాటి తారలతో నిలబడితే ధృవతారగా మెరిసిపోతుంటుంది తను. అందుకే ఆమెకు అంతమంది అభిమానులు. 'గార్గి' తర్వాత సినిమాలకు విరామం ఇచ్చి, దేశంలోని పుణ్యక్షేత్రాలన్నీ తిరిగొచ్చిన ఈ బంగారుబొమ్మ.. ఇప్పుడిప్పుడే నిదానంగా మళ్లీ సినిమాలకు సైన్ చేస్తున్నది. తెలుగులో నాగచైతన్య 'తండేల్', తమిళంలో శివకార్తికేయన్ సినిమా ఇప్పటికే ఓకే చేసింది. అమీర్‌ఖాన్ కొడుకు హీరోగా రూపొందుతోన్న సినిమా ద్వారా బాలీవుడ్‌లో అరంగేట్రం చేయనున్నది. ఇక నితేశ్ తివారీ దర్శకత్వంలో రూపొందుతోన్న 'రామాయణం'లో సీతగా నటిస్తున్న విషయం తెలిసిందే. మొత్తంగా మళ్లీ సాయిపల్లవి బిజీబిజీ అయిపోయింది. ఇక అసలు విషయానికొస్తే.. నటిగా ఇప్పటికే అన్ని వర్గాల ప్రేక్షకులనూ మెప్పించిన సాయిపల్లవి, త్వరలో మెగా ఫోన్ పట్టనుందట. ఈ విషయాన్ని స్వయంగా ఆమే తెలిపింది. 'నాకు డైరెక్షన్ చేయాలనే ఆలోచన ఉంది. దానికోసం నా అభిరుచికీ, ఆలోచనకూ తగ్గట్టు ఓ కథ కూడా రాసుకుంటున్నాను. ప్రస్తుతం అది ఆలోచన మాత్రమే. మరి నా కథకు నిర్మాతలెవరో నాకే తెలియదు. నాకు తెలిశాక మీకు చెబుతా' అంటూ అందంగా నవ్వేసింది సాయిపల్లవి శంతామరై.





సినిమా నినాదం

## ఎందరికో మార్గదర్శకుడు చిరంజీవి

అభినందనలు తెలిపిన అల్లు అరవింద్



సౌత్ ఇండియా ఫిలిం ఫెస్టివల్ హైదరాబాద్‌లో వేడుకగా జరిగింది. అగ్ర కథానాయకుడు చిరంజీవి ముఖ్య అతిథిగా విచ్చేశారు. చిరంజీవికి పద్మవిభూషణ్ వచ్చినందుకుగాను సినీ ప్రముఖులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. చిరు గురించి నిర్మాత అల్లు అరవింద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ కుటుంబం నుంచి ఎంతోమంది ఇండస్ట్రీలోకి అడుగుపెట్టేందుకు బాట వేసింది ఆయనేనన్నారు. 'పవన్‌కల్యాణ్ నుంచి అల్లు శిరీష్ వరకూ.. అందరూ ఆయన వేసిన బాటలో నడుస్తూ సినీ పరిశ్రమలో కెరీర్ నిర్మించుకున్నారు. అంత పెద్ద రహదారి వేశారాయన అని అన్నారు. ఎంతో మంది యువ నటీనటులకు ఆయన స్ఫూర్తిగా నిలిచారన్నారు. చిరంజీవి సినీ కెరీర్, ఆయన ఎదుర్కొన్న సవాళ్లపైనా మాట్లాడారు. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, ఆహా సంస్థలు సంయుక్తంగా సౌత్ ఇండియా ఫిలిం ఫెస్టివల్‌ని నిర్వహించాయి. శుక్రవారం ఉదయం జరిగిన చర్చా కార్యక్రమాల్లో సినీ ప్రముఖులు, విమర్శకులు, విశ్లేషకులు పాల్గొన్నారు. నిర్మాత స్వప్న దత్, ఎస్‌కేఎన్, సుస్మితా కొణిదెల, ఆనంద్ దేవరకొండ తదితరులు పాల్గొని.. తమ తదుపరి చిత్రాల విశేషాలు పంచుకున్నారు. సినీ రంగంలో వస్తోన్న మార్పులపై అభిప్రాయాలు తెలియజేశారు. సాయంత్రం జరిగిన కార్యక్రమంలో యువ నటీనటులు సందడి చేశారు. తేజ సజ్జా డ్యాన్స్‌తో అలరించారు.

# రాధాకృష్ణ దర్శకత్వంలో గోపీచంద్



టాలీవుడ్ నటుడు గోపీచంద్ మరో సాహసం చేయబోతున్నాడు. ప్రభాస్‌కు 'రాధేశ్యామ్' వంటి భారీ డిజాస్టర్ సినిమాను ఇచ్చిన రాధాకృష్ణతో తన తర్వాతి సినిమా చేయనున్నాడు. రాధాకృష్ణ దర్శకుడిగా పరిచయం అయ్యింది గోపీచంద్ సినిమాతో అన్న విషయం తెలిసిందే. రాధాకృష్ణ దర్శకత్వంలో గోపీచంద్ హీరోగా వచ్చిన చిత్రం జిల్. యూవీ క్రియేషన్స్ నిర్మించిన ఈ చిత్రం 2015లో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఈ సినిమా ఇచ్చిన విజయంతో ప్రభాస్‌తో రాధేశ్యామ్ సినిమా చేశాడు రాధాకృష్ణ. కానీ ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద అట్టర్ ఫ్లాప్‌గా నిలిచింది. అయితే చాలారోజుల తర్వాత రాధాకృష్ణ ఓ సినిమా చేయబోతుండగా.. ఈ మూవీలో గోపీచంద్ హీరోగా నటించనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ మూవీ స్టోరీ లైన్‌ను గోపీచంద్‌కు వినిపించగా అతడు ఓకే చేసినట్లు టాక్. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ ప్రాజెక్ట్‌ను కూడా యూవీ క్రియేషన్స్ నిర్మించనుంది.

# 90ఏళ్లు పూర్తి చేసుకున్న చిత్ర పరిశ్రమ

## మలేషియా వేదికగా వేడుకలు: మంచు



తెలుగు చలన చిత్ర పరిశ్రమ 90 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించనున్నట్లు 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు తెలిపారు. ఈ వేడుకల ద్వారా ఫండ్ రైజ్ చేయనున్నట్లు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న 'మా' సభ్యుల బాగోగుల కోసం వాటిని ఉపయోగించనున్నామన్నారు. మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ శనివారం ఉదయం నిర్వహించిన మీడియా సమావేశంలో మంచు మాట్లాడారు. మలేసియా వేదికగా జులై నెలలో వేడుకలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సినీ పెద్దలతో చర్చించి.. వారి ఆశీస్సులు తీసుకుని తేదీని ప్రకటిస్తాం. ఈ మేరకు జులైలో షూటింగ్‌లకు మూడు రోజులపాటు సెలవులు ఇవ్వాలని కోరాం. దీనిపై ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు సానుకూలంగా స్పందించారు. దేశంలోని ఐదు అసోసియేషన్లతో 'మా' ఒప్పందం చేసుకుంది. తెలుగు చిత్ర పరిశ్రమ ఘన కీర్తిని చాటి చెప్పేందుకే ఈ వేడుకల నిర్వహణ అన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ ఇప్పుడు గొప్ప దశలో ఉంది. ఈ సమయంలో నటీనటులుగా ఉన్నందుకు గర్వపడుతున్నా. చిరంజీవికి పద్మవిభూషణ్ రావడం గర్వించాల్సిన విషయం అని మంచు తెలిపారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741